


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

20-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 48, పేజీలు : 10+6 వెల : 6.50


చిన్నారులకు భరోసాగా నిలిచిన సిఎం జగన్

ఎమ్మెల్సీ ఫలితాలు ప్రభుత్వ వ్యతిరేకతకు చిహ్నం: పవన్ 2లో

## మళ్లీ 11 మంది టిడిపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

### అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో గలభా

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఆదివారం ఉత్కంఠత నెలకుంది.11 మంది టిడిపి సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారామ్ సభనుంచి సస్పెండ్ చేసారు. ప్రశ్నోత్తరాల సమయంలో టిడిపి సభ్యులు పెరిగిన విద్యుత్తు చార్జీలపై ప్లకార్డులతో ప్రదర్శన చేసారు. విద్యుత్తు చార్జీలప వాయిదా తీర్మానం కోరారు. ఈ దశలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విద్యుత్తు మోటార్లపై ప్రశ్నలకు బదులిస్తుండగా తెలుగుదేశం శాసనసభ ఉపనేత అచ్చెన్న నాయుడు ఆయనపై విమర్శలకు దిగారు. ప్రభుత్వ విద్యుత్తువిధానాలపై ఆరోపణలు చేసారు. దీంతో మాజీ మంత్రి కురసాల కన్నబాబు లేచి మాట్లాడుతూ గతంలో విద్యుత్తు ఉచితంగా ఇవ్వడం సాధ్యం కాదని చంద్రబాబు చెప్పారన్నారు. తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్నారు. విద్యుత్తు చార్జీలు తగ్గించమన్నందుకు రైతులను భషీర్‌బాగ్‌లో కాల్చి చంపిన ఘనత, గుర్రాలతో తొక్కించి దుర్మార్గత చంద్రబాబుదన్నారు. అచ్చెన్ననాయుడు తిరిగి ఆరోపణలకు దిగగా మంత్రులు జోగి రమేష్, సిదిరి అప్పలరాజు, ఆర్కే రోజాలు ఆయనపై విరుచుకుని పడ్డారు. రైతులను విద్యుత్తు అడిగితే మృత్యువు పాలు చేసిన టిడిపి కుంటిసాకులతో ఆందోళన చేయడం దారుణమని, సిగ్గుతో తలదించుకోవాలంటూ తీవ్రస్వరంతో ధ్వజమెత్తారు. వ్యవసాయం అంటే దండగని వ్యాఖ్యానించిన చంద్రబాబు ఇప్పుడు రైతులపై కపట ప్రేమ చూపుతున్నాడన్నారు. టిడిపి సభ్యులు కేవలం చవకబారు ప్రచారం కోసం, కేమేరాల ముందు నాటకాలాడుతున్నారన్నారు. వాళ్లను సభను ≫2

# నా నమ్మకం, ధైర్యం ప్రజలే..



ఆదివారం తిరువూరు సభలో విద్యాదీవెన మొత్తాలను విద్యార్థుల ఖాతాలకు జమచేస్తున్న సిఎం జగన్

## తిరువూరులో విద్యాదీవెన నిధులు విద్యార్థులకు జమచేసిన ముఖ్యమంత్రి

### నాలుగో విడత కింద రూ. 698.68 కోట్లు విద్యార్థుల ఖాతాల్లోకి

### 175 స్థానాల్లోనూ ఒంటరిగా పోటీ చేస్తాం: సిఎం జగన్

**విజయవాడ,మార్చి19ప్రభాతవార్తప్రతినిధి:** తోడేళ్లు అన్ని కలిసికట్టుగా వచ్చినా తనను ఏమీ చేయలేవని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. తమ ప్రభుత్వం మంచి చేస్తోందన్నారు. ప్రజాబలం, దేవుని దయతో తాను అభివృద్దిబాటలో ముందుకు దూసుకుని పోతానన్నారు. కుటుంబ విలువలు, మానవత్వం లేని దుష్ట చతుష్టయంతో మన ప్రభుత్వం నిరంతరం యుద్ధం చేస్తోందన్నారు. ఎవ్వరెన్ని నీచరాజకీయాలు చేసినా, ప్రజలే ధైర్యం, నా నమ్మకం, నా ప్రయాణంలోనే నేను ఆధారపడేది ఆ దేవుడు, ప్రజల మీదేనన్నారు. నాకు ఎవ్వరితో పొత్తులుండవన్నారు. వాళ్లల్లో ఎవ్వరికైనా ఒంటరిగా 175 నియోజకవర్గాల్లో పోటీ చేసే దమ్ముందా అన్నారు. పేదరికాన్ని అధిగమించడానికి చదువు అవసరమన్నారు.

తల్లిదండ్రులు విద్యార్థులకు ఇచ్చే స్థిర ఆస్తి చదువు అన్నారు. ఉన్నత విద్య అభ్యసానికి పేదరికం ఎన్నటికి అడ్డుకాకూడదని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అన్నారు. ఆర్దికంగా తగిన స్థితిలేక పెద్ద చదువులు చదవడానికి అవకాశంలేదనే తలంపు విద్యార్థుల్లో తమ ప్రభుత్వం రానివ్వదని ఆయన స్పష్టం చేసారు. పేదరికంలో ఉన్న ప్రతి పిల్లవానికి ఉన్నత చదువులు చదివేందుకు జగనన్న విద్యా దీవెన కింద పూర్తి స్థాయిలో ఫీజు రీఎంబర్సుమెంటు, జగనన్న వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి భోజన, వసతి ఖర్చుల కోసం ఏడాదికి మరో రూ,20వేలు అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ బకాయిలు దాదాపు రూ.1,778 కోట్లుతో ≫2

## 'స్కిల్ స్కాం' ఓ దొంగల ముఠా కథ

### అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం ఓ దొంగల ముఠా కథ అని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆరోపించారు. ఈ స్కామ్‌లో తవ్విన కొద్ది అవినీతి తిమింగలాలు బయట పడుతున్నాయన్నారు. అసెంబ్లీలో ఆదివారం నైపుణ్యాభివృద్ధి సంస్థలో కుంభకోణంపై మధ్యాహ్నం చర్చ జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యక్షంగా ఈ స్కామ్‌లో ప్రమేయమైందన్నారు. మాజీ మంత్రి కన్నబాబు అన్నట్లు స్కాంలోని వారంతా దొంగలన్నారు. స్కామ్‌లో అస్సలు అధికారులేగాని ఘంటా సుబ్బారావు లాంటి వారితో నాటకం నడిపించారన్నారు. ఇందులో సీమెన్స్ కంపెనీనా అసలుదేనా ఇంకో కంపెనీనా అనేది సంశయమన్నారు. సీమేన్స్ అస్సలు సంస్థ ఈ స్కాంలో రూ.371కోట్లుకుపైగా జరిగిన అవినీతితో సంబంధం లేదన్నారు. సిమెన్ కంపెనీ డిపిఆర్ ఇవ్వకుండా రూ.వేల కోట్లతో ఎలా ఒప్పందాలు చేసుకున్నారన్నారు. ఈ వ్యవహారంలో అనేక డొల్ల కంపెనీలున్నాయన్నారు. అత్యంత చాకచక్యంతో విద్యార్థులకు ఉపాధి అంశాలు, సృజనాత్మక ప్రయోజనాల కోసం ఉద్దేశించిన స్కిల్‌డెవలప్‌మెంట్ సంస్థ నిధులను గత ప్రభుత్వం తన అనుంగ అనుచరగణంతో పక్కదోవ పట్టించిందన్నారు. జీవో, ఎంవోయూకి తేడా ఉందన్నారు. రూ.371కోట్లు ఇచ్చే ముందు సరైన వివరాలు ≫2



ఆదివారం అసెంబ్లీలో మాట్లాడుతున్న బుగ్గన

## పంటనష్టం వెంటనే అంచనా వేయండి

### - అధికారులతో సిఎం జగన్

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** అకాల వర్షాలపై అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం అంచనా వేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ తక్షణం ప్రారంభించి జరిగిన నష్టానికి పరిహారం యుద్ధప్రతిపాదికన అందించేందుకు చర్యల తీసుకోవాలన్నారు. వారం రోజుల్లో పంట నష్టానికి సంబంధించి నివేదికలు ఇవ్వాలని చెప్పారు. ఆదివారం తిరువూరు బయలుదేరడానికి ముందు ≫2

## వ్యవసాయ పంపుసెట్లకు 18.57 లక్షల స్మార్ట్ మీటర్లు

### -మంత్రి పెద్దిరెడ్డి

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వ్యవసాయ పంపుసెట్లుకుగాను 18.57లక్షల స్మార్ట్ మీటర్లు అమర్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర- సాంకేతిక గనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, విపక్షాల సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు కొనుగోలు, ఇన్స్టలేషన్ నిర్వహణ కోసం మొత్తం రూ.3,406.14 కోట్లు వ్యయం అవుతుందన్నారు. మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు, రక్షణ అనుబంధ పరికరాలు కోసం 2285.22 కోట్లు అవసరం అవుతుందని అంచనా వేయగం జరిగిందన్నారు. రూ.5692.36కోట్లు ఆయా సంవత్సరాల బడ్జెట్‌లలో కేటాయించడం ద్వారా దీనిని ప్రభుత్వం భరిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం లిమిట్ పెంచడానికి పెట్టిన కండీషన్ కోసం రైతులకు ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.



తిరువూరులో విద్యాదీవెన కార్యక్రమానికి భారీగా హాజరైన విద్యార్థిని, విద్యార్థులు

# మైనార్టీల ద్రోహి జగన్

## మేం అధికారంలోకి వస్తే బిసిలకు ప్రత్యేక చట్టం తెస్తాం: లోకేష్

**కదిరి, మార్చి 19 ప్రభాతవార్త:** మాటల గారడితో ప్రజలను బురిడీ కొట్టిస్తున్న ఫెయిల్యూర్ సిఎంకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. 47వ రోజు యువగళం పాదయాత్రలో భాగంగా కదిరి నియోజకవర్గంలోని జోగన్న పేటలో నిర్వహించిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ.. గడిచిన నాలుగేళ్లలో వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులు పెరిగిపోయాయని గుర్తు చేశారు. తాను రాయలసీమ బిడ్డ అని చెప్పుకుంటున్న ఫెయిల్యూర్ సిఎం రాయలసీమకు వరిగిపెట్టింది ఏమిటో స్పష్టం చేయాలన్నారు. సొంత జిల్లాలో కూడా స్టీల్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయని చేతకాని దద్దమ్మ జగన్మోహన్ అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక మైనార్టీలను వేధిస్తూ అక్రమ కేసులు బనాయించడం, ఆనవాయితీగా మారిందన్నారు. రాయలసీమ మైనార్టీల పట్ల వైసిపీ గూండాలు వ్యవహరించిన తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల మదనపల్లిలో తమ కూతురు కన్నా మైనార్టీలకు చెందినబాలిక ఎక్కువ మార్కులు తెచ్చుకుందన్న అక్కసుతో వైఎస్సార్సీపీ నాయకుడు పెట్టిన వేదింపులకు చిన్నారి బలైందన్నారు. నంద్యాల, నందికొట్కూరు, కడప జిల్లాలో మైనార్టీలను వేదించిన ఘనత వైఎస్సార్సీపీ పార్టీకే దక్కిందన్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు ఇంతటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నా కేసులు నమోదు చేయకపోవడమే కాక, అరెస్టులు చేయకపోవడం చూస్తే రాష్ట్రంలో జగన్ పాలన ఏ విధంగా సాగుతుందో స్పష్టం అవుతుందన్నారు. బిసి వర్గాలపై కూడా అక్రమ కేసులు బనాయిస్తూ దాడులు, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల లాగా బిసిలను ఎవరైతే కించ పరుస్తున్నారో వారిపై కూడా ఇదే తరహలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి బిసిలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 22 మంది ఎంపిలు, 9 మంది రాజ్య సభ ఎ పిలు ఉన్నప్పటికీ పార్లమెంట్లో ప్రత్యేక హోదాపై ఏం పీకా రంటూ ఎద్దేవా చేశారు. హిందూపురం పార్ల మెంట్కు, అధికార పార్టీకి చెందిన ఎంపి ఉన్నప్ప టికీ ఏనాడైనా హిందూపురం పార్లమెంట్కు సంబంధించి కదిరి నియోజకవర్గంకు సంబంధించి సమస్యలు ఏమైనా లేవనెత్తారా అంటూ నిలదీశారు. రాయలసీమలో హంద్రీనీవా పనులు టిడిపి హయాంలో 90 శాతం పూర్తి చేస్తే 10 శాతం పూర్తి చేయలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం అం టూ విరుచుకు పడ్డారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏవైనా తెచ్చి అభివృద్ధిచేశారా అంటూ ప్రశ్నించారు. అనంతపురం జిల్లా రైతులకు గత ప్రభుత్వ హయాంలో 90 శాతం రాయితీతో డ్రిప్పులు, స్ప్రింక్లర్లు పంపిణీచేస్తే ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు సంబంధించి రాయితీలఊసే లేదన్నారు. అనంతపురం జిల్లాకు కియా, జాకీ, వందలాది పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

# నా నమ్మకం, ధైర్యం ప్రజలే..

>> కలిసి ఇప్పటి వరకు జగనన్న విద్యా దీవెన,వసతి దీవెన కింద ఇప్పటి వరకు రూ.13,311 కోట్లు అందించామన్నారు.జగనన్న విద్యా దీవెన కింద నాలుగవ విడత కింద అక్టోబరు- డిసెంబర్ 2022 త్రైమాసికానికి 9.86లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.698.68 కోట్లను ఆదివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లులఖాతాల్లో సీఎం జగన్ జమచేసారు.ఇందుకు సంబంధించి భారీ నకలు చెక్కును సిఎం జగన్మోహనరెడ్డి ఆవిష్కరించారు.ఏప్రిల్11వ తేదిన రెండవ దఫా జగనన్న వసతి దీవెన కింద డబ్బును విడుదల చేస్తారు,ప్రభుత్వం అమ్మఒడి కింద గత 45నెలల్లో విద్యాదీవెన కింద రూ.19,674.34 కోట్లు వసతి దీవెన కింద రూ.9,947,84 కోట్లు, జగన్న విద్యాకానుక కింద రూ.2,368.33 కోట్లు, గోరు ముద్ద కింద రూ.3.590 కోట్లు, నాడు,నేడు మొదటి దశకు రూ.3,66 కోట్లు,రెండవ దశకు రూ.8000 కోట్లు, వైఎస్సార్ కోటా కింద రూ.6,141.34 కోట్లు,శానిటరీ నాప్కిన్స్ రూ.32కోట్లు,8వ తరగతి విద్యార్థులకు,ఉపాధ్యాయులు రూ.685.87 కోట్లు, జగనన్న విదేశీ దీవెన కింద రూ.132,41 కోట్లు, వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోపాల కింద రూ.38.18కోట్లు కేటాయించారు.పాఠశాలల్లో డిజిటల్ విద్య దిశగా అడుగులు వేస్తోంది.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం.జగనన్న విద్యాదీవెన ఖాతాలను విద్యార్థుల ఖాతాల్లో సిఎం జగన్ జమచేసారు. అంతకు ముందు సిఎం జగన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీఎంబర్సుమెంటు కింద తల్లుల ఖాతాలో జమచేసే మొత్తాలను వారం నుంచి 10రోజుల్లో కళాశాలల యాజమాన్యాలకు కచ్చితంగా చెల్లించాలన్నారు.లేని పక్షంలో తరువాత విడత నుంచి అటువంటి విద్యార్థుల ఫీజురీఎంబర్సుమెంటు మొత్తాలను నేరుగా కళాశాలల యాజమాన్యానికి చెల్లిస్తామన్నారు.కాలేజీల్లో జవాబుదారీతనం పెరిగేలా,కళాశాలల్లో విద్యా ప్రమాణాలు,వసతుల కల్పనను తల్లులు స్వయంగా పర్యవేక్షించే విధంగా 2020-21 నుండి విద్యాదీవెన కింద విద్యార్థుల తల్లుల ఖాతాలకు ఫీజు మొత్తం చెల్లిస్తున్నామన్నారు.వారు కచ్చితంగా ఈ మొత్తాలను కళాశాలల్లో చెల్లించాలని సిఎం జగన్మోహనరెడ్డి అన్నారు.రాష్ట్రంలోని అందరు జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు,ఇతర ఉన్నతాధికారులు,విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫీజు రీఎంబర్సు విషయంలో అత్యంత అలసత్వంతో వ్యవహరించిందన్నారు.దీని వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉన్నత విద్య చదువులు చదివే బిసి, ఇబిసి, కాపు, మైనార్టీ, దివ్యాంగులకు ఫీజు రీఎంబర్సుమెంటును అప్పటి ప్రభుత్వం చెల్లించలేదన్నారు. అరకొర చెల్లింపుల్లోను బకాయిలు పెట్టిందన్నారు.ఈ క్రమంలో తమ ప్రభుత్వం గత ప్రభుత్వం పెట్టిన ఫీజు రీఎంబర్సుమెంట్ బకాయిలు రూ.1,776కోట్లు కుడా తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అర్హులైన పేద విద్యార్థులందరికి పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్, ఐటీఐ. పాలిటెక్నిక్,డిగ్రీ ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం పూర్తి అయిన వెంటనే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామన్నారు.,పిల్లల్ని వారి చదువులను ఇంతగా పట్టించుకుంటూ వారికి చదువులే కాదు,వారు భోజన,వసతి ఖర్చులకు ఇబ్బంది పడకూడదని వారికి భోజన,వసతి కల్పన ఖర్చులకు తగ్గకుండా జగనన్న విద్యాదీవెన కింద అర్హులైన ప్రతి పిల్లవాడికి ఏటా రెండు,విడుతల్లో ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.డాక్టర్/ఇంజనీరింగ్,డిగ్రీ చదువులైకతే ఏడాది వరకు రూ.20,000,పాలిటెక్నిక్ రూ,15,000లు ఐటిఐ చదివే వారికి రూ.10,000వంతున రెండు దఫాల్లో అందిస్తున్న ప్రభుత్వం తమదన్నారు.రాష్ట్రంలోను,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు నాణ్యమై విద్యను అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమన్నారు.నాణ్యమైన విద్యను అందించడంతో పాటు,వారి చదువులు పూర్తికాగానే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. చదవున్నది ఒక ఆస్తిలాంటిదన్నారు.ఎవ్వరు దీనిని దొంగించలేరన్నారు. పిల్లలకు మనం ఏమైనా చేయగలిగితే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. వారికి మనం ఇచ్చే ఆస్తి చదువన్న విషయం ఎన్నటికి మరువకూడదన్నారు. చదువు జీవన ప్రమాణాలను మార్చేస్తోందన్నారు. కుటుంబాలకు కుటుంబాలే పేదరికం నుంచి బయటపడతాయన్నారు. నాకు సంతోషాన్ని కలిగించే కార్యమ్రాల్లో విద్యాదీవెన,వసతి కార్యక్రమాలన్నారు. విద్యార్థులు సమస్యలుంటే 1902కి ఫోన్ చేయాలన్నారు.దుష్ట చతుష్టయం,దత్త పుత్రుడు ఎన్ని చేసినా చివరికి మంచే గెలుస్తుందన్నారు.ఈ విషయం బైబిల్ ఖురాన్ స్పష్టంగా చెబుతున్నాయన్నారు,ప్రజలంతా నిండు మనస్సుతో తనకు అండగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థినిలు సీఎం జగన్ ఉన్నత విద్యకు అందిస్తున్న సాయం,ఇతరంగాల్లో అందిస్తున్న చేయూత పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు.హోంమ ంత్రి తానేటి వనిత, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ,సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మెరుగు నాగార్జున,ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,తిరువూరు ఎంఎల్ఏ రక్షణనిధి,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్,ఎంఎల్సీ డాక్టర్ మొండితోక అరుణ్కుమార్,ఎంఎల్ఏలు మల్లాది విష్ణువర్దన్,మేకా వెంకట ప్రతాపఅప్పారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కలెక్టర్ నుంచి ధృవీకరణ పత్రం అందుకుంటున్న భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి, టిడిపినేతలు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన రాంగోపాల్రెడ్డికి ధృవీకరణ పత్రం అందజేత

**అనంతపురం, మార్చి 19 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సాఫీగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం అనంతపుఏరం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్ర ఎన్నికల్లో గెలిచిన భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డికి జిల్లా కలెక్టర్ ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం (కపడ-అనంతపురం-కర్నూలు) ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేది నిర్వహించడం జరిగిందని, ఈ నెల 16వ తేదిన గురువారం కౌంటింగ్ ప్రక్రియను మొదలు పెట్టి 18వ తేదిన శనివారం రాత్రికి పూర్తి చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ ప్రక్రియను పూర్తయిన తర్వాత వచ్చిన రిజల్ట్ షీట్ను జరిగిన కౌంటింగ్ ప్రక్రియపై రిపోర్టును ఇసిఐ వరకు సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. ఇసిఐ వారు రిజల్ట్ డిక్లేర్ చేయడానికి పర్మిషన్ శనివారం అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో ఇవ్వడం జరిగిందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల్లో టిడిపి మద్దతుతో పోటీ చేసిన భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి 1,09,781 ఓట్లు రాగా, 7543 ఓట్ల మెజార్టీతో గెలిచారన్నారు. భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డికి గెలిచినట్లు ధృవీకరణ పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలను పూర్తి చేసి, పోలింగ్, కౌంటింగ్ సాఫీగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు బికె. పార్థసారధి, వి.ప్రభాకర్చౌదరి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు ఉమా మహేశ్వరనాయుడు, పరిటాల శ్రీరామ్, ఆలం నరసనాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులకు భరోసాగా నిలిచిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** బ్లడ్ కాన్సర్తో బాధపడుతున్న ఎం రంజిత్కుమార్, మైస్లేనియా సింద్రోమ్(అంతుచిక్కని) వ్యాధిలోనైనా వేదశ్రీ.లాస్యప్రియలకు నేనున్నానన్న భరోసాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చారు. ఆదివారం తిరువూరు వచ్చిన ముఖ్యమంత్రి జగన్ను చిన్నారులు తమ తల్లిదండ్రులతో వెంట రాగానే కలుసుకున్నారు.వారి పరిస్థితిని తెలుసు కున్న సిఎం జగన్ వారి చికిత్సకు ఎంత వ్యయం అయినప్పటికి ప్రభుత్వమే భరిస్తుందన్నారు.దాంతో పాటుగా ఆ కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక్కో కుటుంబానికి రూ.లక్షను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఆ మేరకు జిల్లా కలెక్టరు ఢిల్లీరావుకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు.

# ఎమ్మెల్యేల సస్పెన్షన్

>> బయలకు పంపాలని స్పీకరు తమ్మినేనికి సూచించారు. స్పీకరంటే,బీసీ నేతలంటే గౌరవం లేని టిడిపి నేత చంద్రబాబు తన ఎంఎల్ఏలచేత సభలో గలాట సృష్టిస్తున్నాడన్నారు.ఈ పరిణా మాల నడుమ టిడిపి సభ్యులు రివాజు తరహాలో స్పీకరు పోడియంను చుట్టుముట్టి ఆందోళన చేసారు.దాంతో వారిని సభను స్పీకరు ఒకరోజు పాటు సస్పెండ్ చేసారు. గణబాబు, వెలగపూడి రామకృష్ణ, అచ్చెన్నాయుడు, నిమ్మల చినరాజప్ప, ఆదిరెడ్డి భవానిలు సస్పెండైన వారిలో ఉన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:19/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 257826
2nd Prize Rs.7000/- 40527
3rd Prize Rs.3500/-
13970 17172 30113 34940 40958
41688 64561 90373 90705 94849
4th Prize Rs.200/-
2053 2214 3641 4200 5824 7271 7326
7911 8661 8875
5th Prize Rs.100/-
1547 1691 2673 2695 5501 6339 6447
7462 7923 9138
6th Prize Rs.50/-
0050 1203 3146 4195 6392 7596 9169
0100 1420 3149 4229 6419 7890 9304
0285 1506 3171 4230 6666 7949 9333
0422 1525 3209 4668 6792 8000 9552
0541 1678 3245 4913 6832 8174 9590
0579 1960 3434 5021 6835 8308 9599
0623 2132 3461 5076 6860 8366 9607
0651 2519 3545 5242 6935 8485 9803
0704 2591 3578 5743 7139 8504 9843
0713 2668 3779 5774 7167 8519 9929
0787 2728 3853 5883 7180 8698
0824 2743 3959 5958 7304 8857
0848 2762 4088 5990 7337 9013
0962 2922 4145 6119 7447 9031
1174 3058 4171 6327 7499 9037

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 134643
2nd Prize Rs.7000/- 40204
3rd Prize Rs.3500/-
02976 15638 23137 24906 50664
86620 86999 88702 91757 99839
4th Prize Rs.200/-
0722 0901 1670 3692 3738 3836 6923
7859 9837 9964
5th Prize Rs.100/-
0223 0390 0476 2724 3707 5918 8065
8255 9143 9598
6th Prize Rs.50/-
0002 1472 3127 4399 6462 8000 9295
0031 1513 3433 4546 6653 8019 9335
0116 1580 3480 4650 6980 8117 9369
0134 1599 3481 4696 7044 8252 9470
0162 1865 3535 4697 7242 8332 9474
0368 1892 3546 4779 7426 8368 9547
0497 2045 3613 4952 7486 8384 9607
0530 2109 3639 5114 7505 8524 9748
0593 2413 3696 5221 7596 8844 9775
0596 2588 3716 5264 7608 9049 9864
0925 2617 3773 5558 7699 9175
0995 2674 3781 5627 7785 9211
1092 2680 3859 5786 7794 9227
1203 2691 4262 5968 7816 9241
1419 2968 4311 5988 7905 9246

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:19/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 796594
2nd Prize Rs.7000/- 17489
3rd Prize Rs.3500/-
03833 07139 28452 29975 32922
38596 63643 82231 83180 92502
4th Prize Rs.200/-
0177 0739 1384 2321 2675 2730 3345
4101 5481 9418
5th Prize Rs.100/-
0342 0401 1272 1921 3067 4108 4214
7959 8967 9524
6th Prize Rs.50/-
0023 1878 2915 5099 6491 7659 8671
0181 1964 3068 5504 6579 7865 8727
0340 1980 3088 5512 6711 8002 8755
0695 1986 3402 5557 6966 8076 8769
0767 2051 3436 5573 6970 8145 9297
0772 2154 3796 5645 7017 8148 9629
0800 2164 4080 5708 7030 8187 9640
0932 2235 4109 5860 7064 8188 9643
1008 2464 4113 5864 7075 8195 9690
1132 2558 4152 5943 7320 8222 9904
1315 2647 4196 5948 7343 8354
1519 2657 4340 6029 7432 8358
1641 2710 4899 6052 7507 8413
1685 2778 5069 6193 7627 8468
1761 2912 5086 6431 7657 8543

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 825567
2nd Prize Rs.7000/- 83985
3rd Prize Rs.3500/-
06118 09687 15866 35799 72863
76597 88896 91172 95168 96052
4th Prize Rs.200/-
2029 2517 2522 4995 6119 6580 6646
9116 9461 9679
5th Prize Rs.100/-
0092 0269 1508 1633 2855 3308 6706
6745 8249 9191
6th Prize Rs.50/-
0113 1524 2320 4329 6461 7687 8867
0180 1758 2443 4380 6479 7704 8989
0253 1794 2469 4831 6506 7732 9023
0266 1837 2524 4897 6557 7888 9193
0295 1954 2706 5063 6566 7912 9235
0369 1999 2806 5072 6690 7972 9470
0372 2074 3211 5232 6842 8193 9489
0464 2078 3249 5294 6874 8286 9536
0738 2108 3388 5491 6893 8470 9590
0775 2124 3754 5498 7051 8583 9895
0971 2128 4040 5515 7164 8584
1114 2159 4113 5674 7289 8598
1316 2226 4125 6073 7342 8604
1370 2247 4130 6098 7502 8793
1497 2305 4204 6455 7684 8840

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:19/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 664685
2nd Prize Rs.7000/- 77493
3rd Prize Rs.3500/-
15875 33082 39874 51190 55046
63100 66184 81610 90958 91836
4th Prize Rs.200/-
1082 1390 1692 4515 6141 6991 7199
8546 9011 9409
5th Prize Rs.100/-
0408 1060 1573 2329 2602 2744 4234
4975 6787 9370
6th Prize Rs.50/-
0043 1447 2879 3986 6344 7666 9302
0220 1572 2885 4006 6434 7715 9309
0274 1857 2952 4113 6447 7787 9347
0317 2014 3045 4281 6457 7818 9430
0378 2027 3140 4674 6620 8036 9450
0400 2055 3146 4760 6967 8056 9580
0636 2122 3150 4906 7006 8548 9766
0646 2152 3178 5170 7176 8578 9820
0773 2178 3359 5336 7181 8690 9967
0982 2232 3502 5404 7243 8736 9977
0987 2263 3503 5571 7304 8797
1009 2322 3586 5628 7419 8817
1236 2369 3633 5745 7578 8856
1326 2702 3655 5839 7599 8919
1359 2775 3689 5973 7662 9275

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 417962
2nd Prize Rs.7000/- 78060
3rd Prize Rs.3500/-
04789 15064 16608 17108 18557
28609 73966 78322 78483 91127
4th Prize Rs.200/-
0945 1708 1798 1855 1878 2364 5476
8356 9179 9852
5th Prize Rs.100/-
0044 0110 0572 3745 4617 5439 6749
8911 9471 9992
6th Prize Rs.50/-
0014 1072 2644 4280 5334 6629 8482
0059 1099 2657 4408 5491 6658 8656
0119 1124 2684 4416 5590 6906 8684
0149 1208 3054 4448 5761 6974 8688
0168 1321 3178 4573 5806 7153 8868
0306 1616 3345 4579 5861 7305 8996
0341 1653 3365 4586 5941 7336 9547
0365 1941 3609 4608 5944 7505 9802
0387 2066 3724 4755 5976 7621 9834
0417 2153 3734 4856 6070 7735 9855
0486 2157 3900 5013 6074 7854
0583 2230 3967 5085 6157 7863
0623 2449 3983 5209 6222 8179
0709 2551 4008 5280 6319 8204
0862 2560 4163 5293 6380 8479

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:19/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 639973
2nd Prize Rs.7000/- 23810
3rd Prize Rs.3500/-
00254 17332 41719 68902 71098
74476 74675 81665 90260 91005
4th Prize Rs.200/-
0232 0308 0834 1433 1688 1971 3954
5222 5227 5877
5th Prize Rs.100/-
2746 2780 3516 5196 5346 6124 7801
8840 9682 9820
6th Prize Rs.50/-
0106 1493 2170 3353 5022 7026 8699
0139 1585 2171 3713 5342 7097 8726
0196 1608 2182 3772 5519 7143 8835
0310 1649 2183 3828 5703 7181 8873
0345 1682 2189 3936 5714 7385 8943
0466 1708 2538 4141 5743 7457 9284
0560 1869 2702 4168 5751 7477 9363
0690 1876 2728 4236 5977 7676 9464
0717 1902 2832 4412 6023 7745 9617
0816 1920 3085 4618 6236 8339 9941
0880 1944 3163 4754 6260 8362
0922 1958 3196 4791 6400 8407
0962 2068 3284 4918 6519 8425
1281 2092 3294 4979 6853 8644
1322 2158 3297 4997 6995 8695

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 255648
2nd Prize Rs.7000/- 88233
3rd Prize Rs.3500/-
04043 05057 12368 35378 41333
57112 77148 88221 97509 98800
4th Prize Rs.200/-
0374 1725 1937 2511 3079 6491 6535
7122 7297 8696
5th Prize Rs.100/-
0775 2214 3451 3532 6591 6748 6793
7716 8291 8736
6th Prize Rs.50/-
0012 1053 3198 4150 5473 7092 8907
0090 1072 3228 4186 5611 7115 8961
0227 1220 3399 4200 5776 7150 9121
0258 1493 3431 4446 5845 7180 9295
0262 1648 3436 4495 5857 7191 9296
0390 1839 3487 4558 6050 7382 9432
0408 1928 3526 4684 6076 7728 9549
0450 2253 3527 4738 6227 7997 9868
0461 2349 3541 4782 6495 8032 9925
0555 2608 3679 4793 6601 8115 9995
0615 2625 3696 4842 6852 8245
0618 2687 3905 5038 6927 8387
0641 2795 3947 5118 7018 8660
0662 3025 3956 5170 7052 8708
0674 3170 4078 5434 7080 8902

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:19/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 158882
2nd Prize Rs.7000/- 78341
3rd Prize Rs.3500/-
09708 22454 32989 35513 43699
49941 51277 63510 68933 71880
4th Prize Rs.200/-
0006 0286 0910 2104 2159 2624 4041
9060 9427 9542
5th Prize Rs.100/-
1891 3823 4646 4824 6386 6691 8575
8754 8934 9356
6th Prize Rs.50/-
0020 2017 3444 4640 6054 7296 8980
0510 2025 3500 4677 6122 7367 9011
0681 2094 3508 4799 6218 7378 9071
0701 2387 3590 4933 6264 7592 9092
0735 2467 3643 5080 6299 7615 9237
0780 2474 3715 5124 6364 7656 9243
0827 2517 3958 5226 6437 7676 9397
0981 2537 3963 5234 6573 7683 9634
1279 2736 4021 5359 6880 8072 9858
1480 2902 4046 5463 6886 8075 9859
1605 3210 4072 5532 6977 8445
1662 3319 4132 5571 7080 8528
1816 3323 4292 5720 7148 8602
1856 3379 4445 5900 7193 8621
1995 3417 4551 5927 7233 8891

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 442596
2nd Prize Rs.7000/- 32869
3rd Prize Rs.3500/-
06690 07805 27901 34589 36723
40321 50771 86694 87709 89000
4th Prize Rs.200/-
0183 0497 0785 1301 2715 4541 4772
5674 8250 8751
5th Prize Rs.100/-
2951 5423 5537 5885 6051 6118 9192
9361 9587 9701
6th Prize Rs.50/-
0059 1187 2815 4265 5569 7107 8084
0131 1195 2820 4306 5623 7248 8462
0140 1324 2828 4360 5629 7440 8662
0174 1394 2835 4371 5668 7441 8740
0221 1472 2848 4689 5808 7504 8884
0263 1485 2855 4722 6107 7511 9444
0294 1597 3433 4730 6361 7560 9546
0391 1943 3632 4758 6663 7586 9574
0577 1974 3653 4798 6838 7612 9811
0620 2014 3803 4818 6839 7725 9830
0687 2308 3955 4823 6895 7795
0869 2407 4004 4854 6979 7859
0941 2408 4095 5000 7005 7889
1088 2584 4113 5228 7079 7971
1167 2648 4228 5475 7083 8023

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:19/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 315928
2nd Prize Rs.7000/- 49576
3rd Prize Rs.3500/-
14745 14883 24719 29546 34862
43947 51723 74537 83096 94631
4th Prize Rs.200/-
2738 3248 3256 3889 4362 5933 6973
7351 8176 8526
5th Prize Rs.100/-
0680 1336 4030 6389 6831 7378 8123
9139 9421 9664
6th Prize Rs.50/-
0101 1200 2522 3828 6263 7790 8852
0233 1267 2663 3833 6364 7890 8876
0275 1404 2783 3975 6579 7945 8941
0331 1647 2849 3988 6732 7985 8987
0470 1843 2875 4049 6805 8183 9129
0566 1882 3158 4187 6997 8280 9298
0575 1895 3273 4519 7131 8402 9411
0639 1940 3281 4820 7158 8660 9709
0673 2093 3408 4936 7246 8667 9772
0937 2193 3567 5006 7484 8688 9935
1004 2234 3578 5311 7566 8751
1092 2242 3610 5413 7642 8762
1101 2295 3617 5859 7675 8798
1147 2418 3688 5977 7696 8802
1183 2467 3703 6197 7763 8822

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 982874
2nd Prize Rs.7000/- 62945
3rd Prize Rs.3500/-
13670 24789 25963 32457 35631
46755 46942 75279 78578 90642
4th Prize Rs.200/-
0245 0441 0950 1070 1902 4821 6246
6828 8347 8920
5th Prize Rs.100/-
1366 2180 4626 5423 7159 7330 8054
9009 9572 9935
6th Prize Rs.50/-
0094 1900 3562 4835 6123 7838 9522
0099 2091 3661 4840 6140 7865 9547
0363 2313 3770 4856 6293 7876 9650
0426 2561 3969 5049 6484 7964 9716
0475 2617 4045 5066 6583 8025 9720
0579 2630 4121 5104 6617 8048 9733
0878 2745 4134 5258 6880 8618 9842
0908 2769 4228 5479 6938 8655 9892
0977 2854 4312 5632 7024 8709 9911
1066 2886 4463 5669 7111 8901 9979
1320 3117 4502 5689 7191 8999
1548 3186 4553 5828 7355 9130
1735 3196 4579 5883 7454 9201
1779 3307 4780 5932 7524 9267
1790 3495 4792 6071 7642 9347

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు చిహ్నం: పవన్

**విజయవాడ,మార్చి19,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేసాయని జనసేన వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు మార్గదర్శకులు పట్ట భద్రులు అని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ఫలి తాలు వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి హెచ్చరికలుగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు."అధికారం తలకెక్కిన వైకాంగ్రెస్ పార్టీనేతలకు పట్టభద్రులు తమ ఓటు ద్వారా కనువిప్పు కలిగించారు. సందిగ్ధంలో ఉన్న వారికి ఈ ఎన్నిక ద్వారా పట్టభద్రులు దారి చూపారు. రాష్ట్రాన్ని అధోగతి పాల్జేస్తున్న తీరుకు పట్టభద్రులు తమ ఓటు ద్వారా నిరసన తెలిపారు. ఈ ఫలితాలు ప్రజల ఆలోచన ధోరణిని తెలియ జేస్తున్నాయన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కుడా ఇలాంటి వ్యతిరేక ఫలితమే ఉంటుందన్నారు. ప్రజాకంటక పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసిన



ప్రతి ఒక్కరిరి అభినందనలు అని పవన్ కల్యాణ్ తెలిపారు. శాసనమండలిలో 3 పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ పరాజయం పాలైంది. ఉత్తరాంధ్ర, తూర్పు, రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు నియోజకవర్గాల్లో తెలుగుదేశం ఘన విజయం సాధించింది.ఈ నేపథ్యంలో అధికార పార్టీపై పవన్ నిప్పులు చేరిగారు.

# 'స్కిల్ స్కాం' ఓ దొంగల ముఠా కథ

>> పేర్కొనలేదన్నారు.లెటర్ నెంబర్, డేటా లేకుండానే నిధులు విడుదల చేసారు.చంద్రబాబు హయంలో కేవలం స్కిల్ స్కాం ద్వారానే రూ.371 కోట్లు దోపిడి జరిగిందన్నారు.ఫేక్ ఇన్వాయిస్లతో నగదు కాజేసారన్నారు.ఎలాంటి ఒప్పందాలు లేకుండా పలు కంపెనీలకు నిధులు మళ్ళించార న్నారు.స్కిల్ స్కామ్పై మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ డబ్బులు కొట్టేయడంలో టిడిపి వాళ్లకు ఉన్న నిపుణత ఎవ్వరిలేదన్నారు. నిరుద్యోగులను చంద్రబాబు ప్రభుత్వం మోసం చేసిందన్నారు. చంద్రబాబు 2014లో అధికారం లోకి వచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన నెలరోజు లకే ప్రతిపాదన తెచ్చారన్నారు.ప్రతిపాదన రాగానే కేబినెట్లో ప్రవేశపెట్టి ఆమోదించారన్నారు. రూ.3,356 కోట్ల ప్రాజెక్టుకు చంద్రబాబు ఆమోదం తెలిపారన్నారు.ఏదైనా ప్రాజెక్టు ముందుకు వస్తే డీపీఆర్ ఇవ్వాలన్నారు. డిపిఆర్ సిమెన్స్ కంపెనీ ఇవ్వకుండా ఇతరులు డిపిఆర్ ఎలా తయారు చేస్తారన్నారు. ఒక కంపెనీకి ప్రభుత్వం రూ.3వేల కోట్లు ఖర్చు పెడుతుందా? అని ప్రశ్నించారు. ఈ స్కాంలో నిందితులు ఎవ్వరో తెల్చి త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు.స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబుదే కీలక పాత్రని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆరోపించారు.రైతులను మోసం చేసిన ఘనుడు చంద్రబాబు అని ఎంఎల్ఏ గోపిరెడ్డి శ్రీనివాస్రెడ్డి అన్నారు.రైతుల పట్ల అత్యంత చులకన భావంతో వ్యవహరించిన నీచచరిత్ర చంద్ర బాబుదని ఎంఎల్ఏ జక్కంపూడి రాజా ఆరోపించారు. రైతులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చినదాని కన్నా ఎక్కువిస్తున్న ఘనత చంద్రబాబు దన్నారు.

# అంచనా వేయండి

>> సిఎం జగన్ తన కార్యాలయంలో అకాల వర్షాలపై సమీక్షను నిర్వహించారు.ఉపరితల ఆవర్తనం,ద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.అనేక ప్రాంతాల్లో పిడు గులు, వడగళ్ళ పంటలకు ఇబ్బంది కలిగిస్తు న్నాయి. ఆది,సోమవారాల్లో కుడా తెలికపాటినుంచి ఓ మోస్తరు వర్షాలుకురిసే అవకాశం ఉందని అధికా రులు సిఎం జగన్కు తెలిపారు. మొక్కజొన్న, అరటితోటలు, మిర్చికి, ఇతర పంటాలకు నష్టం వచ్చినట్లు సిఎం అధికారులు తెలిపారు.తక్షణం రైతులను ఆదు కోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. వర్షాలతో పాటు పిడుగులుపడే అవకాశం ఉన్నం దున ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సిఎం ప్రజలకు తెలిపారన్నారు. సిఎం జగన్ ఆదేశాలకు అను గుణంగా అధికారులు అన్ని జిల్లాల్లో సహాయక చర్యలు చేపట్టారు.

# స్మార్ట్ మీటర్లు

>> ఇచ్చే విద్యుత్తుకు మీటర్లు పెట్టామని తెలుగుదేశం సభ్యులు ఆరోపించడం భావ్యం కాదన్నారు.రైతులందరికి మేలు చేసేలా వారు వినియోగించిన విద్యుత్తు బిల్లులను డిబిటి ద్వారా డబ్బులు వారి ఖాతాలకు జమచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఇందు కోసం స్మార్ట్ మీటర్లు బిగించడం ద్వారా ఏ రైతుమేరకు విద్యుత్తును వినియోగిస్తున్నాడనే లెక్కలు తేల్చడం కోసమే పైలెట్ ప్రాజెక్టుగా శ్రీకాకుళం జిల్లాలో దీనిని ప్రారంభించామన్నారు.అక్కడ డీఆర్సీఏ మీటర్లు పెట్టామన్నారు.1,9,2020 జీవో నెంబరు 22 ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో 18వేల ఉచిత వ్యవసాయ కనెక్షన్లు ఉండటం వల్ల అందుబాటులో ఉన్న ఐఆర్డీఏ మీటర్లు,అనుబంధ సామాగ్రితో ఈ జిల్లలో పైలెట్ ప్రాజెక్ట్గా అమలు చేసామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 2021 ఆర్థిక సంవత్సరంలో ఉచిత విద్యుత్తు కోసం వినియోగించిన విద్యుత్తు 101.5 మిలియన్ యూనిట్లు ఉంటే మీటరు ఏర్పాటు వల్ల 67.76 మిలియన్ యూనిట్లు వినియోగం జరిగినట్లు తేలిందన్నారు.

## వారం - వర్జ్యం

**20-3-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
చతుర్దశి రా.12-24; శతభిషం రా.07-13
వర్జ్యం రా.01-15 ల 02-45
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. శత్రువులపై విజయం సాధిస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** విద్యార్థులకు శుభ యోగం. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కన్య:** రుణాలు తీరుస్తారు. సంతోషంగా గడుస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. అన్ని పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** శత్రుబాధలు తీరుతాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** వాహన యోగం. ఉత్సాహంగా గడుస్తుంది. మాతృ సౌఖ్యం.

**కుంభం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మీనం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అకాల వర్షం.. అపార నష్టం

## చేతికొచ్చిన పంట నేల పాలు: రైతులు కన్నీటి పాలు

### నేలకొరిగినచెట్లు, రాకపోకలకు అంతరాయం



ఈదురుగాలులకు నేలకూలిన నిమ్మతోటలను పరిశీలిస్తున్న ఎంఎల్ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి

**శ్రీకాళహస్తి,మార్చి 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తినియోజకవర్గం అకాల వర్షాలతో అతలాకుతలమైంది.ఆకాల వర్షాలు ఈ ప్రాంతంలో ఆపార నష్టం కల్గించగా అన్నదాతలకు కష్టం మిగిల్చింది.చేతికొచ్చిన పంటలు నేల పాలు కాగా రైతులు కన్నీటి పర్యంతమౌతున్నారు. ఇక రహదారిపై చెట్లు నేలకొరగగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గింది. రెండు రోజులుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం జనాన్ని భయభ్రాంతుల్ని చేస్తుంది. ఆదివారం మధ్యాహ్నం కుండపోత వర్షంతో జన జీవనం స్థంభించింది. ఆకాలంలో కూడా ఇదేమివర్షం అని వృద్ధులు వాపోతున్నారు.ఆదివారం ఉదయం శనివారం కురిసిన వర్షాన్ని ఏర్పేడులో 109మి.మీల వర్షం కురిసినట్లు నమోదైంది. ఆదివారం ఉదయం నుంచి తెరపలు తెరపలుగా వర్షం కురుస్తూనే ఉంది. ఇక రేణిగుంటలో 49 మి.మిలు, తొట్టంబేడులో 32.6 మి.మీలు, శ్రీకాళహస్తిలో 32.8 మి.మీల వర్షపాతం నమోదు కాగా ఆదివారం ఉదయం నుంచి భారీ ఎత్తున కురుస్తుంది.

వరదయ్యపాళెంలో 98.4 మి.మీల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు వివరించారు. ఆదివారం మధ్యాహ్నం కుండపోతగా వర్షం కురిసింది. దాంతో వీధులు ఏరులై పారాయి. ఇక కాలువలు ఉప్పొంగి సాగాయి. ఇళ్లలోకి నీళ్ల చేరాయి. మున్సిపల్ కాలువలు శుభ్రమయ్యాయి.

**పంటలు నేల పాలు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్థంభించింది. భారీ ఎత్తున పంటలు నష్టమయ్యాయి. జంతు నష్టం జరిగింది. విపరీతమైన గాలులతో ఉరుములు మెరుపులతో జనం భయభ్రాంతులౌతున్నారు.శ్రీకాళహస్తి తహశీల్దార్ జరీనా రెండు రోజులుగా గ్రామాల్లో పర్యటించి పరిస్థితి సమీక్షిస్తున్నారు. శ్రీకాళహస్తి మండలంలో సుమారు వెయ్యిఎకరాల వరి పంట దెబ్బతిన్నదని ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలిసిందన్నారు.కాగా 13ఇళ్లు నేలకొరిగాయని 20 పశువులు, గొర్రెలు, బర్రెలు మృత్యువాతపడ్డాయని వివరించారు. 20 ఎకరాల్లో నిమ్మతోటలు, చీని తోటలు దెబ్బతిన్నా యని ఆమె వివరించారు. తొట్టంబేడు మండలంలో ఆరు గ్రామాల్లో చేతికొచ్చిన వరి పంట నేలకొరి గిందని సుమారు 500 ఎకరాల వరి గింజలు రాలిపోయాయని వివరించారు. కాగా 100 ఎకరాల వేరుశెనగ పంట దెబ్బతిన్నట్లు తెలిపారు. సాధారణంగా మార్చి మాసంలో వర్షం కురవటం అరుదు. అలాంటిది ఈ ఏడాది పంటలు చేతికొచ్చే సమయంలో గాలివాన, ఉరుములు మెరుపులు, వడగండ్లలో కూడినవాన నష్టంమిగిల్చింది. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలు ధాన్యాగారాలుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో సుమారు32వేల హెక్టార్లలో వరి పంటను పండించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో అక్టోబర్ నవంబర్ నెలల్లో వర్షాలు సమృద్ధిగా కురవటంతో పంటలు వేయలేదు. ఆలస్యంగా సంక్రాంతి పండగ ముందు వరి పంటను వేసారు. మార్చి మాసంలో వరి పంట కోత దశకు వచ్చింది. నియోజకవర్గంలోని పలు పల్లెల్లో 'వరి కోతలు' జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కూలీల కొరతతో యంత్రాలతో కోతలుసాగిస్తున్నారు. కోసిన వరి పంట పంట పొల్లాలోనే ఉండగా హెచ్చుశాతం పంట పొలాలమీదనే ఉంది.

**ఉరుములు మెరుపులు,వడగండ్లు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి ఆకస్మికంగా ఉరుములు మెరుపులు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తి మండలంలోని పడమటి పల్లెల్లో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక్కడ వరి పంట చేతికొచ్చింది. అయితే వడగండ్ల వానతో గింజలు రాలిపోతాయని రైతులు గిజ గిజ లాడుతున్నారు.ఇక గాలితో రోడ్డుకడ్డంగా చెట్లు నేల వాలాయి. దాంతో ఏర్పేడు-వెంకటగిరిల మధ్య రాకపోకలకు అంతరాయం కల్గింది. ఈ ఏడాది లాభాలు సంపాదించుకోవచ్చునని మామిడి పూతను చూసి అనందపడిన మామిడి రైతులు, వ్యాపారులకు నిరాశమిగిలింది. అయితే ఆకాలవర్షాలతో నష్టపోయిన మామిడి వ్యాపారుల తిప్పలు వర్ణనాతీతం. ఆదివారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి మండలంలో ఏర్పడ్డ నష్టాలను పరిశీలించారు.

**మామిడి,నిమ్మ రైతుల ఆందోళన:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పడమటి గ్రామాల్లో విస్తరంగా నిమ్మ,చీని తోటలను పెంచుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న గాలి వానకు నిమ్మ తోటలు కొమ్మలు విరిగి పంట నష్టం జరిగింది. ఇక మామిడి తోటల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మార్చి మొదటి వారంలో పూతలను చూసి సంబర పడ్డ వ్యాపారుల ఆకాల వర్షం నడ్డి విరిచింది.మామిడి కాయలు గుట్టలు గుట్టలుగా రాలిపోయాయి.దాంతో ఈ సారి నష్టాలు తప్పవేమో అని వాపోతున్నారు.



డాక్టర్ దేవులపల్లి పద్మజకు కర్ణాటక తెలుగురచయితల సమాఖ్య 'ఉగాది జాతీయ సాహిత్య పురస్కారం' అందజేస్తున్న దృశ్యం

## డాక్టర్ దేవులపల్లి పద్మజకు ఉగాది జాతీయ సాహిత్య పురస్కారం

**విజయవాడ,మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత రచయిత్రి,సాహితీ,విద్యావేత్త డాక్టర్ దేవులపల్లి పద్మజకు కర్ణాటక తెలుగురచయితల సమాఖ్య "ఉగాది జాతీయ సాహిత్య పురస్కారం-2023"ను అందజేసారు. బెంగుళూరు లోని కర్ణాటక తెలుగురచయితల సమాఖ్య ఆదివారం ఇండో ఏషియన్ అకాడమీ విద్యాసంస్థలు, డీఆర్ అకాడమీ వేదికా శోభకృత్ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవులపల్లి పద్మజ సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ద్వారా ఉగాది పురస్కారాన్ని ప్రధానం చేసారు. తెలుగు సాహిత్యానికి విశేషసేవలు చేసిన డాక్టర్ దేవులపల్లి పద్మజను గుర్తించిన కర్ణాటక తెలుగురచయితల సమాఖ్య ఆమె ఈ అరుదైన గౌరవం అందజేసింది.కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య చైర్మన్ డాక్టర్ మల్యాధి, కార్యదరి,అధ్యక్షులు,కుటుంబసభ్యులు విన్‌కమాండర్ సత్యకుమార్, శ్రీనివాసరావు, భాస్కరరామశర్మలు డాక్టర్ పద్మజకు అభినందనలు తెలిపారు.అవార్డు గ్రహీత పద్మజ విశాఖపట్టణం కేంద్రంగా తన సాహిత్యసేవలు అందిస్తున్నారు. తనకు అవార్డులు అందించిన నిర్వాహకులు కల్లే శాస్త్రి, మల్యాది,సంజీవ్‌లకు పద్మజ కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకన్న సేవలో జస్టిస్ మన్మధరావు



**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మధరావు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆలయంలోనికి చేరుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్‌షాక్‌కు గురై గజరాజు మృత్యువాత

**కుప్పం, మార్చి 19 ప్రభాతవార్త:** హై టెన్షన్ విద్యుత్ తీగలు తగిలి ఓ గజరాజు మృతి చెందిన సంఘటన కుప్పంకు సుమారు 80 కి.మీ.ల దూరంలోని తమిళ నాడు రాష్ట్రం ధర్మపురి జిల్లా కంబై నల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. గత పదిహేను రోజుల్లోనే ఈ జిల్లాలో నాలుగు ఏనుగులు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందడం గమనార్హం. కంబై నల్లూరువద్ద పంట పొలాల్లో తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు అటుగా వెళ్తున్న ఏనుగుకు ఒక్కసారిగా తగలడంతో ఏనుగు కుప్పకూలింది. ధర్మపురి జిల్లా డిఎఫ్ఒ అప్పలనాయుడు మాట్లాడుతూ ఎనిమిది నెలల క్రితం కర్ణాటకలోని హసన్ అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ఏనుగు అక్కడ పంటలను ధ్వంసం చేస్తుండడంతో కర్ణాటక వైపు తరలించారన్నారు. అయితే గత కొన్ని రోజులుగా మృతి చెందిన ఏనుగు ధర్మపురి జిల్లా పిక్కిలి గ్రామ సమీపంలో తిరుగుతూ పంటలను ధ్వంసం చేసేదని దీంతో రైతులు తీవ్ర ఆవేదనకు లోనై ఏనుగు బారినుంచి పంటలను రక్షించాలని కోరడం జరిగిందని మరో అటవీ అధికారి పేర్కొన్నారు. ఈ ఏనుగును అటవీ ప్రాంతంలో దారి మళ్లించేందుకు ప్రయత్నాలు చేయగా కారిమంగళం ప్రాంతం గుండా కంబై నల్లూరు ప్రాంతానికి చేరుకుందన్నారు. అక్కడ పంట పొలాల వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడింది.

## రేపు మల్లెతీగ, నవ్యాంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

**విజయవాడ,మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ తెలుగు సాహిత్య,సాంస్కృతిక సంస్థ,నవ్యాంధ్ర రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా ఉగాది సంబరాలు జరుగుతున్నాయి. సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా పలువురు ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందిస్తారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి, మల్లెతీగ నిర్వాహకులు కలిమిశ్రీ ఆధివారం ఈ విషయం వెల్లడించారు.అమూల్యచందు,సరికొండ నరసింహరాజు, శిఖా ఆకాష్, రామరాజు శ్రీలక్ష్మి శ్రీనివాస్, గానుగపెంట హనుమంతరావు, మందరపు హైమవతి, విజయకుమార్ తదితరులకు ఉగాది పురస్కారాలు అందజేస్తారు.కవి సమ్మేళనంలో దాకరపు బాబురావు,రేపాక రఘునందన్, కంతబంగ్రాజు, అనిల్‌డ్యాని,మంజు యనమదల, కోసూరి రవికుమార్, వైష్ణవశ్రీ, కె.ఆంజనేయ కుమార్, తంగిరాల సోనీ, విజయగోలి, పి,రామ్మోహన్ ప్రసాద్, పోగుల విజయశ్రీ, బండికల్లు జమదగ్నితోసహా 40 మంది కవులు పాల్గొంటారు. ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసంతో పాటుగా సరికొండ నరసింహరాజు రచించిన" వర్ణాలు లేని వాక్యాలు" ఆవిష్కరిస్తున్నారు.విరసం అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ, సాహిత్య విమర్శకులు జి,లక్ష్మి నర్సయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ టి.జమలాపూర్ణమ్మ, ఏపీ అధికార భాషా కమీషన్ సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, ఎక్స్‌రే వ్యవస్థాపకులు కొల్లూరి తదితరులు ఉపన్యాసిస్తారు.

## సహకార వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రణాళికలు

### రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**సచివాలయం. మార్చి 19. ప్రభాతవార్త:** సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్ సమావేశ మందిరం నందు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్ర సహకార బ్యాంకుల పర్సనల్ ఇన్చార్జీలతో సమావేశమై సహకార రంగంపై మంత్రి కాకాణి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అప్కాబ్, డిసిసిబి బా ఒక్యులకు ఒకే సర్వీసు రూల్స్ వర్తించేలా రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని రూపొందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోపరేటీవ్ బ్యాం కులు రైతులకు అన్ని విధాలుగా అందంగా ఉండాలన్నారు. రైతులకు రుణాలను ఇవ్వడంలో మొదటి ప్రాధాన్యతను ఇస్తూ బహిరంగ మార్కెట్‌లో ఇతర ఆర్థిక లావాదేవీలను నిర్వహించుకోవచ్చుననా న్నారు. వాణిజ్య బ్యాంకులకు దీటుగా కోపరేటీవ్ బ్యాంకులను ప్రత్యేక బ్రాండింగ్‌తో ఆధునీకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఖాతాదారులను, డిపాజిట్లను పెంచుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులు రుణాలను పొందేందుకు, తిరిగి చెల్లించేందుకు పూర్తి అవగాహన కల్పించాలనా న్నారు. అప్కాబ్, సెంట్రల్ బ్యాంకులు బాగా పనిచేస్తున్నాయని, అదే స్థాయిలో పరపతి సంఘాలు కూడా పని చేయడానికి కృషి చేయాలని మంత్రి కాకాణి కోరారు. ఈ సమావేశంలో అప్కాబ్ చైర్మన్ శ్రీమతి ఎం.ఝాన్సీ రాణి, అప్కాబ్ ఎండి డాక్టర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, వివిధ జిల్లాల డిసిసిబి చైర్మన్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## తంగిరాల సోనీకి ఉగాది పురస్కారం



తంగిరాల సోనీకి ఉగాది పురస్కారం అందిస్తున్న పాపినేని శివశంకర్

**విజయవాడ.మార్చి 19,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి సాహితీ మిత్రులు(గుంటూరు) ఆధ్వర్యంలో శోభకృత్ నామ ఉగాది పురస్కారాలు ఆదివారం గుంటూరులో ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన కవి,సాహితీ విమర్శకుడు, బహుజన రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తంగిరాల సోనీకి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్ అవార్డు ప్రధానం చేసారు.తంగిరాల నవీన్ సోనీ కలం పేరుతో మంచికవిగా గుర్తింపును పొందారు. సోనికి అవార్డును అందజేసిన సందర్భంలో ప్రఖ్యాత రచయిత రావి రంగారావు, కవులు శిఖా ఆకాష్, సరికొండ నరసింహరాజు, గోలిమధు, జమదగ్ని తదితరులు అభినందించారు.

## అనకాపల్లి జిల్లాలో పిడుగుపాటుకు వ్యక్తి మృతి



సతీష్ (ఫైల్)

**రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త:** శనివారం కురిసిన భారీ వర్షంతో బాటు పిడుగుపాటుకు అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఎల్లవరం గ్రామంలో గొర్రెలను మేపుతున్న అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వట్టిగడ్డ గ్రామానికి చెందిన పల్లి సతీష్ అనే యువకుడు చనిపోయాడు. మృతదేహాన్ని వట్టిగడ్డ తీసుకుని వచ్చారు. అంత్యక్రియలు వట్టిగడ్డలో ఆదివారం జరిగాయి. వట్టిగడ్డ గ్రామానికి చెందిన పల్లి నూకరాజు, సత్యవతి దంపతులకు సతీష్ రెండోసంతానం. గొర్రెలను మేపుకుంటూ అమ్మమ్మ ఊరైన ఎల్లవరం వెళ్లగా అక్కడ జరిగిన ఘటన చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. సతీష్ కుటుంబాన్ని సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ, పెద్ద పల్లి గజ్జాలు పరామర్శించి సంతాపం తెలిపారు.

## డిక్లరేషన్‌పై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యులు

### తిరస్కరించిన మండలి ఛైర్మన్, కొనసాగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమం

**సచివాలయం, మార్చి19, ప్రభాతవార్త:** శాసనమండలి 42వ సమావేశంలో 5వ రోజున శనివారం ఉదయం 10 గంటలకు ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన ప్రారంభం కాగానే ఎమ్మెల్సీ ఎన్నికల డిక్లరేషన్ అందించడంలో చేస్తున్న జాప్యంపై సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించి ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని ఆదేశించారు. ప్రతిపక్ష సభ్యులందరూ ఒక్కసారి వారి స్థానాల నుంచి లేచీ ఛైర్మన్ పోడియం వద్ద నిలబడి ఎన్నిక డిక్లరేషన్ ఫామ్ అందించాలని కోరుతూ నినాదాలు చేశారు. విషయం ఎలక్షన్ కమిషన్ పరిధిలో అంశమని మండలిలో చర్చించే విషయం కాదని చెప్పారు. అయినా ప్రతిపక్ష సభ్యులు వినకుండా డిక్లరేషన్ ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న అనంతపురం కలెక్టర్, ఎస్పీలను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఇలా నినాదాలు చేసి సభ కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం ప్రజాస్వామ్యం కాదని సభ్యులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో గెలిచినా డిక్లరేషన్ ఫామ్ ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యమా.. ప్రజలకు సంబంధించి ఏ సమస్యపైనా సరే ఈ సభలో చర్చించేందుకు అవకాశం ఉందని.. ఎన్నిక డిక్లరేషన్ ఫామ్ అందించే విషయంలో చర్చకు సభ్యులను అనుమతించాలని పీడీఎఫ్ సభ్యులు అడిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమయంలో ప్రజాస్వామికంగా ఎన్నికైన సభ్యులకు డిక్లరేషన్ ఫామ్ ఇవ్వకపోవడం అప్రజాస్వామికం అని వెంటనే ఈ విషయంపై చర్చకు అనుమతించాలని యనవల రామకృష్ణుడు కోరారు. ఈ సమయంలోనే కుటుంబ వైద్యుడు పథకం అమలుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి విడుతల రజనీ సమాధానం ఇచ్చారు. తరువాత కడప ఉక్కు కర్మాగారం కోసం సేకరించిన భూమి, అందులో ప్రభుత్వ ప్రైవేటు పట్టా భూమలు, రైతులకు ఇచ్చిన పరిహారంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి గుడివాడ అమర్నాథ్ సమాధానమిచ్చారు.

## ప్రజలకు మంచి జరగాలని వేడుకున్నా

### రాష్ట్ర ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ విక్టర్‌ప్రసాద్



**తిరుమల, మార్చి 19ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్రప్రజలకు అంతా మంచి జరగాలని ప్రార్థించినట్లు రాష్ట్ర ఎస్సి కమిషన్ ఛైర్మన్ విక్టర్‌ప్రసాద్ తెలిపారు. వెంకన్న దర్శనం టిటిడి మంచి ఏర్పాట్లు చేసిందన్నారు. ఆదివారం ఉదయం అనుచరులతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలోశ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చంద్రబాబు సిఎం అయ్యేవరకు జైత్రయాత్ర!

### రాష్ట్రంలో మార్పుకి ప్రజలు నాంది పలికారు

### టిడిపి తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ శ్రీకాంత్



**తిరుమల,మార్చి 19ప్రభాతవార్తప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు నిరంకుశ వైసిపి ప్రభుత్వ పాలనతో విసిగిపోయారని, పలు రకాల వేధింపులతో ఇబ్బందులు పడుతున్నారని టిడిపి తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులతో సహా అన్ని నియోజకవర్గాలలో పట్టభద్రులు వైసిపికి వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఈ రాష్ట్రానికి మళ్ళీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ శ్రీకాంత్ జోస్యం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు మార్పుకి నాంది పలికారని, ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో టిడిపి జైత్రయాత్ర ప్రారంభమైందని ఆయన ఉద్ఘాటించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యేవరకు ఈ జైత్రయాత్ర కొనసాగుతుందన్నారు. వైసిపితో సహా అన్నిపార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలను సెమిఫైనల్స్ గాపేర్కొన్నాయని, సెమిఫైనల్స్ లో విజయం సాధించిన టిడిపి... ఫైనల్స్‌లో కూడా విజయం సాధిస్తుందన్నారు. చిత్తూరు-ప్రకాశం-నెల్లూరుజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంచర్ల శ్రీకాంత్ గెలిచిన తరువాత తొలిసారిగా ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌ఛాంబర్ అధ్యక్షుడు యలమంచిలి బాబూరాజేంద్ర ప్రసాద్‌తో కలసి ఎమ్మెల్సీ శ్రీకాంత్ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఆదివారం సాయంత్రం తిరుపతినగరంలో నాలుక్కాళ్ళమండపం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,టిడిపి పార్టీ నాయకులు,ఇన్‌ఛార్జులతో కలసి భారీ విజయయాత్ర చేపట్టారు.


డైరెక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్
రక్షణ మంత్రిత్వశాఖ
ఉద్యోగాలు కావలసిన వారిని, ఉద్యోగాలు ఇచ్చేవారిని కలిపి ఒకే వేదికపైకి తెస్తోంది.
హైదరాబాద్ వద్ద
DGR యొక్క మాజీ సైనికులకు ఉద్యోగ ప్రదర్శన
మాజీ సైనికోద్యోగులకు ఉద్యోగాలకు రెండవ ఇన్నింగ్స్ కొరకు
28 మార్చి 2023న STN స్పోర్ట్స్ (గ్రౌండ్స్), AFS హకీంపేట, రిసాలాబజార్, బొల్లారం, సికింద్రాబాద్, తెలంగాణ-500014
సమయం: ఉ॥08.00 గం॥ ఆపైన
సమావేశ స్థలం వద్ద మాజీ సైనికోద్యోగులు అందరికీ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.

- తెచ్చుకోవలసిన డాక్యుమెంట్లు: ESMలు, ESMI కార్డు మరియు తాజా CV/ బయోడేటా యొక్క అయిదు కాపీలు, ఫోటోగ్రాఫ్‌తో సహా తెచ్చుకోవాలి.
- ESM కు డ్రెస్: ఓపెన్ కాలర్/మఫ్టీ
- ముందుగా వచ్చినవారికి ముందు సేవ అందించే బేసిస్‌పై ఎంట్రీ

ESM ఉద్యోగ అన్వేషకులకు ప్రయోజనాలు
పలు రకాల ఉద్యోగ అవకాశాలకు ఖరీదు లేకుండా ఉచిత సౌలభ్యం
కష్ట క్లిష్టత లేని నియామకాల విధానం
టాప్ PSUలు/ కార్పొరేట్‌ల రిక్రూటర్‌లతో అనుసంధానం.

తదుపరి సందేహాలు మరియు సహాయానికి దయచేసి జాయింట్ డైరెక్టర్ (SE &CI) డైరక్టరేట్ జనరల్ రీసెటిల్‌మెంట్ వెస్ట్ బ్లాక్ VI, ఆర్.కె.పురం, న్యూఢిల్లీ-110066 ఇ.మెయిల్:seopadgr@desw.gov.in టెలిఫోన్: +91 1120862542 వెబ్‌సైట్:http://www.dgrindia.gov.in సంప్రదించండి.
CBC-10401/11/0002/2223

వార్త

చాలా మందికి పొగడటం అంటే తెలుసు కాని ప్రశంసించడం మాత్రం తెలియదు.

-వెండెల్ ఫిలిప్స్

# మెక్‌మోహన్‌రేఖకు అమెరికా మద్దతు!

సరిహద్దుల్లోకి విస్తరించడం, సైన్యాన్ని చొరబాట్లకు పంపించి అక్కడ తిష్టవేసి చివరకు అది మా భూభాగమేనని చెప్పడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య అని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. ఇటు భారత్‌పైన, తైవాన్‌పైన అయినా, అటు నేపాల్ భూభాగంలో అయినా చైనా వైఖరి ఇదే గోచరిస్తోంది. మరోవైపు ఇతర చిన్నదేశాలను సరిహద్దుల్లోని పెద్దదేశాలపైకి ఉసిగొల్పి ప్రాంతాలు తమవిగా చెప్పుకునే స్థితికి తెచ్చి, ప్రాంతీయ సరిహద్దు తగాదాలను పెంచి పబ్బం గడుపుకోవడం కూడా చైనాకు పరిపాటిగా మారింది. అందువల్లనే ఇపుడు ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడును కట్టడిచేసేందుకు అమెరికా, బ్రిటన్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నాయి. అన్నింటా ఇపుడు సిక్కిం, లడక్ ప్రాంతాల్లో చొరబాట్లను ప్రోత్సహించిన చైనా భూటాన్ ఎప్పటికీ చైనా అంతర్భాగమేనన్న వాదనతో మరింత ముందుకు దూకుడు చూపిస్తోంది. గతంలో దోక్లాం ట్రైజంక్షన్ వద్ద ఏర్పడిన 71 రోజుల ప్రతిష్టంభన ఇప్పటికీ గుర్తుండే ఉంటుంది. భారత సైనిక దళాలు నిర్విఘ్నంగా పోరాడి చైనా దళాలను తిప్పికొట్టాయి. అలాగే తూర్పు లడక్ ప్రాంతంలో ఏర్పడిన ఘర్షణల్లో భారత్‌వైపు నుంచి సైనికులు,కొందరు అధికారులు సైతంప్రాణత్యాగంచేసారు. అక్కడినుంచి కూడా క్రమేపీ విస్తరించాలనిచూసిన చైనా దూకుడుకు భారత సైన్యం బ్రేకులు వేసింది. ఇపుడు కొత్తగా అరుణాచల్‌ప్రదేశ్ వైపు దృష్టిపెట్టింది. అరుణాచల్ ప్రదేశ్ తమ దేశ అంతర్భాగం అని వాదిస్తూ టిబెట్‌లోని ప్రాంతం అంటూ వాదనలు వినిపిస్తోంది. ఆరువేల కిలో మీటర్ల సరిహద్దు విస్తరించిన ఈశాన్య భారత్‌వైపు దృష్టి పెట్టిన చైనా ఇపుడు ప్రత్యేకించి అరుణాచల్‌పైనే ఫోకస్ పెట్టిందనడంలో సందేహంలేదు. ఇప్పటికే పలు పర్యాయాలు చైనా సైనికులు సరిహద్దును అతిక్రమించి భారత్ వైపు ప్రవేశించడం స్థానికులు గమనించి సైన్యానికి సంకేతాలు పంపించడంతో వారి ఆటలు కట్టడిచేయడం వంటి సంఘటనలు పలు పర్యాయాలు చోటుచేసుకున్నాయి. తన పరిధిని దాటి వచ్చిన చైనా దేశీయుడిని అత్యంత గౌరవభావంతో తిరిగి వెనక్కి అప్పగించిన ఘనత కూడా భారత సైన్యానిదే. అయినా కూడా అరుణాచల్‌ప్రదేశ్‌ను కబళించేందుకు ఎప్పటినుంచో కన్నేసిన చైనాను భారత్ ఓ కంట గమనిస్తూనే ఉంది. సరిహద్దులు నిర్ణయం కాకపోవడం, వివాదాన్ని ఆలాగే కొనసాగించి భూభాగాలను ఆక్రమించాలని చూస్తున్న చైనా ఎత్తుగడలను అమెరికా సైతం వ్యతిరేకించింది. మెక్‌మోహన్‌రేఖను చైనా భారత్ మధ్య అంతర్జాతీయ సరిహద్దుగా గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. సెనేట్‌లో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సైతం ఆమోదించింది. ఇండోపసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛకు చైనా ముప్పు ఎదురవుతున్నందున మా మిత్రదేశాలు అందులోనూ భారత్‌లాంటి దేశాలతో స్నేహబంధం మరింతగా కొనసాగుతుందని సెనేట్‌లో సభ్యులుసైతం ప్రకటించడం భారత్‌కు కొండంత అండగా నిలిచినట్లయింది. అంతేకాకుండా సరిహద్దుల్లో చైనా దూకుడును కట్టడిచేసేందుకు భారత్ అనుసరిస్తున్న రక్షణ మార్గాలనుకూడా అమెరికా సెనేట్ ప్రశంసించింది. ప్రత్యేకించి అరుణాచల్ వైపు సరిహద్దును మార్చేందుకు చైనా దురాక్రమణలకు పాల్పడుతున్నదనే చెప్పాలి. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగంగానే గుర్తిస్తామని అమెరికా ప్రకటించింది. ఇటీవలి ఆరేళ్లలో వాస్తవాధీనరేఖ వెంబడి తూర్పు సెక్టార్‌లో జరిగిన అతిపెద్ద ఘర్షణ చోటుచేసుకున్న తర్వాత ఈ తీర్మానం వచ్చింది. భారత్, చైనాలమధ్య ఈశాన్య ప్రాంతంలో మెక్‌మోహన్‌రేఖను అంతర్జాతీయ సరిహద్దుగానే గుర్తించాలని చేసిన భారత్‌ప్రయత్నాలకు ఎట్టకేలకు అమెరికా సైతం ఆమోదం తెలిపింది. అరుణాచల్ తమదేనన్న చైనా వాదనను కూడా అమెరికా సెనేట్ వ్యతిరేకించింది. సామ్రాజ్యవిస్తరణ కాంక్షలో భాగంగానే అరుణాచల్‌ను తమదిగా పేర్కొంటోందని సెనేట్ విమర్శిస్తూ ఈ రాష్ట్రం భారత్‌లో అంతర్భాగమని, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాకు చెందినది కాదని సెనేట్ తీర్మానాన్ని ఆమోదించడం చూస్తే చైనా భారత్‌వైపు సరిహద్దుల్లో ఆక్రమణలకు పాల్పడుతున్నదని రుజువు చేసినట్లయింది. వాస్తవాధీన రేఖవెంబడి యథాతథస్థితిని మార్చేందుకు అరుణాచల్ ప్రదేశ్, భూటాన్‌లలో చైనా సైనికబలగాలను ఉపయోగిస్తోంది. వివాదాస్పద ప్రాంతాల్లో గ్రామాల నిర్మాణం, నగరాలకోసం మాండరిన్ భాషపేర్లతో మ్యాప్‌లను ప్రచురించడం వంటి కవ్వింపు చర్యలకు చైనా పాల్పడుతున్నది. సరిహద్దుల్లో భద్రతా బెదిరింపులకు దిగుతున్న చైనా దూకుడును కట్టడిచేసేందుకు భారత్ ఈప్రాంతంలో చేపట్టిన రక్షణ చర్యలను సెనేట్ కూడా శ్లాఘించింది. అంతేకాకుండా సరిహద్దుభద్రతకు అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని కూడా అమెరికా చట్టసభలపరంగా స్పష్టంచేసింది. తైవాన్‌పై సైనిక చర్య తప్పదంటూ హెచ్చరికలు జారీచేసిన చైనాకు గట్టిగానే అమెరికా జవాబు చెప్పింది. తైవాన్‌పై సైనిక చర్య అంటూ జరిగితే అమెరికా అన్నివిధాలా ఆదేశానికి మద్దతుగా నిలుస్తుందని కూడా స్పష్టంచేసింది. దక్షిణ చైనా సముద్ర జలాల పరంగా కూడా చైనా ఇప్పటికీ దూకుడుగానే వ్యవహరిస్తోంది. అక్కడి జలసంధిని మూసివేయాలని కూడా నిర్ణయించింది. దీనివల్ల వందలకోట్ల డాలర్ల జల రవాణాను స్తంభింపచేసి ఆప్రాంతంపై పట్టుసాధించాలన్నది డ్రాగన్ వ్యూహం అని అగ్రరాజ్యాలు గుర్తించి సంయుక్త విన్యాసాలకు తెరదీయడంతో కొంతమేర చైనా వెనుకంజ వేసింది. ఇపుడు అరుణాచల్‌ప్రదేశ్ వైపు ఫోకస్ పెట్టినచైనా నెమ్మదిగా ఆక్రమణకు దిగితే అందుకు దీటుగానే భారత్ జవాబిచ్చేందుకు సిద్ధంగా ఉంది. వీటికి తోడు అగ్రరాజ్యం అమెరికా కూడా మెక్‌మోహన్ సరిహద్దు రేఖను అంతర్జాతీయ సరిహద్దుగా పరిగణిస్తామని చెప్పడంతో భారత్‌కు కొండంత అండ లభించినట్లయిందనడంలో ఎలాంటి అనుమానంలేదు.

పాటలలో, సూక్తులలో, సందేశాలలో పేదరికం బాగానే ఉంటుంది. కాని ఇంట్లోను, నిజ జీవితంలోను అది నిజంగా చాలా చెడ్డది.



హెన్రీవార్డ్ బీచర్

సాంఘిక,ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు.



అంబేద్కర్

# విద్యావిధానంలో మార్పులు అవసరం!

**ఇంత జరుగుతున్నా పాలక పక్షాలు ఆర్థికనేరాలు, కుంభకోణాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయే తప్ప ఈ దేశ వెన్నెముకగా మారి సుస్థిరతతో కూడిన దేశాభివృద్ధికి తోడ్పడాల్సిన యువ మానవ సంపద సృష్టికి మూలంగా పనిచేసే విద్యారంగ మౌలిక సమస్యల పరిష్కారం పట్ల ఆశించిన స్థాయిలో శ్రద్ధచూపకపోవడాన్ని బట్టి విఖ్యాత రష్యా రచయిత లియోస్టాయ్ అన్నట్లు ప్రజలకు మంచి విద్యను అందిస్తే తమకు ప్రమాదమనే భావనతో పాలకులు ఎప్పుడూ వారికి మంచివిద్యను అందించడానికి ఇష్టపడరు. కానీ అందుకోసం కృషి చేస్తున్నట్లు నటిస్తారనే మాటనిజమనే అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.**



నీలం సంపత్

అట్టడుగు, నిరుపేద, మధ్య తరగతుల ప్రజల పిల్లల జీవితాలు సామాజికంగా, ఆర్థికంగా, ఉజ్వలమైన భవిష్యత్తువైపు సాగాలంటే ఉన్నత విద్యావకాశాలే ఏకైక మార్గం. అనాదిగా అసలే అంతంత మాత్రంగా విద్యావకాశాలను పొందుతున్న పై సామాజిక వర్గాలకు చెందిన పిల్లలు ఈ మధ్యకాలంలో కొవిడ్-19 నేపథ్యంలో వారి తల్లిదండ్రుల ఆదాయ మార్గాలు మరింత అంతరించిపోవడం, ఆర్థిక వనరుల కొరతతో కనీసం రెండు పూటలా తిండి కోసమే వెంపర్లాడుతున్న నేపథ్యంలో చదువుల కోసం ప్రభుత్వ పాఠశాల, ఉన్నత పాఠశాలలకు వెళ్లిన వారిలో చదువును కొనసాగించలేక గణనీయమైన సంఖ్యలో డ్రాపౌట్లుగా మారుతున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఈ నేపథ్యంలో అన్ని అవరోధాలను అధిగమించి మాధ్యమిక విద్య అయిన ఇంటర్మీడియేట్‌కి చేరుకోవడమే కష్టంగా మారుతుంది. రాష్ట్రంలో 30,271 ప్రభుత్వ పాఠశాలలుంటే అందులో 6393 పాఠశాలలు ఒకే ఒక టీచర్‌తో నడుస్తుండడం. అంటే ఒక టీచర్ రోజుకు 18 క్లాసులు తీసుకోవాల్సిన పరిస్థితుల్లో విద్యార్థులకు ఎంత నాణ్యమైన విద్యనందించగలడో, ఎన్ని నైపుణ్యాలను అలవరచగలడో సులభంగానే అర్థం చేసుకోవచ్చు. పాఠశాలల నిర్వహణకు అవసరమైన భవనాలు శిథిలావస్థలోకి చేరుకోవడంతో పాటు టాయిలెట్ సదుపాయాలు కొరవడడం. ఇతర సౌకర్యాలు లేని నేపథ్యంలో బాలికల డ్రాపౌట్ రేటు మరింత పెరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి అత్యంత అశాస్త్రీయంగా ఉండడం. పదిహేను వేల టీచర్ల కొలువులు ఖాళీగా ఉండడం. ఊరు గొప్ప పేరు దిబ్బలాగా మన ఊరు మనబడి పథకం గొప్పదే కానీ అందులో భాగంగా 80 శాతం పాఠశాలల్లో కంప్యూటర్లే లేనప్పుడు డిజిటల్ విద్యాబోధన ఎలా సాధ్యమవుతుందో అర్థంకావడం లేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు విస్తుపోతున్నారు. కరోనా నేపథ్యంలో చేతిలో చిల్లి గవ్వ లేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 2.78 లక్షల మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడం గమనార్హం. అయినా యేడాది తిరక్కుండానే ప్రభుత్వ పాఠశాలల దుస్థితి పట్ల విసుగు చెందిన 1.80 లక్షల విద్యార్థులు మళ్లీ ప్రైవేట్ పాఠశాలల బాటపట్టడం శోచనీయం. దీనికి ప్రధానమైన కారణం ప్రభుత్వ విద్యారంగం నుండి క్రమంగా వైదొలుగుతూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుండడమే. సామాజికంగా, ఆర్థికంగా, వెనుకబడిన వేలాది మంది విద్యార్థులు లక్షల రూపాయలు చెల్లించి కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో చదువును కొనుక్కోలేక అనివార్యంగా అరకొర వసతులతో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలూ, కళాశాలల్లో చేరక తప్పడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కె.జి టూ పి.జి ఉచిత విద్యను అందించడం తమ ప్రథమ ప్రాధాన్యంగా ప్రభుత్వం ప్రకటించినప్పటికీ సముచిత రీతిలో బడ్జెటరీ కేటాయింపులు లేక సదరు పథకం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదనేది నిర్వివాదాంశమే. పూర్తిగా ఉచితంగా ఇంటర్మీడియేట్ విద్యాభ్యాసాన్ని కొనసాగించే అవకాశాన్ని ప్రభుత్వం సమకూర్చినా ఈ విద్యాసంవత్సరంలో సర్కారు లెక్కల ప్రకారమే ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో నమోదైన 9లక్షల 50వేల చిలుకు విద్యార్థుల్లో ఫస్ట్ ఇయర్‌లో 16వేలు, సెకండ్ ఇయర్‌లో 37వేల పై చిలుకు విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించని నేపథ్యంలో డ్రాపౌట్లుగా మారడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు వ్యాపార సంస్థలుగా మారిన కొన్ని కార్పొరేట్ కళాశాలలు మార్కుల వేటలో తమ విద్యార్థులను ముందు నిలపడానికి చేపడుతున్న అశాస్త్రీయమైన అమానవీయమైన విద్యాబోధన పద్ధతులతో ఎంతో విలువైన వారి ప్రాణాలను కోల్పోవడానికి కారణంగా మారి వారి తల్లిదండ్రులకు గుండెకోతకు కారణమవుతుండడం అత్యంత దురదృష్టకరం. కొవిడ్ ఉక్కు కౌగిలిలో విలవిల్లాడిన ఆర్థిక వ్యవస్థలో ఉపాధి కోల్పోయి ఆర్థిక వనరుల కొరతతో సతమతమైన నిరుపేద,బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు తమ బిడ్డలను అనివార్యంగా ప్రభుత్వ



పాఠశాలలు, కళాశాలలో చేర్పించడానికే సిద్ధపడ్డ నేపథ్యంలో ఎన్‌రోల్‌మెంట్ శాతం గణనీయంగా పెరిగిందని చెప్పకతప్పదు. ఈనేపథ్యంలో ఏడాదిసాంతం కళాశాలలకు హాజరైన ఇంటర్మీడియేట్ విద్యార్థులు వందశాతం వార్షిక పరీక్షల ఫీజులను చెల్లించి పరీక్షలకు హాజరైనప్పుడే ప్రభుత్వ ప్రాయోజిత ఉచిత విద్యా పథకం విజయవంతమైనట్లు పరిగణించాల్సి ఉంటుంది. కానీ ఈ సంవత్సరం ఆచరణలో 53వేల మంది ఇంటర్మీడియేట్ విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించని వైనాన్ని ఉటంకిస్తూ మాధ్యమిక విద్యాశాఖ అధికారులు ఆశ్చర్యాన్ని ప్రకటించినంత మాత్రాన సమస్య పరిష్కారమెలా అవుతుందని బుద్ధిజీవులనుకుంటున్నారు. నిజానికి సంవత్సరమంతా చదివి పరీక్ష ఫీజు చెల్లించని సదరు విద్యార్థుల్లో ఒక్కొక్కరిపై యేటా అరవై వేల రూపాయలకు మించి ప్రభుత్వం వెచ్చించిన డబ్బులు వృధాగా మారినట్లేననేది విద్యావేత్తల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ నిరాసక్తతకు కారణం విద్యార్థులకువార్షిక పరీక్షలు రాయడం ఇష్టం లేకపోవడమా? ఈ సమాచారం తల్లిదండ్రులకు చేరవేయలేకపోవడమా? లేదావారి తల్లిదండ్రుల దగ్గర సదరు పరీక్ష ఫీజు చెల్లించడానికి కేవలం ఓ 600రూపాయలు కూడా చెల్లించే ఆర్థికశక్తి లేకపోవడమా? కారణమేదైనా అలాంటి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వంద శాతంవిద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన ఆయా కళాశాలల ప్రిన్సిపాలూ, ఇంటర్మీడియేట్ విద్యాశాఖ నోడల్ అధికారులు ఈ పరిస్థితికి కారణాలను లోతుగా విశ్లేషించాలి. దానిని పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత నుండి వైదొలగరాదు. ఓవైపు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థుల్లో కొంతమంది పరీక్ష ఫీజులు చెల్లించలేక పరీక్షలకు దూరమైతే మరోవైపు విద్యను వ్యాపారంగా మారుస్తున్న కార్పొరేట్ కళాశాలల్లో లక్షల రూపాయల ఫీజులను చెల్లించిన విద్యార్థుల్లో సైతం ఇంకా ఎంతో కొంత ఫీజు బాకీ ఉన్న విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లించేంతవరకు హాల్ టిక్కెట్‌లు ఇచ్చే ప్రసక్తే లేదని యాజమాన్యాలు భీష్మించుకున్న నేపథ్యంలో పరీక్ష ఫీజు కట్టిన సదరు విద్యార్థులు సైతం పరీక్షలకు దూరమవుతున్న నేపథ్యంలో వారి తల్లిదండ్రులు రోధిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పరీక్ష ఫీజుచెల్లించిన విద్యార్థుల హాల్‌టికెట్లు ఆపడానికి వీల్లేదని ప్రభుత్వం విస్పష్టమైన ఆదేశాలిచ్చినా కోర్టులు సైతం ఆ గైడ్‌లైన్స్‌ను పాటించాల్సిందేనని నొక్కి చెప్పినా కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. ఈ నేపథ్యంలో లక్షల రూపాయల ఫీజులు చెల్లించిన సదరు విద్యార్థులు సైతం డ్రాపౌట్లుగా మారడం అత్యంత బాధాకరం. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య ముంగిటనే వేలాది విద్యార్థులు బొక్కబోర్లపడే పరిస్థితి రావడం సదరు విద్యార్థుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చేదేనని చెప్పకతప్పదు. ఇంత జరుగుతున్నా పాలక పక్షాలు ఆర్థికనేరాలు, కుంభకోణాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయే తప్ప ఈ దేశ వెన్నెముకగా మారి సుస్థిరతతో కూడిన దేశాభివృద్ధికి తోడ్పడాల్సిన యువ మానవ సంపద సృష్టికి మూలంగా పనిచేసే విద్యారంగ మౌలిక సమస్యల పరిష్కారం పట్ల ఆశించిన స్థాయిలో శ్రద్ధచూపకపోవడాన్ని బట్టి విఖ్యాత రష్యా రచయిత లియోస్టాయ్ అన్నట్లు ప్రజలకు మంచి విద్యను అందిస్తే తమకు ప్రమాదమనే భావనతో పాలకులు ఎప్పుడూ వారికి మంచివిద్యను అందించడానికి ఇష్టపడరు. కానీ అందుకోసం కృషి చేస్తున్నట్లు నటిస్తారనే మాటనిజమనే అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ దేశ సంపదలో సింహభాగాన్ని పిడికెడు ధనవంతుల చేతుల్లో నుండి విడివడేలా చేసి రాజ్యాంగ నిబంధనలనను సరించి సంపద పంపిణీలో ఆర్థిక అసమానతలను తొలగించడం ద్వారా ఎలాంటి వివక్షలేకుండా ఈదేశ ప్రజలందరికీ ఉచిత విద్యా సదుపాయాలను సమకూర్చాల్సిందే. కెజి టు పిజి విద్యావిధానంలో భాగంగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్న విద్యార్థులకు వార్షిక పరీక్షల ఫీజులతోపాటు మెరిట్ ప్రాతిపదికనవిద్యార్థులకు ఐఐటి, జేఈఈ, ఏ.ఐ.ఇఇఇ, జిప్‌మర్, నీట్ లాంటి పోటీ పరీక్షలకు చెల్లిస్తున్న విధంగాకాకపోయినా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు కనీసం వార్షిక పరీక్షలఫీజుచెల్లిస్తే బాగుండేదేమోననిపిస్తోంది. అదే విధంగా ఇంటర్ వార్షిక పరీక్షల ఫీజుల చెల్లింపుకు సంబంధించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సరైన అవగాహనను కలిగించాల్సిన అవసరం ఎంతైనాఉంది. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో లాగా ప్రతి తరగతికీ ఒక లెక్చరర్‌ని బాధ్యుడిగా నియమించి వార్షిక పరీక్ష ఫీజుల వ్యవహారాన్ని కళాశాలల ప్రిన్స్‌పాల్‌లూ,నోడల్‌అధికారులు ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ వందశాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశాన్ని కల్పించాల్సిందే. అప్పుడే ప్రభుత్వం సదరు విద్యార్థులపై యేడాది పొడుగునా పెట్టినఖర్చుకు సార్థకత చేకూరి ఇంటర్మీడియేట్‌విద్యను పూర్తిచేసుకుని ఉన్నత విద్యకై ముందుకు సాగుతారు. ●

# కొత్త పారిశ్రామిక విధానంలో సమతూకం అవసరం


**బి. లలితానంద ప్రసాద్**

ప్రజాస్వామ్యంలో ప్రజల, ప్రస్తుతం, భవిష్యత్తు పాలకుల పాలన తీరుతెన్నులపై ఆధారపడి ఉంటుంది. అదివారి విధాన నిర్ణయాల్లో, దార్శనికతలో ప్రతిఫలిస్తుంది. ఆయా విధానాలు నాణ్యత వాటి అమలులో పాటించు ప్రమాణాలకు అనుగుణంగానే అనంతర పరిణామాలు, పర్యవసానాలు, ఫలితాలు ఆధారపడి ఉంటాయి. విధానాల రూపకల్పనల్లో జాగరూకత అనంతర ప్రజాశ్రేయస్సుకు భూమిక అవుతుంది. ఈ మార్చి ఆఖరికి ముగియనున్న రాష్ట్ర పారిశ్రామిక విధానం స్థానంలో నూతన విధానం ప్రకటించాల్సి ఉంది. ఈ నూతన విధానంలో ప్రాధాన్యతగల అంశాలు పరిశీలనావశ్యకం, వీటిని పరిగణనలోకి తీసుకొని తగు రీతిలో రూపొందించితే యావత్తు సమాజం దీర్ఘకాల ప్రయోజనం పొందుతుంది. వీటిలో ముఖ్యమైనవి మన భౌగోళిక స్వరూపం, దాని వినియోగస్థాయి, మౌలిక వసతుల వినియోగం,గత అనుభవాలు, తొలితరం ఆదర్శ పారిశ్రామికవేత్తలు, మారుతున్న పరిస్థితులు, వినియోగదారుని ప్రాధాన్యత, ప్రపంచ పోటీ, ఎగుమతుల అవశ్యకత, సామాజిక బాధ్యత, పారిశ్రామిక కాలుష్యం, పారిశ్రామిక భద్రత సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సత్సంబంధాలు, విలువల ప్రాధాన్యత లాంటివి అనేకం కలవు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకోవాలి. ఈవిధానంలో మొదటిగా తీసుకునే ప్రాతిపదిక సమతూకంతో కూడిన వికేంద్రీకరణకు దోహదపడాలి. ఉపాధి అవకాశాలు, ప్రజాప్రయోజనాలు మెరుగపరిచేటట్లు ఉండాలి. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో ప్రభావితుల భాగస్వామ్యం ఉండాలి.అన్నింటా పారదర్శకత కలిగి ఉండాలి. సర్వత్ర అలసత్వం, అవినీతి, జాప్యం నివారించగలగాలి. ప్రతిదీరాజ్యాంగ, చట్ట న్యాయపరిధికి లోబడి ఉండాలి. భవిష్యత్తు పరిణామాల్ని పరిగణనలోకి తీసుకోవాలి. ప్రాంతాల పట్ల వివక్షత ఉండరాదు. ఈ ప్రక్రియలో తీసుకునే నమూనా ప్రజల దీర్ఘకాల వాస్తవ అవసరాలు తీర్చేటట్లు ఉండాలి. పారి శ్రామిక వాడల్లో ఎక్కడ చూసినా దాదాపు సగంపైగా ఎందుకు నష్టాల్లో కునారిల్లుతూ కాయలాపడుతున్నాయో? దివాలా దిశగా పయనిస్తున్నాయో, సంపూర్ణ విశ్లేషణ జరగాలి. వీటిని సరిచేయ డానికి మార్గాలు ఆలోచించాలి. కొత్త వాటిలో ఇవి పునరావృతం కాకుండా తొలినుండి జాగ్రత్తపడాలి. ప్రాథమికంగా మనది వ్యవసాయ రాష్ట్రం.వ్యవసాయ ఉత్పత్తుల ఆధార పరిశ్రమలు పెంపొందించగలిగితే ఉభయ రంగాలకు శ్రేయస్కరం. వ్యవసాయ ఉత్పత్తులే ఈ పరిశ్రమలకు ముడిసరుకు.వాటి లభ్యతపైనే వీటి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపనకు ముందు వ్యవసాయాన్ని పటిష్టం, లాభ దాయకంగా చేయాలి. సహజవనరుల వినియోగంలోనే పారిశ్రామిక పురోగతి ఆధారపడి ఉంటుంది. ముడిపదార్థాలు అందుబాటులో ఉండేప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపిస్తే రవాణా వ్యయం తగ్గించవచ్చు. భారీ ముఖ్య పరిశ్రమలు వికేంద్రీకరించి అనువైన చోట స్థాపించాలి. ప్రపంచీకరణ కారణంగా ప్రతిదానిలో అంతర్జాతీయ పోటీ అనివార్యమైంది. సంపన్న దేశాలన్నీ పారిశ్రామికంగా కూడా అభివృద్ధి సాధించినవి ఉన్నాయి. అక్కడి ప్రభుత్వాలు, పరిశోధన సంస్థలు, పారిశ్రామిక రంగంపరస్పరం సంపూర్ణ సమన్వయంతో ఆయా దేశాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తుంటాయి.ఇది ఇక్కడ మనదేశంలో కూడా పూర్తిగా పాటించాలి. లేకుంటే ఇప్పుడు ఉన్నట్లు అవధులు లేని నిరుద్యోగం ఒకపక్క, పారిశ్రామిక రంగానికి కావలసినటు వంటినైపుణ్యం గల సిబ్బంది కొరత మరోపక్కన ఏకకాలంలో పీడిస్తున్నాయి. ఈ అంతరం రూపుమాపాలంటే ఈ మూడు భాగాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం ఎంతైనా అవసరం. ●

# రవాణా కార్మికుల జీవితాల్లో వెలుగునిండేనా?

**డాక్టర్ ఎం. సురేష్ బాబు**

రవాణా రంగం దేశప్రగతికి అత్యంత ముఖ్యమైనది. రవాణా మౌలిక సదుపాయాలు దేశం పురోగతికి వేగం, సామర్థ్యాన్ని పెంచుతుంది. వస్తువులను రవాణా చేయడం, పంపిణీ చేయడంలో నగరాల్లో నడుస్తున్న స్థానికరవాణా కీలక పాత్ర పోషిస్తుంది. భారతదేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న రంగం రవాణా రంగం. అంతటి ప్రాధాన్యత కలిగిన రవాణా రంగానికి ప్రభుత్వాలు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వ్యవస్థలో రవాణా రంగం అతి కీలకమని గుర్తించి ప్రభుత్వాలు తోడ్పాటునిచ్చినట్లయితే ఈ రంగంపై ఆధారపడిజీవిస్తున్న ప్రజలు ప్రభుత్వానికి రుణపడి ఉంటారు. రవాణా రంగంలోకి రోజురోజుకీ కొత్తసాంకేతిక పరిజ్ఞానం ప్రవేశించడంతోపాటు అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అందువల్ల ఈ మార్పులకు అనుగుణంగా సిబ్బందిని సిద్ధం చేయడం కష్టమవుతోంది. గత రెండు సంవత్సరాలుగా డీజిల్ పెట్రోల్ ధరలు డెబ్బై శాతం పెరగడంతో రవాణారంగానికి గడ్డుకాలం ఏర్పడింది.మరోవైపు వాహనాలపై పోలీసు అధికారులు వేస్తున్న ఫైన్లు, చలాన్లు బాణాలై గుచ్చుకుంటున్నాయి. ఫైనాన్స్ కంపెనీలు పెనాల్టీలు, అధిక వడ్డీల రూపంలో జలగలై రక్తం జుర్రేస్తున్నాయి. ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలు ఆగిన మూడు చక్రాల బతుకు బండిని చూపి వెక్కిరిస్తున్నాయి. వెరసి ఆటో వాలా బతుకు బండి ప్రయాణం అతుకుల గతుకుల్లో అస్తవ్యస్తంగా సాగుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రత్యేక పరిశ్రమలు పెద్దగా లేకపోవడంతో యువకులు, నిరుద్యోగులు ఉపాధి కోసం రాష్ట్రం విడిచి వలస వెళ్లే కన్నా ఉన్న ఊరిలో జీవించడం మేలు అన్న చందంగా చాలా మంది నిరుద్యోగులు ఆటోరంగాన్ని ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో రవాణా రంగం అతిపెద్ద ఉపాధి కేంద్రంగా మారింది. ప్రతి జిల్లాలో సుమారు 50వేల దాకా ఆటోలు ఉన్నాయి. వీటి మీద ఆధారపడి సుమారు 50వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధి చూపకపోయినా ఆటో నడపడం ద్వారా వచ్చే కాస్తంత ఆదాయంతో బతుకుబండిని లాగుతున్నారు. కరోనా తగ్గుముఖం పట్టి ఇప్పుడిప్పుడే డ్రైవర్లు కోలుకుంటుండగా పోలీసు, ఆర్‌టిఏ అధికారులు చలాన్ల పేరుతో అస్త్రాలను ఎక్కుపెడుతున్నారు. అసలే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు డ్రైవర్ల నడ్డి విరుస్తుండగా మరోవైపు అధికారుల వేధింపులు మూలిగే నక్కపై తాటికాయపడ్డట్టు పరిస్థితి తయారయింది.కొత్తగా ప్రవేశపెట్టిన వాహనాల చట్టాలను అనుసరించి జరిమానాల ఛార్జీలు రూ.5వేల నుంచి రూ.10 వేలకు మించి ఉండడంతో నెలంతా సంపాదించిన సొమ్ము ఫైన్లకే చెల్లించాల్సి వస్తోంది.దీనిపై ఫైనాన్స్ కింద వాహనాన్ని తెచ్చుకుని నిర్వహించే డ్రైవర్ల పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది. వచ్చినదంతా చలాన్లకే చెల్లించాల్సి రావడంతో నెలనెలా ఫైనాన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన కంతులు



పెండింగ్ పడుతున్నాయి. ఏ ఒక్క నెలకంతు గడువు కాలంలో చెల్లించకపోయినా రూ.వందలు, వేలు పెనాల్టీ పేరుతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. లేదంటే బండిని సీజ్ చేసి గోడౌనుకు తరలిస్తున్నారు. దాదాపు 70 శాతం మంది డ్రైవర్లు ఫైనాన్స్ కంపెనీలో లోన్లు తీసుకుని నడుపుతున్నారు. జిల్లాలో పదుల సంఖ్యలో అక్కడక్కడా జీవనం సాగించలేక అప్పుల బాధతో బలవన్మరణాలకు పూనుకున్న ఘటనలూ తారసపడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం డ్రైవర్ల ఆర్థిక పరిస్థితులు కుదుటపడే వరకు వారిపట్ల అధికారులు వేధింపులు,ఫైనాన్షియర్ల వేధింపులు లేకుండా అండగా నిలిచి ఆదుకోవాలని డ్రైవర్లు కోరుతున్నారు. దేశీయ, రవాణా అనేది దేశ ఆర్థిక వృద్ధికి కీలకం. రవాణా సమస్యలు, మౌలిక సదుపాయాల జాప్యాలు దేశం పురోగతిని ప్రభావితం చేస్తాయి. భారతదేశానికి చాలా వేగవంతమైన, సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు అవసరం.ప్రభుత్వాలు పర్యావరణ అనుకూలమైన అధికవేగం, సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు చేపడితే అప్పుడే దేశం వేగవంతమైన వృద్ధికి దారితీస్తుంది. లారీ యజమానులు, డ్రైవర్లు, లోడ్‌మెన్ సరుకులను రవాణా చేయడంలో విశేషమైన సేవఅందిస్తున్నారు. వారికి ప్రభుత్వం మౌలిక,కనీససౌకర్యాలు కల్పించాలి. భద్రతా చర్యలపై డ్రైవర్లకు అవగాహన కల్పించాల్సిన గురుతర బాధ్యత లారీయజమానులు, ప్రభుత్వంపైఉంది. డ్రైవర్లకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే ప్రమాదాలు తక్కువగా జరిగే అవకాశాలు ఉంటాయి. అధికశాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల కారణంగానే జరుగుతున్నా యి. ప్రతిఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహనఉంటే ప్రమాదాలను నివారించవచ్చునని నిపుణులు చెబుతున్నారు. రోడ్డు భద్రతపై ప్రజలందరికీ అవగాహన కల్పించేలా ప్రతియేటా వారోత్సవాల పేరుతోప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్డు భద్రతప్రతి ఒక్కరిబాధ్యత అనే నినాదం మాటలకే పరిమితమవుతోంది. రయ్‌రయ్ మంటూ వేగంగా దూసుకెళుతుండడంవల్లే రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలను పాటించాల్సిన బాధ్యత వాహనదారులపై ఉంది. నిబంధనలను పాటించడంలేదనే విషయం ఇటీవల జరిగిన ప్రమాదాలుపరిశీలిస్తే తెలుస్తోంది. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం మానవ తప్పిదం అయితే, రోడ్లు, ఫ్లైఓవర్లను ఇంజినీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించకపోవ డం ఆయా ప్రభుత్వ శాఖలది తప్పు. ఎవరో చేస్తున్నతప్పును మరొకరు బలవుతున్న పరిస్థితులు రోడ్డు ప్రమాదాల వల్ల స్పష్టంగా తెలుస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప తర్వాత మళ్లీ ఆ విషయానికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు. డ్రైవర్ల సంక్షేమం కొరకు నిధిని ఏర్పాటు చేయాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన డ్రైవర్,క్లినర్ కుటుంబాలకు సత్వరమే పింఛనువచ్చేట్లు చట్టం తేవాలి. ఆర్టీఏ కార్యాలయాల ఆధ్వర్యంలో వాహనదారులు రోడ్డుపైకి వెళ్లి నప్పుడు ఏ నిబంధనలు పాటించాలనే అంశంపై కరపత్రాలు, ప్రచార సాధనాల ద్వారా చెప్పించాలి. వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఏ రోడ్డుపై ఎలా వెళ్లాలి? కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి నిబంధనలు అమలు చేస్తున్నాయనే అంశాలను తెలియ చేసి ప్రమాదాలకు దూరంగా ఉండేట్లు చూడాలి. ●

# ప్రజావాక్కు

## పేపర్ లీకేజీలకు ఎవరు బాధ్యులు?

రాత్రింబవళ్లు పుస్తకాలతో కుస్తీపట్టి గంపెడాశతో టిపిపిఎస్‌సి పరీక్షలు రాసిన లక్షలాది మంది అభ్యర్థుల భవితవ్యం తాజా లీకేజీఇప్పుడు నడిసంద్రంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విభాగాల్లోని అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షను సైతం పబ్లిక్ సర్వీస్ కమిషన్ రద్దు చేయటమనేది ఆయా అభ్యర్థులకు తీరని వేదనను మిగిల్చింది. ఈ క్రమంలో ఉద్యోగపోటీ పరీక్షల నిర్వహణఎంత లోపభూయిష్టంగాఉందనే విషయంవిదితమవుతున్నది. ఇంతకు ముందు 2016లో ఎంసెట్‌ప్రశ్నాపత్రం లీకేజీ, 2019లో ఇంటర్ పరీక్షా ఫలితాల్లో అవకతవకలు, ఫలితంగా 29 మంది విద్యార్థుల ఆత్మహత్యలు సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. అయినా అలాంటి అనుభవాల నుంచి ప్రభుత్వాలు గుణపాఠాలు నేర్వక పోవటం అత్యంత శోచనీయం. సరళీకృత ఆర్థిక విధానాల అమలునేపథ్యంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల లాభాపేక్ష వల్ల ఎల్‌కేజి నుంచి ఇంటర్,బిటెక్, ఎమ్‌టెక్ దాకా మార్కులు, ర్యాంకులు, డబ్బులు చుట్టే విద్యావిధానం నడవడం ఈ దుస్థితికి ప్రధాన కారణం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ లోపభూయిష్ట నిర్వాకంపైనా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చెలరేగుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మీరు 1వ తేదీనే తీసుకోవాలా?

**జీతాలు** ఇస్తున్నామా లేదా అన్నదే ముఖ్యమంటూ సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ సెలవిచ్చారు. ఉద్యోగుల జీతాలు ప్రజలు కట్టిన పన్నుల నుంచి ఇస్తున్నారు. కానీ మంత్రుల సొంత డబ్బు కాదు. మంత్రులు మాత్రం ఠంచన్‌గా ప్రతినెలా ఒకటో తేదీన తీసుకుంటూ ఇలా బాధ్యతారాహితంగా మాట్లాడడం సబబు కాదు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, డిఏ బకాయిల మాటేమిటి? ఉద్యోగులు ప్రభుత్వంలో భాగం అంటారు. వారివేతనాలు ఇవ్వడం కూడా మంత్రుల దయమీద ఆధారపడినట్లు మాట్లాడతారు. ఇదే విషయం గవర్నర్ గారికి విన్నవిస్తే తప్పా? ఇదెక్కడి న్యాయం?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఉన్న మాటంటే ఉలుకెందుకు?

**దేశ** సమస్యల గురించి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. సభలోపల, వెలుపల గట్టిగా మాట్లాడే వారిని దేశద్రోహులు, ఉగ్రవాదులు అంటున్నారు. అధికారం కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. చట్టాలను అతిక్రమిస్తున్నారు. గవర్నర్లను తమ చెప్పు చేతల్లో ఉంచుకొని ప్రతిపక్ష ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారు. ప్రజాస్వామ్యం ఉన్న దేశంలో ఇలా ఎప్పటికీ జరగదు.

-మిథునం, హైదరాబాద్

## పర్యటనలో పారదర్శకత ఏది?

**ముఖ్యమంత్రి** శాసనసభ సమావేశాలు జరుగుతుండగానే ఆకస్మాత్తుగా ప్రధానమంత్రిని కలవడానికి ఢిల్లీ వెళ్లారు. అధికారిక కార్యక్రమమైనా పర్యటనవివరాలు గోప్యం. తమది పారదర్శక పాలన అంటున్న ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనల్లో పారదర్శకత ఉండకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ విషయంపై సామాజిక మాధ్యమాల్లో, పత్రికల్లో వివిధ కథనాలు వస్తున్నాయి. యువత అయితే ప్రత్యేక హోదా గురించే వెళ్లారన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. మహిళలు దిశబిల్లు ఆమోదం గురించి వెళ్లినట్లు భావిస్తున్నారు. రైతులు పోలవరం ప్రాజెక్ట నిధుల విడుదల కోసమేవెళ్లారన్నభావనలో ఉన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్యమంత్రి గారి పర్యటన వివరాలు పత్రికల వారికి తెలియపరిస్తే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి.

-జి. భారతీదేవి, ఏలూరుజిల్లా

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటాలు!

**ఉద్యోగ** నోటిఫికేషన్లు పడ్డాయన్న ఆనందం ఆవిరైపోయింది. బోర్డులవైఫల్యాల వల్ల లక్షలాదిమంది నిరుద్యోగుల ఆశయాలు, ఆశలు కృష్ణా, గోదావరి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. సగటు నిరుద్యోగికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ముందుకు వెళ్లాలా వద్దా అనేది సందేహంగా ఉంది. అందరూ ఆత్మ సంఘర్షణలో పడ్డారు. ఈ లీకేజీ వ్యవహారం ఎన్ని కుటుంబాల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందో అర్థంకావడం లేదు. సంవత్సరాల కొద్ది పడిగాపులు, పగలు,రాత్రి అని తేడాలేని అలుపెరుగని పోరాటాలు లీకేజీల సునామీలో కొట్టుకుపోయాయి. నోటిఫికేషన్లు పడ్డాయని ఇదొక సముద్రమని తెలిసి కూడా ఈదుతున్నాం. నడిసంద్రాన నట్టేట ముంచకండి. లీకేజీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించండి. ఇక మీద ఎవ్వరికి ఇలా చేయాలనే ఆలోచన రాకుండా శిక్షించండి.

-శ్రీకాంత్ , హైదరాబాద్

## రైతులను ఆదుకోవాలి

**అకాల** వర్షాలవల్ల పంట నష్టపోయిన రైతులనుప్రభుత్వం ఆదుకోవాలి. తుఫాను కారణంగా మిర్చి,పత్తి,మామిడి,తదితర పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి రైతులకు ప్రభుత్వాలు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో అనేక మంది రైతుల పంట పెట్టుబడులు నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అధికారం కోసం ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెబుతూ రైతులను మోసం చేస్తున్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com




## ఉపమాక శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన



నక్కపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదైవం ఉపమాక శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు ఈ ఏడాది భక్తులనుంచి విశేష స్పందన లభించింది. ఈనెల 3వ తేదీన ప్రారంభమయిన స్వామివారి కళ్యాణోత్సవాలు 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీదేవి, భూదేవి సహిత శ్రీవేంకటేశ్వరస్వామివారి అశ్వ, గరుడ, చిన్న వాహన సేవలతో ఉపమాక మాడవీధులుపులకరించాయి. స్వామివారి కళ్యాణమహోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించారు. రథోత్సవం, ఎదురు సన్నాహమహోత్సవం తోటోత్సవం, కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. రాజయ్యపేట సముద్ర తీరంలో స్వామివారి చక్రవారీ స్నానం కార్యక్రమాలు భక్తులువిశేషంగా హాజరయ్యారు. గోవింద నామస్మరణలతో మిగతా 7లో



# క్రికెట్ అభిమానులను నిరాశపరిచిన టీమిండియా

- వర్షాన్ని కూడా లెక్కచేయని ఫ్యాన్స్ - పూర్తిగా మారిపోయిన వాతావరణం

11లో















## దేశంలో వాతావరణ పరిశోధనలు పెద్దఎత్తున ప్రోత్సహించాలి

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

దేశంలో వాతావరణ పరిశోధనలు పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా ఆదివారం ఈ అంశంపై అనేక వివరాలు వెల్లడించారు. భారతదేశంలో వాతావరణం తరచూ మారుతున్నాయని తుఫానులు, అకాల వర్షాలు సర్వసాధారణంగా మారాయని అన్నారు. సమయానికి పొందడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంతోపాటు జీవనోపాధిని రక్షించుకోవచ్చని అన్నారు. వ్యవసాయం, నీటిపారుదల , షిప్పింగ్, ఏవియేషన్ ఆఫ్‌షోర్ చమురు అన్వేషణ వంటి కార్యకలాపాలు వాతావరణం ద్వారా ప్రభావితమవుతాయని చెప్పారు. ఆయా కార్యక్రమాలు ఉత్తమ రీతిలో నిర్వహించేందుకు వర్తమాన వాతావరణ పరిస్థితి, వాతావరణ సూచనలు ఎంతో ప్రాముఖ్యమైనవని అన్నారు. దేశంలో పలు ప్రాంతాల్లో వడగాలుల ప్రభావం ఉంటుందన్న వాతావరణ అంచనాలు ప్రజల సాధారణ జీవితంపై ప్రభావం చూపిస్తుందని విజయసాయిరెడ్డి అన్నారు. అలాగే ఈ ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఉత్పత్తి తగ్గడం పంట నష్టం సంభవిస్తాయని అన్నారు. వడగాలుల వ్యతిరేక ప్రభావం రైతులపై పడకుండా తగుచర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌ను కోరుతున్నానని ట్విట్టర్ లో పేర్కొన్నారు.

ఇమిగ్రేషన్ ట్రావెల్ సర్వీసుల నిబంధనలు కఠినతరం చేయాలి:

ఇమిగ్రేషన్ ట్రావెల్ సర్వీసులకు సంబంధించి మిగతా 7లో

## కెవిఆర్ ఎస్టేట్స్ సొంత నూతన బిల్డింగ్ ఆవిష్కరణలో కాయల బ్రదర్స్

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త



కెవిఆర్ ఎస్టేట్స్ తన సొంత నూతన బిల్డింగ్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వ్యాపార అభివృద్ధి నిమిత్తం నూతన బిల్డింగ్ గృహ ప్రవేశం జరిగింది. గత కొద్ది సంవత్సరాలుగా అద్దెకు ఉన్న కెవిఆర్ ఏస్టేట్స్ నూతన వ్యాపార అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయడం చాలా ఆనందనీయం అని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాయల సూరారెడ్డి, మిత్రులు, శ్రేయోభిలాషులు, కెవిఆర్ కుటుంబ సభ్యులు, కెవిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## టిడిపి అధినేతను కలిసిన అనిత



12లో

## నిబంధనలకు తిలోదకాలు

- అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు





8లో

## నేడు నూకాలమ్మ జాతర - ఘనంగా ఏర్పాట్లు

- తరలివస్తున్న భక్తులు - విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న వేంపాడు

నక్కపల్లి, మార్చి 19.ప్రభాతవార్త

125 ఏళ్ళ చరిత్ర కలిగిన మండలంలోని వేంపాడు నూకాలమ్మ జాతర సోమవారం నిర్వహించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. వేంపాడు నూకాలమ్మకు ఘనచరిత్ర ఉంది. ఈ జాతర మోటార్ వాహనదారులు ఇలవేల్పుగా భావించే ఈ జాతరను కొత్త అమావాస్య రోజుల్లో ఉగాదికి ముందు రోజు నిర్వహిస్తారు. ఈ జాతరకు వేంపాడు గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నవారంతా దేశంలో నలుమూలలా స్థిరపడిన వారు ఈ పండుగ నాటికి మిగతా 6లో







## ఆదివారం డాల్ఫిన్‌నోస్ కాలనీని సందర్శించిన రైల్వే డిఆర్ఎం సత్పతి

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన జివిఎంసి కమిషనర్



12లో

## దేవరాపల్లిలో అనుమానాస్పద స్థితిలో యువకుని మృతి



8లో



రాజ్యసభ మాజీ సభ్యుడు పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సమక్షంలో ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్కర్‌ను పార్లమెంట్ భవనంలో కలిసి తన రచనలను బహూకరించారు. ఉపరాష్ట్రపతి యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్‌ను అడిగి ఆంధ్రవిశ్వవిద్యాలయం విశేషాలను అడిగి తెలుసుకున్నారు.
(విశాఖపట్నం-ప్రభాతవార్త)

## పిచ్చుకే కదాని నిర్లక్ష్యం చేయకండి

పర్యావర్ణ సమతుల్యతకు పిచ్చుకల ఆవశ్యకతను గుర్తించండి

- నేడు అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం



8లో

## తెదేపా సంబరాలు

గోపాలపట్నం, మార్చి 18, ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని గుర్తు చేసుకుంటూ ఆదివారం స్థానిక పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ చేపట్టి సంబరాలు చేసుకున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ఆదేశాల మేరకు గోపాలపట్నం నుంచి ఎన్ఎడి కొత్తరోడ్డు వరకు చేపట్టిన ర్యాలీలో పలువురు వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయోత్సవ నినాదాలు చేసారు. ర్యాలీలో పాల్గొన్నవారిలో పెంటకోట అజయ్‌బాబు, బొడ్డేటి విజయ్, తులసీరామ్, మూర్తి పట్నాయక్, కొల్లి అప్పారావు తదితరులు వున్నారు. ర్యాలీకి పలువురు తెలుగుదేశం కార్పొరేటర్లు డుమ్మా కొట్టడం స్థానికంగా చర్చనీయాంశమయ్యింది.

## ఆర్ఆర్ఆర్ ఆస్కార్‌పై అభినందన




గోపాలపట్నం, మార్చి 18, ప్రభాతవార్త

తెలుగు చలన చిత్రం ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ దక్కడంపై స్థానిక గోపాలపట్నం కళీసేవ పీఠం సభ్యులు కార్యక్రమం నిర్వహించి అభినందనలు తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఠ వ్యవస్థాపక అధ్యక్షుడు నందవరపు సోములు మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ చిత్రం తెలుగు భాషను విశ్వవ్యాపితం చేసిందన్నారు. గోల్డెన్ గ్లోబల్ అవార్డుతో పాటు నాటు నాటు పాటకు బెస్ట్ లోకల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్ అందుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. చరిత్రలో ఇది ఒక మైలు రాయిగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గొరకల రామదాసు, మాజీ అధ్యక్షుడు చందు సుబ్బారావు, ఉపాధ్యక్షుడు జి.అప్పారావు, ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## జివో నెంబర్ 3కి చట్ట బద్దత కల్పించాలి

### నూతన జిల్లా కౌన్సిల్ డిమాండ్

చింతూరు మార్చి 19 ప్రభాతవార్త



జివో నెంబర్ 3 కి చట్ట బద్దత కల్పించాలని నూతన జిల్లా కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఆదివారం నాగటి నారయణ నగర్‌లో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వై.విల్సన్ అధ్యక్షత వహించారు. యుటియఫ్ నూతన కౌన్సిల్ రాష్ట్ర కోశాధికారి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైనాడు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యను నిర్లక్ష్యం చేసిందని, వలస, వెనుకబడిన ప్రాంతాల్లో పాఠశాలకు వచ్చే విద్యార్దులను చదువులకు దూరం చేసేలా ప్రాధమిక పాఠశాలను నిర్వీర్యం చేశారని, 100 శాతం పదోన్నతులు ఇవ్వలంటె జివో నెబరు 3కు చట్ట బద్దత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు తక్షణం చెల్లించాలని, యాప్‌ల భారాన్ని తగ్గించాలని, వేసవిలో ఉపాధ్యాయులకు బదిలీలు జరపాలని, పిఇటి పండిట్ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు పి.వెంకట్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఐ.వి., తెలంగాణా రాష్ట్ర టియస్‌యు టియఫ్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు ఇర్పా అనసూర్య తదితరులు హాజరైనారు.



నూతన కమిటి ఎన్నిక: నూతన జిల్లా కమిటిని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిల అధికారిగా రాష్ట్ర కోశాధికారి పి.గోపి మూర్తి వ్యవహరించారు. ఈ కౌన్సిల్‌కు 19శాఖల నుండి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు. నూతన యూటియఫ్ జిల్లా కమిటి గౌరవ అధ్యక్షులుగా టి.చిట్టిబాబు ,అధ్యక్షులుగా వై.విల్సన్‌బాబు, సహాధ్యక్షులుగా సిహెచ్ నాగేశ్వరరావు, యం.కవిత, ప్రధాన కార్యదర్శిగా వి.మహేశ్వరీ, కోశాధికారిగా కె.కృష్ణ, కార్యదర్శులుగా పి.కృష్ణయ్య, ఆదిరెడ్డి, రఘునాద్ తదితరులను ఎన్నుకున్నారు.

యుటియఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ: చింతూరు డివిజన్ కేంద్రంలో ఆదివారం యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కౌన్సిల్ నూతన కమిటి ఎన్నికను పుర్కరించుకోని భారీ ర్యాలీ నిర్వహించి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు.

## రాజవొమ్మంగిలో తాటాకు ఇల్లు దగ్ధం

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గ్రామశివారున ఆదివారం మధ్యాహ్నం యం.కె.రైసుమిల్లు సమీపంలో ఆవాల ఎర్రగుర్రయ్యకు చెందిన తాటాకు యిల్లు ఆకస్మిక అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని విఆర్వో భారతి తెలిపారు. ఎడతెరుపులేకుండా కురుస్తున్న వర్షాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అని స్థానికులు అంటున్నారు. నగదు, భూమి రికార్డులు, బట్టలు సర్వం కాలిపోయాయని రూ.1.50 లక్షలు ఆస్తినష్టం జరిగిందని విఆర్వో అన్నారు. ముగ్గురు పిల్లలతో జీవిస్తున్న ఎర్రగుర్రయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## 9 గ్రామాల్లో సమగ్ర భూసర్వే పూర్తి

### మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో తొమ్మిది గ్రామాల్లో సమగ్ర భూసర్వే పూర్తి అయ్యిందని మండల తహశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచారి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెదగరువు..191.32 ఎకరాలు, వెలుకుంపాలెం..79.86 ఎకరాలు, సుబ్బంపాడు గ్రామం.314.36 ఎకరాలు, జీలుగులపాడు. 63.56 ఎకరాలు, వయ్యాడ గ్రామం 216.96 ఎకరాలు, కిమ్మలగడ్డలో 530.33 ఎకరాలు, బోనంగిపాలెం గ్రామంలో 375.92 ఎకరాలు, మర్రిపాలెంలో 278.69 ఎకరాలు,డి.మల్లవరంలో 53.0 ఎకరాలు సర్వే పూర్తి అయ్యిందన్నారు. మొదట్లో నార్త్ స్టార్ ఏజెన్సీ వారు సర్వే, ఇప్పుడు నవీన్ ఏజెన్సీ వారితో బాటు తమ సర్వేయర్లు, సచివాలయ సర్వేయర్లు సర్వేలో ఉంటున్నారన్నారు. సర్వే చేసిన భూములకు ఎల్.పి.యంలు ఇవ్వడం జరుగుతుందన్నారు.పెదగరువు. 11, వెలుకుంపాలెం..81, సుబ్బంపాడు..239, జీలుగులపాడు..15, వయ్యాడ..84, కిమ్మలగడ్డ ..427 ఎల్‌పియంలు నమోదు చేయడం జరిగిందన్నారు. బోనంగిపాలెం, మర్రిపాలెం, డి.మల్లవరం గ్రామాలకు ఎల్పియంలు ఇవ్వాల్సున్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు, రీసర్వేయరు జి.టి.త్రిమూర్తులు, మండల సర్వేయరు సురేష్‌రెడ్డి, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాలో పిడుగుపాటుకు మండలవాసి మృతి

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త



శనివారం కురిసిన భారీ వర్షంతో బాటు పిడుగుపాటుకు అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఎల్లవరం గ్రామంలో గొర్రెలను మేపుతున్న అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వట్టిగెడ్డ గ్రామానికి చెందిన పల్లి సతీష్ అనే యువకుడు చనిపోయాడు. మృతదేహాన్ని వట్టిగెడ్డ తీసుకుని వచ్చారు. అంత్యక్రియలు వట్టిగెడ్డలో ఆదివారం జరిగాయి. వట్టిగెడ్డ గ్రామానికి చెందిన పల్లి నూకరాజు, సత్యవతి దంపతులకు సతీష్ రెండో సంతానం. గొర్రెలను మేపుకుంటూ అమ్మమ్మ ఊరైన ఎల్లవరం వెళ్ళగా అక్కడ జరిగిన ఘటన చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. సతీష్ కుటుంబాన్ని సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి అపుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ, పెద్ద పల్లి గబ్బాలు పరామర్శించి సంతాపం తెలిపారు.

## నేడు నూకాలమ్మ జాతర - ఘనంగా ఏర్పాట్లు

### - తరలివస్తున్న భక్తులు - విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న వేంపాడు

5వ పేజీ తరువాయి



ఇక్కడకు చేరుకుంటారు. ఈ గ్రామానికి ఇదే పెద్దపండుగ. సోమవారం తెల్లవారుఝాము నుంచే వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించు కుంటారు. ఆలయ కమిటీ, ధర్మకర్త, మోటారు వాహనదారుల సంఘం కోవిడ్ నిబంధనలను పాటిస్తూ, భక్తులకు అమ్మవారిని దర్శించుకునే భాగ్యం కల్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులకు ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది అమ్మవారిని ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా జాతీయ రహదారి వద్ద కన్నుల వైభవంగా నిర్మించిన ముఖద్వారం భక్తులను ఆకట్టుకుంటుంది. ఇదేకాకుండా అమ్మవారి ఆలయం వద్ద అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. దేశ నలుమూలల నుంచి ఇప్పటికే వందలాదిమంది ఈ జాతరలో పాలొ ్గనేందుకు భక్తులు, గ్రామస్థులు కుటుంబాలుతో సైతం పండుగకు చేరుకున్నారు. ప్రతీ ఒక్క భక్తుడు వ్యక్తిగత దూరం పాటించి సహకరించాలని ధర్మకర్త, ఆలయ కమిటీ గ్రామపెద్దలు సూచించారు. జాతర సందర ్భంగా భారీ విద్యుత్ అలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సి.ఐ నారాయణరావు ఆధ్వర్యంలో ఎస్ఐ శిరీష బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కమనీయం అప్పన్న కల్యాణం

సింహాచలం, ప్రభాతవార్త



శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్ల ం, మాంగళ్య ధారణ, తలంబ్రాలు ప్రక్రియను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం. మంగళశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వాచనం, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా అన్నమాచార్యులు 520 వర్ధంతి



అనకాపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

పద కవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు 520 వర్ధంతి సంర్భంగా ఆదివారం శ్రీసత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కొండ దగ్గర మెట్లోత్సవం 2023 జరిగింది. సప్తగిరి సంకీర్తన గోష్టి గానం కోలాటం చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో అన్నమయ్య వర్ధంతి సందర్భంగా మొట్టమొదటి మెట్లోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి డాక్టర్ విష్ణుమూర్తి, ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. అతిధులుగా బొలిశెట్టి శ్రీనివాసరావు, సకలా గోవిందరావు, గాజువాక లలిత, మల్కాపురం గుణవతి, అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని ఆర్గనైజింగ్‌కమిటీ సభ్యులు కాండ్రేగుల అరుణ, కూసుమంచి పద్మావతి బి కుమారి, తిమ్మాపాత్రుని లక్ష్మి, సావిత్రి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి ఏయూ విద్యార్థులు

ఏయూ, మార్చి 19, ప్రభాతవార్త




జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న జాతీయ సమైఖ్యత శిబిరానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు తరలి వెళ్లారు. డాక్టర్ వి ఎస్ కృష్ణా కళాశాలకు అధ్యాపకులు డాక్టర్ పి ఉమా మహేశ్వరరావు ప్రోగ్రాం అధికారిగా ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఒడిస్సా రాష్ట్రం పూలీలో ఈనెల 25వ తేదీ వరకు నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరంలో ఏయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వీరిని ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆచార్య ఎస్. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్‌జాప్) సీనియర్ జర్నలిస్టు సుంకరి సూర్యంను ఘనంగా సన్మానిస్తున్న అతిధులు, జర్నలిస్టులు (విశాఖపట్నం ప్రభాతవార్త)

## పట్టభద్రుల విజయం, కార్యకర్తలకు నూతనోత్సాహం

### 2024లో గెలుపేలక్ష్యం -టిడిపి నేతలు అనిశెట్టి చిరంజీవి, కురుజుశ్రీను

కొయ్యూరు, మార్చి19, ప్రభాతవార్త



రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిసాధించిన అనూహ్యవిజయం కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపిందని, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిగెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిడిపినేతలు అనిశెట్టిచిరంజీవి, కురుజుశ్రీనుబాబు అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపిపాలనపై ప్రజలకున్న వ్యతిరేకత ఈ ఎమ్మెల్సీ ఎన్నికలతో బయటపడిందన్నారు. వైసిపి అధికారంలోనికి వచ్చిననాటి నుండి కక్షసాధింపుచర్యలు, కూల్చివేతలు, తీసివేతలుతప్పా అభివృద్ధిలేదన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో ఎక్కడ అభివృద్ధి అక్కడ కుటుంబడిందన్నారు. మండలంలో ఇప్పటికి నాలుగేళ్లనుండి ఒక్క సచివాలయాల నిర్మాణాలుతప్పా ప్రజలకు ఉపయోగపడే ఏఒక్క అభివృద్ధికట్టడమూ జరగలేదన్నారు. కేవలం నూటికి పదిమందికి అకౌంట్లలో సొమ్ము జమచేసేస్తే అది సంక్షేమంకాదని, ఆ పదిమందికోసం నూటికి తొండైమందిపై ఛార్జీలు, ధరలు, పన్నులరూపంలో భారంమోపడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రస్తుతం వంటగ్యాస్, మంచినూనె ధరలు ఆకాశాన్నంటాయన్నారు. వైసిపిప్రభుత్వంపై అన్ని వర్గాలప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, దీనికి ప్రజల్లోనికి మరింత తీసుకెళ్లాల్సిన బాధ్యత టిడిపికార్యకర్తలు,నేతలపై ఉందన్నారు.

## ఎంపి మాధవి కృషి.. నేనుసైతం శివప్రసాద్ చొరవ

### ఎర్రగొండమ్మ ఆలయం వద్ద తాగునీటి సౌకర్యం

కొయ్యూరు, మార్చి19, ప్రభాతవార్త



అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవి ప్రత్యేకకృషి, ఆమె భర్త నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శివప్రసాద్ చొరవతో మండలంలోని నడింపాలెం శ్రీశ్రీశ్రీ ఎర్రగొండమ్మ ఆలయంవద్ద తాగునీటిసౌకర్యం కలిగింది. ఈమేరకు నేనుసైతం శివప్రసాద్ శనివారం స్వయంగా దగ్గరుండి ఆలయంవద్ద మంచినీటిబోరును తవ్వించారు. చుట్టుపక్కల నాలుగు పంచాయితీల్లోని సుమారు 30 గ్రామాల ప్రజలకు ఇలవేల్పుగా ఉన్న ఎర్రగొండమ్మ ఆలయవద్ద తాగునీటిసౌకర్యం కలగాలన్నది ఈ గ్రామాల ప్రజల చిరకాలకల. వీరి కల ఇన్నాళ్లకు ఎంపిమాధవి, నేనుసైతం శివప్రసాద్ రూపంలో నెరవేరినందుకు ఈ ప్రాంతప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సిపిఐ నాయకులు అర్జున్‌రావు గృహనిర్బంధం

పాయకరావుపేట రూరల్, మార్చి 19 ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం విడుదలచేసిన బ్రిటీష్‌కాలంనాటి జీవో నెంబర్ 1 రద్దుచేయాలని డిమాండ్‌చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో 20వతేదీ సోమవారం ఛలో అమరావతిని భగ్నం చేసేందుకు ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న కుట్రలను ప్రజలు వ్యతిరేకించి జీవో నెంబర్ 1 రద్దుకు పోరాటాలకు సిద్ధంకావాలని సిపిఐ పాయకరావుపేట మండలకార్యదర్శి వెలుగుల అర్జున్‌రావు పిలుపుఇచ్చారు. సోమవారం చలోఅమరావతి కార్యక్రమానికి వెళ్ళకుండా అర్జున్‌రావును పోలీసులు ఆదివారం గృహనిర్బంధం చేసారు. ఈ సంధర్భంగా అర్జున్‌రావు తెలియచేస్తూ రాష్ట్రప్రభుత్వం భారీగా పెంచిన డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, విద్యుత్‌చార్జీలు, చెత్తపన్ను, ఇంటిపన్నులకు వ్యతిరేకంగా వామపక్షపార్టీలు జరిపే పోరాటాలను అణచివేయడానికి తీసుకువచ్చిన బ్రిటీష్‌కాలం నాటి జీవో నెంబర్1 రద్దుచేయాలని లేని పక్షంలో ప్రభుత్వానికి గుణపాఠం ప్రజలు చెపుతారని హెచ్చరించారు. ప్రస్తుతం జరిగిన గ్యాడ్యుయేట్ ఎన్నికలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన తీర్పును గమనిస్తే రాష్ట్రంలో 2024లో జరగనున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పుచెప్తారని హెచ్చరించారు. అడ్డగోలుగా తెచ్చిన జీవోనెంబర్ 1 రద్దుచేయాలని, పెంచిన ధరలను తగ్గించి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. లేనిపక్షంలోప్రభుత్వానికి పతనం తప్పదని వెలుగుల అర్జున్‌రావు హెచ్చరించారు.

## ర్యాష్ డ్రైవింగ్ యువకులకు పోలీసుల కౌన్సెలింగ్



పాయకరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త

రాష్‌డ్రైవింగ్ చేసే యువత పోలీసుల కంటపడితే వారిని స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారు. గతకొంతకాలంగా ఈ ప్రక్రియ జరుగుతున్నప్పటికీ కొంతమంది మత్తుమైకంలో బండినడుపుతున్న వారు రాష్‌డ్రైవింగ్ ఎక్కడా ఆపడంలేదు. మెయిన్‌రోడ్‌మీద ఉదయం 8 నుంచి రాత్రి 9 గంటల సమయం వరకూ జనసంచారం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్‌డ్రైవింగ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పోలీసులు ఆసమయంలో మెయిన్‌రోడ్ మీద ఉంటే ట్రాఫిక్ సమస్యతో పాటు యువత రాష్ డ్రైవింగ్ సమస్య కూడా పరిష్కారం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాష్‌డ్రైవింగ్ చేస్తున్న ముగ్గురు యువకుల్ని ఆదివారం పోలీసులు పట్టుకోవడంతో వీరికి ఎస్ఐ జోగారావు కౌన్సిలింగ్ నిర్వహించారు.

## అభివృద్ధికి బడ్జెట్‌లో ఎటువంటి నిధులు కేటాయించలేదు

### డిబిపి జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్

పాయకరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త



మౌళికసదుపాయాల కల్పనకు రహదారుల అభివృద్ధికి బడ్జెట్‌లో ఎటువంటి నిదులు కేటాయింపు జరగలేదని దళితబహుజనపార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలియచేసారు. ఆదివారం ఈ సంధర్భంగా కృష్ణస్వరూప్ తెలియచేస్తూ 2023-24 వార్షిక బడ్జెట్ రూ2,79,279 పద్దు అంతా పాతచింతకాయపచ్చడేనని ఆరోపించారు. బడ్జెట్‌లో ఉద్యోగ ఉపాధికల్పన లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిదులకోత విధించడం జరిగిందన్నారు. వ్యవసాయనీటిప్రాజెక్టు, పారిశ్రామికప్రాజెక్టుకుగాని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు ప్రకటన లేదన్నారు. ప్రభుత్వవిద్య, వైద్య, ఆరోగ్యరంగాలపై వైఎస్సాఆర్‌సిపి సర్కార్ నిర్లక్ష్యం వహించిందన్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా రాష్ట్రప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు తీర్చడానికే రూ 47.084 కోట్లు కేటాయించారని, ఇది ఆర్థికసంక్షోభానికి నిదర్శనమని కృష్ణస్వరూప్ ఆందోళన వ్యక్తంచేసారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వివిధపథకాలకు నిదులు కేటాయించకుండా వాటిని రద్దు, నవరత్నాల జపమే జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిందని కృష్ణస్వరూప్ విమర్శించారు. దళితుల సబ్‌ప్లాన్ నిదులు దారిమళ్ళింపు చేసే చర్యలు రాష్ట్రప్రభుత్వం మానుకోవాలని డిమాండ్‌చేసారు. ఈ నిదుల కేటాయింపు ఖర్చులు అంశంపై రాష్ట్రప్రభుత్వం ఒకశ్వేతపత్రాన్ని విడుదలచేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాల కేంద్ర పథకాల అమలుకోసం విడుదల చేస్తున్న నిదుల ఖర్చులు అసెంబ్లీలో ప్రకటించాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని డిమాండ్‌చేస్తున్నట్లు కృష్ణస్వరూప్ ఈ సంధర్భంగా తెలియచేసారు.

## మద్యం గంజాయి డ్రగ్స్ మత్తులో యువత ర్యాష్ డ్రైవింగ్



పాయకరావుపేట, మార్చి 19 ప్రభాతవార్త

ఒకపక్క మద్యం మరొకపక్క గంజాయి డ్రగ్సు మత్తులో యువత విర్రవీగిపోతున్నారు. ఈ మత్తులో యువత రాష్‌గా టూవీలర్‌పై డ్రైవింగ్‌చేస్తూ రోడ్డుమీద తిరిగే ప్రయాణికులను భయపెడు తున్నారు. వీరు బైక్ నడుపుతున్న స్పీడు చూసి రోడ్డున ప్రయాణం చేసేవారంతా బిత్తరపోతున్నారు. ఫిబ్రవరి 18వ తేదీన తెల్లవారుజామున కానిస్టేబుల్ కాశీను బైక్‌పై వెళుతున్న ముగ్గురు యువకులు టూవీలర్‌పై వెనుకనుండి వచ్చి గుద్దిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ కాశీకు కాళ్ళూచేతులు విరిగిపోయాయి. కాగా బైక్‌పై ముగ్గురు యువకులు మద్యం లేదా గంజాయి డ్రగ్సు ఇతర మత్తుపదార్థాలు సేవించి ఆమత్తులో నుండి స్పీడుగా నడుపుతూ కానిస్టేబుల్‌ను గుద్దినట్లు తెలిసింది. అదేవిధంగా రెండురోజుల క్రితం గూటూరు కొండలరావు అనే సీనియర్ సిటీజన్ బండిపై వెళుతుండగా ముగ్గురు యువకులు బండి రాష్‌గా నడుపుతూ కొండలరావును గుద్దారు. ఆ సమయంలో కొండలరావు క్రింద పడిపోయారు. ఆ యువకుల్ని పట్టుకునే లోపు బండివదిలి పారిపోయారని కొండలరావు పోలీసులకు పిర్యాదుచేసారు. పోలీసులు ఆ ముగ్గురు యువకుల్ని పట్టుకుని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసులు ఎంత కౌన్సిలింగ్ నిర్వహించినా కొంతమందిలో మార్పు రావడంలేదు. సర్కస్‌లో జంతువులను ఆడించినట్లు బైకు మెయిన్‌రోడ్ మీద అటూ ఇటూ ప్రయాణికులు మధ్య త్రిప్పుతూ నడుపుతున్న యువతను చూసి ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. రాష్‌డ్రైవింగ్‌చూసి ప్రయాణికులు ఒకప్రక్క తిడుతున్నా మరికొంతమంది అలాంటివారిని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నా ఈ యువత నడిపే స్పీడ్ డ్రైవింగ్‌వల్ల ఎవరూ పట్టుకోలేకపోతున్నారు. ఇలాంటి యువత పోలీసులకు చిక్కితే పోలీసులు వారిని పట్టుకుని స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. ఈ మత్తులో బైక్‌మీద ఒక్కోసారి ఇద్దరూ ముగ్గురూ చొప్పున డ్రైవింగ్ చేస్తూ ఉన్నారు. ప్రభుత్వం ద్వారానే మద్యం అమ్మకాలు జరుగుతున్న విషయం తెలిసిందే. డ్రగ్సు, గంజాయి పాయకరావుపేటలో గుట్టుచప్పుడు కాకుండా రహస్య ప్రదేశాలలో ఒకచోట కాకుండా మరొకచోట తరచూ ప్రదేశాలను మారుస్తూ ఈ డ్రగ్సు సేవించే వారి ఫోన్ నెంబర్లు తీసుకుని వారితో టచ్‌లో ఉంటున్నట్లు తెలిసింది. వీరు ఎక్కడ గంజాయి డ్రగ్సు అమ్మినా కస్టమర్లకు ఫలానా చోట ఉన్నామని ఫోన్‌చేసి చెప్పడంతో ఈ మత్తుమందుకు అలవాటు పడిన యువత ఆయా రహస్య ప్రాంతాలకు వెళ్ళి గంజాయి డ్రగ్సు సేవిస్తున్నట్లు తెలిసింది. డ్రగ్సు అమ్మకాలు జరుగుతున్న విషయం పోలీసులకు తెలియకుండా రహస్యంగా జరుగుతుండటంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు గట్టిగా నిఘా వేస్తే ఈ మత్తుపదార్థాలు అమ్మేవారిని పట్టుకోవడంలో సక్సెస్ అవుతారు. ఈ మత్తుపదార్థాలు సేవించే వారిలో ఒకరిద్దరిని పట్టుకున్నా ఈ మత్తు పదార్థాలు అమ్మి యువతను పెడత్రోవ పట్టిస్తున్న వారిని పట్టుకోవచ్చు. ఎక్సైజ్, సివిల్ పోలీసులు ప్రత్యేకదృష్టి సారించి వీటిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అగ్ని బాధితులకు రూ.4 లక్షల ప్రభుత్వ ఆర్థికసాయం

### బాధితులను పరామర్శించిన ఎంపిపి బడుగు రమేష్, వైసిపి నేతలు



కొయ్యూరు, మార్చి19, ప్రభాతవార్త

ఇటీవల మండలంలోని అంతాడపంచాయితి తాటిమాను పాలెంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లుకాలిపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వంనుండి రూ. 4లక్షల ఆర్థికసాయం మంజూరైనట్టు ఎంపిపి బడుగురమేష్‌బాబు తెలిపారు. ఇటీవల అదే పంచాయితీ కొత్తపల్లిలో పూరిళ్లుకాలిపోయి మూడు కుటుంబాలు నిరాశ్రయులైన సంగతి విధితమే. ఈ విషయమై శనివారం ఎంపిపి బడుగురమేష్, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, స్థానిక సర్పంచ్ సుర్లచంద్రరావు, మండల కన్వీనర్ బండిసుధాకర్, ఎఎంసిడైరెక్టర్ అచ్యుత్, నేతలు సావిత్రి, సావిత్రి, కన్నాయమ్మ తదితరులతో కలిసి పరామర్శించి ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి తరపున రూ.10వేల ఆర్థికసాయమందించారు. ప్రభుత్వంనుండి తగినసాయమందేలా కృషిచేస్తానని ఎంపిపి భరోసా ఇచ్చారు. అటుపై ఎంపిపి, వైసిపినేతలు మాట్లాడుతూ కొత్తపల్లి అగ్నిప్రమాదానికి ముందు తాటిమానుపాలెంలో జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగుపూరిళ్లు దగ్ధమై ఏడుకుటుంబాలు నిరాశ్రయమవడంతో వారికి సాయమందించాలని గతంలో జిల్లాకలెక్టర్‌ను కోరామన్నారు. ఈ నేపధ్యంలో నాలుగుఇళ్లకు రూ.4లక్షలను జిల్లాకలెక్టర్ మంజూరుచేసినట్టు వివరించారు. ఈ సంధర్భంగా జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఎంపిపి బడుగురమేష్‌బాబు, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు ఈ ప్రకటనలో తెలిపారు.

## గీతా మకరందం మాతృమూర్తులకు ఘన సన్మానం

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త



విశాఖపట్నం పోర్ట్ ట్రస్టు ట్రాఫిక్ డిపార్ట్మెంట్ డిహెచ్డఇ.గీతా మకరందం సభ్యులు సిహెచ్.మసేను, నక్క అప్పారావు,జి.ధనరాజు గత 5 సంవత్సరాలుగా, మాతృమూర్తుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఈ ఏడాది కూడా గీతా మకరందం వారు మాతృతమూర్తుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా శ్రీస్వామివివేకానంద సంస్థలో ఘనంఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంఠ బి.దేవుడు దంపతులను, డి ఎల్లారావు దంపతులను, నర్సింగరావుదంపతులను, పిల్రమణ దంపతులకు వాసుపల్ల కోదండరావుని, పోలవరపు నాఊకాలమ్మకు దాదాపు 40 మంది మాతృమూర్తులకు ఘన సత్కారంచేసారు.మాతృదేవోభవ అనే నేపథ్యంఠ ఎందరికో జన్మనిచ్చి వారిని తీర్చిదిద్దుదున్న తల్లులకు భూదేవంత సహనం గల సహనం మూర్తులకు, శక్తి స్వరూపులకు సన్మానం చేయడం వారి అదృష్టంగా భావిస్తున్నారు.ఈ కార్యక్రమంఠ శ్రీస్వామ వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు ఉచితంగా వివాహాలు

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త




జివిఎంసి 42 వార్డు దొండపర్తిలోని సింకాగ్రాండ్ హోటల్లో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ విశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వివాహ పరిచయ వేదికను దొండపర్తిలో గల సింకాగ్రాండ్‌లో ఘనంగా నిర్వహించారు.నగరం నలుమూలల నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి అబ్బాయిలు, అమ్మాయిల తల్లిదండ్రులు విచ్చేసారు. వారి అర్మతలను బట్టితమ పిల్లలకు సంబంధాలను ఏర్పాటు చేసుకున్నారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు హైదర్‌ఆలీ సింకా మాట్లాడుతూ ఇది పూర్తిగా ఉచిత సవేని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే మూడుసార్లు ఇటువంటి పరిచయ వేదిక ఏర్పాటు చేసామన్నారు.ఇది నాల్గోవ పరిచయవేదికని, ప్రజల నుంచి అనూహ్య స్పందనలభించిన్నారు.పేద కుటుంబాలకు తమ సొసైటీ తరుపున షృదీ ఖర్చులు భరించి ఉచితంగా వివాహాలు జరిపించేందుకు తమ కమిటీ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అనంతరంజిల్లా వర్కబోర్డ్ చైర్మన్‌గా నియమితుడైన వైఎసా్ర్సీ నేత కెవి బాబాను సొసైటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానన్నారు. అంతేకాకుండా వక్ఫ్‌బోర్డు భూముల సంరక్షణకు ప్రత్యేక కమిటీలను వేయనున్నట్టు తెలిపారు.అనంతరం విచ్చేసిన వారికి భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మీర్ అబ్బాస్ హుస్సేన్, సయ్యద్ అమీర్‌జాన్, హమబూబ్ ఆలీఖాన్, షేక్ అహ్మద్‌వల్లి,జనాబ్ అస్గర్ ఆలీ (సిఐపి) షేక్ అబ్దుల్‌మునీర్,మహమ్మద్ హబీబ్ మహమ్మద్ రెహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఆద్యంతం హైదర్‌ఆలీ సింకా పర్యవేక్షణలో ఘనంగా జరిగింది.

## సినీ సంగీత విభావరి పోస్టర్ ఆవిష్కరణ

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త



రనరాగవమాధ్ఃరి ఎమ్మెస్ మాధవ్ శృతిలయ వి.ప్రభాకర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం 6గంటలకు 'యాన్ ఈవినింగ్ ఇన్ పారిస్' పేరిట డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో నిర్వహించనున్న తెలుగు, హిందీ చలనచిత్రగీతాల సినీ సంగత విభావరికి సంబంధించిన గోడపత్రికను ఆచార్య జిఎస్ఎన్ రాజు ఆవిష్కరించారు. కార్యక్రమం విజయవంతంగా జరగాలని ఆశీస్సులు అందచేసారు. విశాఖ మహానగరంలో కళాసంస్థల అధినేతలంతా సఖ్యతగా ఉండటం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు పాల్గొన్నారు.

## కళాభారతిలో సాహిత్యకార్యక్రమం ప్రారంభం

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త



విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి, కళాభారతి మూడు నెలలకు ఒకసారి జరిపే సాహిత్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం డాక్టర్ గుమ్ములూరి ఇందిర సభాధ్యక్షతన శ్రీరాంబట్ల నృసింహాశర్మ వక్తగా జరిగిన కార్యక్రమానికి కళాభారతి అధ్యక్షులు ఎంఎస్ఎన్ రాజు, గౌరవ కార్యదర్శి డా.గుమ్ములూరి రాంబాబు,శ్రీ.శేఖరమంత్రి డా.ఇందిర, శ్రీనృషింహశర్మ జ్యోతిప్రజ్వలనచేసి శుభారంభం చేసారు. అధ్యక్షురాలు డా.ఇందిర మాట్లాడుతూ రాబోయే రుతువు వసంతం అని రుతులువు ఎన్ని, ఎలా వచ్చాయి అని వివరించి వసంత రుతువు ప్రాధాన్యాన్ని చెప్పి నేటి వక్త వసంతకవనం అనే అంశంమీద చక్కగా చెప్పారని నిందించారు.శ్రీరాంభట్ల నృసింహాశర్మ మాట్లాడుతూ వసంతంలో కోకిల ప్రప్రథమంగా కోస్తూ, పచ్చదనం, ఇలా అహ్లాదమైన రుతువు గురించి చెబుతూ లక్ష్మీదేవి కుమారుడు మన్మధుడు ముఖ్యుడని తెలియచేసారు.చివరిలో డాక్టర్ ఇందిరను, శ్రీనృసింహశర్మను దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందించారు. కార్యదర్శి డా.రాంబాబు మాట్లాడుతూ ఏప్రిల్ నెల 12 నుంచి 16వ తేదీ వరకు కళాభారతి కే.కే.ఫైడా కౌశిక్‌నాట్యోత్సవాలు జరుగబోతున్నాయని అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

## 21న శ్రీమాతాజీ నిర్మలాదేవి నూరవ జన్మదినం

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త




సామాజిక రుగ్మతలకుదివ్య ఔషధంగాసహజయోగ మార్గాన్ని ప్రపంచానికే అందించిన మహనీయురాలు శ్రీమాతాజీ నిర్మలాదేవి. 1923వ సంవత్సరంలో రాత్రి, పగలు సమా.గా ఉండే రోజైన21వ మధ్యప్రదేశ్‌లోని చిద్వారాలో ఆమె జన్మించారు. ఆమె పూర్వీకులు శాలివాహనవంశానికిచెందినవారు తండ్రి పికె సాల్వే న్యాయవాది. గాంధేయ మార్గంలో పయనించిన వ్యక్తి. పద్నాలుగు భాషల్లో ప్రవేశం ఉన్న ఆయనకురాన్ ను హిందీలోకి అనువదించారు. భారత రాజ్యాంగ రచనలో పాలుపంచుకున్నారు. నిర్మలాదేవి తల్లి గణితంలో దిట్ట. చిన్ననాటినుండి తల్లిదండ్రులతో గాంధీ ఆశ్రమానికి నిర్మలాదేవి వెళ్తూ ఉండేవారు. 19ఏళ్ళ వయసులోనే ఆమెభారత స్వాతంత్ర్యంలో పాల్గొన్నారు. 1947లో ఆమెకు వివాహం జరిగింది లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రధానిగాఉన్నకాలంలో శాస్త్రికి కార్యదర్శిగా శ్రీవాస్తవ పనిచేశారు. అనంతరం ఎన్నోఉన్నత పదవులు నిర్వహించిన ఆయన ఇంగ్లండ్‌క్వీన్‌ఎలిజబెత్‌చేతుల ఈదుగా నైట్‌హుడ్‌తో సర్ బిరుదు అందుకున్నారు. సహజయోగ పరిజ్ఞానాన్ని సుమారు 120 దేశాల్లోజాతి, మత, కుల, వర్గాలకు అతీతంగా ప్రచారంచేసి వ్యాప్తిచేసి స్థిరపరిచారు. ప్రపంచ ఆధ్యాత్మిక ప్రచారకర్తలలో ఒకరిగా అపూర్వ ఖ్యాతి పొందిన శ్రీమాతాజీ నిర్మలాదేవి 2011 ఫిబ్రవరి 23న ఆమె పరమపదించారు. ఆమె ఆదర్శాలకు అనుగుణంగానేటికీ రంగాల్లో సేవాకార్యక్రమాలు కొనసాగిస్తున్న పవిత్రమూర్తిశ్రీమాతాజీ నిర్మలాదేవిసహజయోగ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీమాతాజీ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి.

## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాను

### నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకు రుణపడి ఉంటాను

### రాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి పూర్వ వైభవం వచ్చింది

### చంద్రబాబు ముందు చూపు ఉన్న నాయకుడు

### విజయోత్సవ వేడుకల్లో బొండా జగన్

గాజువాక, మార్చి19, ప్రభాతవార్త



స్థానిక ఎన్నికల్లో ఇతర పార్టీ నాయకులు డబ్బులతో ప్రలోభపెట్టిన కాదని తనపై ఎంతో నమ్మకంతో కార్పొరేటర్‌గా గెలిపించిన వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని జీవీఎంసీ 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం(జగన్) అన్నారు. స్థానిక ఎన్నికలలో గెలిచి ప్రమాణ స్వీకారం చేసి రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా శనివారం టీడీపీ కార్యాలయం నందు రెండవ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కటింగ్ చేసి తినిపించుకున్నారు. అనంతరం స్టేజ్ పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవిరావు విజయం విశాఖ ప్రజల అభిప్రాయం అని చంద్రబాబునాయుడు ముందు చూపు ఆలోచన వల్లే రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయి అన్నారు. విద్యావంతులు సరైన నిర్ణయం తీసుకున్నారని భవిష్యత్తులో రాష్ట్రానికి మంచి రోజులు రానున్నట్లు తెలిపారు. కార్పొరేటర్‌గా రెండేళ్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపానని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో నల్లూరి సూర్యనారాయణ, రాజన్‌రాజు, కన్నారావు, పెంటారావు, విజయరామరాజు, కళ్లపల్లి శ్రీనివాస్, రమణమూర్తి, కె.శ్రీను, వర్రె రాంబాబు, భాగ్యలక్ష్మి, అప్పలనాయుడు, ప్రకాశ్, దానయ్య, రాజేంద్ర, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలకు భక్తుల నుంచి విశేష స్పందన

5వ పేజీ తరువాయి

గరుడాద్రి మార్మోగింది. గరుడాద్రి అశ్వారూఢుడైన శ్రీ వేంకటేశ్వరస్వామివారిని వేలాదిమంది భక్తులు దర్శించుకున్నారు. వజ్ర వైఢూర్యాలతో పొదిగిన నగల అలంకృతుడైన కళ్యాణ వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకుని భక్తులు తరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ఉన్న ఉపమాక క్షేత్రంలో ఈ ఏడాది కళ్యాణోత్సవాలను టిటిడీ ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. స్వామివారి కళ్యాణమహోత్సవాలకు టీటీడీ అధికారులు ముందుగా ఎటువంటి ప్రచారం చేయకపోయినా వేలాది మంది స్వామివారి కళ్యాణోత్సవాలకు తరలివచ్చారు. దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నపుడు ఉపమాక కళ్యాణోత్సవాలకు ఉత్తరాంధ్రజిల్లాలతోరాష్ట్రం నలుమూలల విస్త్రత ప్రచారం జరిగేది. ఉపమాక వెంకన్న కళ్యాణానికి నెలరోజుల ముందు నుంచే వాల్‌పోస్టర్లుకరపత్రాలతో ముమ్మరంగా ప్రచారం చేసేవారు. ఆలయ కమిటీతోపాటు స్థానికులు తమ దూరప్రాంతాల్లో ఉన్న తమ బంధువులకుసమాచారం అందించేవారు. ప్రస్తుతం ఉపమాక క్షేత్రంలో ఏడాదికి ఒక సారి జరిగే స్వామివారి కళ్యాణోత్సవాలను ముందుగా ప్రచారం చేయడంలో టీటీడీ యంత్రాంగం విఫలమయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉపమాక క్షేత్రం టీటీడీ స్వాధీనం చేసుకున్న మొదటి సంవత్సరంలో స్వామివారికళ్యాణోత్సవాలకు పెద్ద యెత్తున ప్రచారం చేసింది. నక్కపల్లి, అడ్డురోడ్డు వంటి ప్రాంతాల్లో స్వాగత ద్వారాలు, పోస్టర్లతో ప్రచారాన్ని హోరెత్తించారు. అప్పట్లో టీటీడీ స్వామివారికి కళ్యాణ మహోత్సవాలకు చేసిన ప్రచార ఆహా అనిపించింది. కాలక్రమంలో ప్రచారాన్ని పూర్తిగా తగ్గించారని భక్తుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రతీ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో స్వామివారి కళ్యాణమహోత్సవాలు జరిగుతుంటాయి. ప్రతీ ఏడాది నిర్ధిష్ట తేదీ లేకపోవడంతో భక్తులకు సరైన సమాచారం తెలియడంలేదు. దీంతో ఎంతో మంది భక్తులు స్వామివారి కళ్యాణోత్సవాలకు హాజరుకాలేకపోతున్నారని భక్తులు చెబుతున్నారు.

### పైపు నీళ్లతో అభిషేకం....

ఉపమాక క్షేత్రంలో గరుడాద్రి పర్వతంలో స్వయంవ్యక్తమైన శ్రీ వేంకటేశ్వరస్వామి నిత్యం అభిషేకించడానికి బంధుర సరస్సునుంచి అర్చకస్వాములు బిందెలతో తీర్థం కొండపైకి తీసుకువెళ్లడం ఆయవాయితీగా వస్తోంది. బంధుర సరస్సులో నీరంతా మురికి చెత్త చెదారంపేరుకుపోయింది. చెరువు దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో అర్చకులు కొండపైకి భక్తుల తాగునీటికోసం ఏర్పాటుచేసిన నీటినే స్వామివారి అభిషేకానికి వినియాగిస్తున్నారు. ఏడాది క్రితం బంధుర సరస్సులో కొంతవరకు మురికిని తొలగించిన టీటీడీ యంత్రాంగం అర్థాంతరంగా పనులను నిలిపివేసింది. ఎంతో పవిత్రతో ఉన్న బంధుర సరస్సుతో కనీసం కాళ్లు కడుక్కోడానికి కూడా భక్తులు భయపడుతున్నారు. ఈ ఏడాది కళ్యాణోత్సవాలకు టీటీడీ ముద్రించిన కరపత్రంలో బంధుర సరస్సునుంచి అభిషేకానికి తీర్థం తీసుకుని వచ్చుట అని తెలపడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. శతాబ్దాల క్రితం నుంచి జరుగుతున్న బంధుర సరస్సు నుంచి స్వామివారికి అభిషేకానికి తీర్థం తీసుకువచ్చే సాంప్రదాయాన్ని అటకెక్కించిన టీటీడీపై స్థానికులు మండిపడుతున్నారు.

## దేశంలో వాతావరణ పరిశోధనలు పెద్దఎత్తున ప్రోత్సహించాలి

5వ పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం నిభందనలు కఠినతరం చేయాలని విజయసాయిరెడ్డి కోరారు. ఉన్నత విద్యనభ్యసించేందుకు కెనడాకు వెళ్లిన సుమారు 700మంది విద్యార్థులు నకిలీ డాక్యుమెంట్లు సమర్పించారన్న ఆరోపణలతో దేశం నుంచి తిరిగే అంశమని అన్నారు. ఇండియాలో ఇమిగ్రేషన్ ట్రావెల్ సర్వీసులు రంగం నామమాత్రపు నిబంధనలతో నిర్వహించబడుతున్న రంగంమని అన్నారు. ఇమిగ్రేషన్ ట్రావెల్ సర్వీసులు అందించే వాటిలో ఎక్కువ శాతం కేవలం అవుట్ లెట్లు మాత్రమేనని ప్రజలను మోసం చేసి వారి నుంచి డబ్బు గుంజుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నాయని ఆయన అన్నారు.

## భక్తిని పెంచిన అన్నమాచార్య సంకీర్తన గానం

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త

బీచ్‌రోడ్డులో గల పాండురంగస్వామి దేవాలయంలో శ్రీశారద సామగాన వరదాయని శ్రీశారద అన్నమయ్య సంగీత విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో అన న్నమాచార్యుని ఆరాధనోత్సవం పారుపల్లిశ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులతో అష్టోత్తర శత సంకీర్తనా గానార్చన సప్తగిరి సంకీర్తన గానం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పారుపల్లి సోదరులు సత్యనారాయణ,శ్రీరామచరణ్ శిష్యబృందంతో చక్కని సంగీత వాద్య సహకారంతో మదురంగా అన్నమాచార్యసంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎబివి కో ఆర్డినేటర్ ఎపిఎస్ మూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ,డాక్టర్ ఎవిఎన్ శెట్టి ద్వారం త్యారాజు, కళాకారులు సంగీతప్రియులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ ఆధ్యాత్మిక సాధన సదస్సు

ఆరిలోవ, మార్చి 19, ప్రభాతవార్త



నేటి యాంత్రిక జీవితంతో మనుగడ సాగిస్తున్న మానవాళికి పరిపూర్ణ మానసిక శాంతి లభించాలంటే ఆధ్యాత్మిక సాధన తుది మార్గమని ఆనంద మార్గ సీనియర్ ఆచార్య జ్యోతి ప్రకాష్ ఆనందర్ అవధూత అన్నారు. ఈమేరకు స్థానిక పదో వార్డు ఇందిరా గాంధీనగర్‌లో ఈ నెల 16వ తేదిన ప్రారంభమైన జాతీయ ఆధ్యాత్మిక సాధన సదస్సు ఆదివారం ముగుస్తున్న సందర్భంగా ఏర్పాటు అయిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ ఆనందమార్గ వ్యవస్థాపకులు స్వర్గీయ పిఆర్ సర్కార్ మానవ సమాజానికి అందించిన శివ అష్టాచరి మంత్రం ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని ఉద్బోదించారు. కేవలం సాధన ఒక్కటే ఆధ్యాత్మిక సంపూర్ణ ఎదుగుదలకు దోహదపడదని, సాధనతో పాటు సామాజిక సేవ కూడా చేయడం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఈ ఆశ్రమంలో అనాథ శరణాలయం నిర్వహిస్తున్నామన్నారు. ఆచార్య పరమేశ్వర ఆనంద్ అవధూత మాట్లాడుతూ ఆనందమార్గం అష్టాంగ యెగ సాధన చేస్తున్న వారికి సాధనలో మరికొన్ని మెలకువలను ఈ శిబిరంలో నేర్పించామన్నారు. ఈ సాధన శిబిరంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 50 మంది సన్యాసులు, సన్యాసినులు, 50 మంది ఆనంద్ మార్గ సభ్యులు 16వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం పాత డైరీ ఫారం పరిసర ప్రాంతాల్లో నగర సంకీర్తన నిర్వహించారు. శిబిరం ముగుసున్న సందర్భంగా ఆశ్రమంలో ఆనందమార్గ విశాఖ యూనిట్ ఆచార్య సౌమ్యానంద అవధూత, ఆచార్య సుశ్రుతానంద అవధూత, ఆచార్య ఇష్ట ప్రేమ ఆనందవధూత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో..

## నాలుగు రోజులుగా అంధకారంలో ఇరవైగ్రామాలు

కొయ్యూరు, మార్చి 19, ప్రభాతవార్త

గత నాలుగు రోజులుగా విద్యుత్ సరఫరాలేక మండలంలోని యు.చీడిపాలెంపంచాయితీ పరిధిలోని సుమారు ఇకవైగ్రామాలప్రజలు అంధకారంలో గడుపుతున్నారు. వై.రామవరం మండలం, రాయిపల్లివద్ద చెట్టుపడి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పటికీ దీనిని సకాలంలో పునరుద్ధరించడంలో విద్యుత్‌సిబ్బంది విఫలమయ్యారన్న విమర్శలు వినబడుతున్నాయి. గతనాలుగురోజులుగా విద్యుత్‌సరఫరాలేక యు.చీడిపాలెం గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల విద్యార్థులు అవస్తలు ఎదుర్కొంటున్నారు. అలాగే గ్రామసచివాలయం, ప్రాథమికారోగ్యకేంద్రం సిబ్బంది విద్యుత్‌సరఫరాలేక విధులు నిర్వహించడం కష్టంగా మారింది. ఇప్పటికైనా సంభంధితశాఖ అధికారులు స్పందించి విద్యుత్‌సరఫరాను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలుపు రాష్ట్రానికి శుభసూచకం

గాజువాక, మార్చి19, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం రాష్ట్రానికి శుభసూచకంగా కనిపిస్తుందని గాజువాక శిష్టకర్ణ సంఘం నాయకులు అన్నారు. రాష్ట్ర సాధికారిక అధ్యక్షులుగా అక్కమహంతి రాజా పదవి స్వీకరించిననాటి నుండి పార్టీ కోసం చేసిన శ్రమ ఫలించినందుకు వారికి శుభాభినందనలు తెలిపారు. అలాగే గాజువాక మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపునకు రాత్రి పగలు అహర్నిశలు కష్టపడి ఎనిచేశారని అన్నారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగా గెలుపొందిన వేపాడ చిరంజీవిరావు ఓట్ల లెక్కింపు ప్రారంభం నుండి ఆధిక్యంలో ఉండి అత్యధిక మెజారిటీతో గెలుపొందారని వారికి అభినందనలు తెలిపారు. పార్టీ విజయం కోసం పాటుపడిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బలివాడ సత్యారావు, ప్రతాపరావు, శ్రీనివాసరావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీప్రసాద్, నాగమంత్రి వెంకటేశ్వర పట్నాయక్, పీవీటీ రమణరావు, మణిపాత్రుని సత్యనారాయణ, పొట్నూరి ఫణీంద్ర, డబ్బీరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తిప్పల వంశీరెడ్డి

గాజువాక, మార్చి19, ప్రభాతవార్త



జీవీఎంసీ 66వ వార్డులో హాజరత్ బాబా సయ్యద్ మధీనషా ఔలియ(ర) 66వ వార్షికోత్సవం సందర్భంగా బీసీ రోడ్డు కూడలిలో గల దర్గాలో ముస్లీం పెద్దల పిలుపు మేరకు ప్రత్యేక ఆహ్వానితులుగా విశాఖ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని ముస్లీం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలుఎ నిర్వహించారు. అనంతరం గత 66 సంవత్సరాలుగా ఎంతో గొప్పగా చేస్తున్న కమిటీ పెద్దలకు, యువతకు, మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్ఎండీ గౌస్, ముస్లీం పెద్దలు దుబాయ్ భాషా, లుక్మన్, నన్న, ఆన్సర్, మోతి, సాహీద్, ఖాజీ, భాషా, పర్వేజ్, ఆఫీద్, కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తులకు జాకెట్ పంపిణీ

అనకాపల్లి, మార్చి 19, ప్రభాతవార్త



అనకాపల్లి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవంలో భాగంగా శ్రీ నూకంబిక అమ్మవారి మాలధారల సేవ సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం వ్యాపారవేత్త మళ్ళ జగప్పారావు మోహిని దంపతులు ఆర్థిక సహకారంతో సుమారు 2వేల మంది ముత్తైదులకు (జాకెట్ ముక్క, గాజులు పసుపుకుంకాలు) వాయనాలు జిల్లా సహాయ కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మళ్ల గణేష్ సూరిశెట్టి శ్రీను కొలపర్తి శ్రీను సూరిశెట్టి హృదయ్ అక్షయ్ రాజు, పవన్ కృపాసాగర్ కొండ కృపాసాగర్ కొండ తదితరులు పాల్గొన్నారు.

## నూకంబిక గరగరాల ఊరేగింపు

అనకాపల్లి, మార్చి 19, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు 213సంవత్సరాలు చరిత్ర కలిగిన పుట్టలో స్వయంభూగా వెలిసిన అనకాపల్లి తాకాశివీధిలో వేంచేసియున్న శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్స సందర్భంగా ఆదివారం గరగల ఊరేగింపు ఘనంగా జరిగింది. పట్టణ పురివీధుల గుండా పైనుంచి ఆలయానికి ఊరేగింపులో తోడు పెద్దుసేవ, పలు వేషాలు, లేడీస్ తీన్మార్, న్యూకాంతర, కోలాటాలు పాల్గొన్నారు. ఆలయం వద్ద అమ్మవారి ఉత్సవమూర్తి విగ్రహానికి, గరగలకు ప్రత్యేక పూజలు చేసిన ఆలయ చైర్మన్ తాకాశి రాజేష్, మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 6గంటల నుంచి అమ్మవారి జాతర సందర్భంగా తెల్లవారులు ఆలయం తెరిచి ఉంటుందని ఆయన తెరిచి ఉంటుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమలో కమిటీసభ్యులు, తాకాశి వీధిపంచాయితి పెద్దలు, తాకాశి సూర్యారావు, తాకాశి కొండలరావు, బేతి ఈశ్వరరావు, తాకాశి కృష్ణ, పెద్దలు, తాకాశి నగేశ్, విస్సు, సత్యం దోర, గంగుపోవ్ మహేష్ దొర కారుకుండి కన్నా, తాకాశి వీధి యూత్, తాకాశి వీధి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనూకంబిక అమ్మవారి జాతర మహోత్సవానికి అంతా సిద్ధం

విశాఖపట్నం , మార్చి 19, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర విలవేలుపు అనకాపల్లి నూకాంబిక జాతర అంగరంగ వైభవంగా సోమవారం నుంచి నెలరోజుల పాటు జరగుతుందని సహాయ కమిషనర్ చంద్రశేఖర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. మూడు జిల్లాల అమ్మవారి పండగనే అంగరంగ వైభవంగా నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. సోమవారం సాయంత్రం మంత్రి అమర్నాథ్ దంపుతలచేత పట్టువస్త్రాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు.జిల్లా కో కో ప్రెసిడెంట్ ఉత్తరాంధ్ర కొలువైన నూకమాంబ అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్య కలగకుండా చర్యలు చేపడతామని తెలియజేశారు. సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనానికి పూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్ర మంత్రి అమర్నాథ్ సూచన ప్రకారం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు ఆయన సమావేశంలో తెలిపారు.

## 18 గంటల విద్యుత్ కోతతో అల్లాడిన పరవాడ ప్రాంతం

### - మంచినీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

పరవాడ, మార్చి19, ప్రభాతవార్త

33కెవి లైన్‌లో లోపం ఏర్పడిన కారణంగా పరవాడ, వెంకటాపురం, వాడచీపురుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లకు శనివారం సాయింత్రం చిన్నపాటి వర్షం పడుతున్న సమయంలో ఏర్పడిన విద్యుత్ కోత ఆదివారం మధ్యాహ్నం12గంటల తరువాత విద్యుత్ సరఫరా పునర్దరింపబడింది.పరవాడ ప్రాంతంలో తీవ్రమైన విద్యుత్ కోత ఒక వైపు ఆదివారం ఉదయం చిన్నపాటి వర్షపు జల్లులు ఒకవైపుతో ప్రజలు అనేక ఇబ్బందులు పద్దారు.స్థానికంగా పనిచేస్తున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది అయితే శనివారం రాత్రి నుండి ఆదివారం మద్యాహ్నం వరకు నిద్ర కూడా లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాకు అంతరాయ ం లైన్లు తనిఖీలు చేస్తునే గడిపారు. శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత పరవాడ గ్రామానికి కొంత సేపు విద్యుత్ సరఫరా చేసిన్పటికిని తిరిగి ఉదయం నుండి మిగిలిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్దరించడానికి విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టడంతో విద్యుత్ కోతకు వెంకటాపురం సమీపంలో పిన్‌లు కాలిపోవడంతోనే అని గుర్తించి వాటిని సరిచేయడానికి అధిక సమయం తీసుకుని చివరకు విద్యుత్ సరఫరాను చేసారు.ఇటీవల కాలంలో పరవాడ ప్రాంతంలో ఇంతపాటి తీవ్రమైన విద్యుత్ ఏర్పడడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. హుద్‌హుద్ తుఫాన్ సమయంలో విద్యుత్ లేకుండా సుమారు15 రోజులు గడిపిన ప్రజలు మరళ ఆనాటి రోజులనుశనివారం రాత్రి, ఆదివారంఉదయం గుర్తు చేసుకున్నారు.

## 20 అంగన్‌వాడీ కేంద్రాలకు పాలు నిల్

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం లాగరాయి సెక్టారులో గల 20 అంగన్‌వాడీ కేంద్రాలకు గత ఫిబ్రవరి నెలలో పాలు రాలేదు. 20 కేంద్రాలులో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సుమారు 3వేల లీటర్లు పాలు రావాల్సి ఉంది.ఈ విషయంపై రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు అధికారిణి ఎల్.దేవామణిని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా ఇటీవల తాను కొత్తగా విధుల్లోకి చేరడం జరిగిందని, విచారణ చేయిస్తానన్నారు. ఈనెలలో ఇంకా పాలు రాలేదన్నారు.

## తంటికొండ కంటి వైద్యశిబిరంలో 100 మందికి సేవలు

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త

ఆదివారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వట్టిగడ్డ గ్రామంలో కాకినాడ అంజు కంటి ఆసుపత్రివారు నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సర్పంచ్ సుబ్బలక్ష్మి ప్రారంబించారు. కంటిసమస్యతో బాధపడుతున్న 100 మందికి డా. తేజ వైద్యపరీక్షలను చేసి 19 మందికి ఆపురేషన్లు అవసరంగా గుర్తించి కాకినాడ తరలించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణ, వైద్యసిబ్బంది స్వామివందనం, సూర్యనారాయణ, విద్యాసాగర్, చంద్ర, విజయ్, చక్రధర్, మృణాళిని, నిర్మల, దుర్గాప్రసాద్, నాగేంద్ర పాల్గొన్నారు.

## చలో విజయవాడను అడ్డుకున్న పోలీసులు

పరవాడ, మార్చి19, ప్రభాతవార్త

తమ కోర్కెల సాధన కోసం విజయవాడలో సోమవారం జరిగే ఉద్యమంలో పాల్గొనడానికి బయలుదేరుతున్న అంగనవాడి వర్కర్సు యూనియన్ నాయకులను, సిఐటియు నాయకులను స్థానిక పోలీసులు గృహ నిర్బంధం చేసారు. ఆదివారం మండలంలోగల గొర్లివానిపాలెంలో అంగనవాడి యూనియన్ నాయకులు సిహెచ్‌దేవిని విజయవాడ వెళ్లకుండా ముందస్తు అరస్టులో భాగంగా ఇంటివద్దకు పోలీసులు చేసుకుని గృహ నిర్భందం చేస్తున్నట్లు చెప్పి ఇంటి వద్దె పోలీసులు పహరా కాసారు. దేశపాత్రునివానిపాలెంలో ఉంటున్న సిఐటియు నాయకులు వివిరమణ ఇంటి వద్దకు కూడా పోలీసులు చేరుకుని అయనను కూడా హౌస్ అరస్టు చేస్తున్నట్లు తెలిపారు. వీరి ఇరువురి ఆరస్టుపై సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతు అంగనవాడి వర్కర్సు తమ న్యాయమైన డిమాండ్‌లు తీర్చవల్సిందిగా ప్రభుత్వంను ఎన్ని మార్లు కోరినప్పటికిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే వారు రాష్ట్ర్యవ్యాప్తంగా ఉన్న యూనియన్ నాయకులు అందరు విజయవాడలో ప్రభుత్వం దృష్టికి తమ డిమాండ్‌లు తీసుకురావడానికి ఉద్యమం చేకు ండా అడ్డుకున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్‌లు తీర్చాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా రెండోసారి రాజబాబు ఎంపిక : రాష్ట్ర కౌన్సిలర్‌గా ఉదయ్

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త

ఆదివారం చింతూరులో అల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ నూతన కౌన్సిల్ ఎన్నికలు రాష్ట్రకోశాధికారి గోపిమూర్తి, జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్ ఆధ్వర్యంలో జరిగాయి. రెండవసారి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా సొర్లం రాజబాబు, జిల్లా ఆడిట్ మెంబరుగా పొట్టబోయిన మంగరాజు, రాష్ట్ర కౌన్సిలర్‌గా మఠం ఉదయ్, జిల్లా మహిళాకమిటీ మెంబరుగా బి.వెంకటలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీకి రాజవొమ్మంగి మండల శాఖ అద్యక్ష, ప్రధాన కార్యదర్శిలు దాసరి పైడిమల్లి, పొట్టబోయిన రమణ, ఉదయ్, మిరియాల రమేష్‌బాబు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సుబ్బారావు, అడ్డాల సతీష్, సత్యవతి, లక్ష్మీప్రసన్న, కానెం శ్రీను, సాధనపల్లి సత్యనారాయణ, లింగేటి గంగరాజు, రామకృష్ణ, అర్జమ్మ, కోడూరి లోవరాజు, గణేష్ పాల్గొన్నారు.

## అమ్మవారికి జాతరకు గరగలు ఊరేగింపు

రాజవొమ్మంగి, మార్చి 19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో గల నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవాలులో భాగంగా ఆదివారం రాజవొమ్మంగి వీధులు గుండా డప్పులుతో గరగలు ఊరేగింపు జరిగింది. ప్రతీ ఇంటి ముంగిటకు వచ్చేసరికి అమ్మవారు వచ్చినట్లుగా భావించి నీటిని వారధిగా పోసి పసుపు, కుంకుమ,దూపాలతో భక్తులు పూజలను చేసారు. మండల ప్రజల ఆరాధ్యదేవత అయిన నూకాలమ్మ తల్లిని జాతర సందర్భంగా వేలాది మంది భక్తులు పూజలను చేసి మొక్కులను తీర్చుకుంటారు.

## ఓటుతో వైసిపికి సమాధానం చెప్పిన పట్టభద్రులు

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ, మార్చి 19, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు తమ ఓటుతో వైసిపి ప్రభుత్వానికి సరైన సమాధానం చెప్పారని తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయం సాధించడంతో ఆదివారం విశాఖపట్నంలో విజయోత్సవ ర్యాలీ జరిగింది. మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ విలేకరులతో ఫోన్లో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పతనం మొదలైందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులు ఇచ్చిన తీర్పు, వైసిపి ప్రభుత్వానికి మర్చిపోలేకుండా చేసిందన్నారు. విద్యావంతులకు, ప్రభుత్వానికి జరిగిన పోరాటంలో ప్రజల పక్షాన విద్యావంతులు, ఉద్యోగులు నిలిచారని, దీనిలో భాగంగానే విద్యావంతులు ఉద్యోగులు అందరూ వేపాడ చిరంజీవిరావును గెలిపించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు. చిరంజీవి రావును గెలిపించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని రాష్ట్రంలో యువత నిరుద్యోగం ప్రజలకు సంక్షేమం అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ప్రజల సమస్యలపై శాసన మండలిలో చిరంజీవి రావు గళం వినిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 2024 ఎన్నికల్లో ఏపీలో బీజేపీ గెలుపుపై దృష్టి సారించిన బీజేపీ అధిష్టానం

గూడెంకొత్తవీధి, మార్చి 19,ప్రభాతవార్త



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి గణనీయంగా పెరగడంతో ఇప్పుడు బీజేపీ కన్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారుతున్న క్రమంలో జాతీయ బీజేపీ పార్టీ అధిష్టానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా 2024 ఎన్నికల్లో గెలిచి బీజేపీ పాలిత రాష్ట్రంగా అభివృద్ధి చెందిన మరో గుజరాత్ రాష్ట్రంగా చూడాలని పూర్తి దృష్టి సాధించింది. ఇప్పటికే సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రిగా పని చేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని బిజెపిలోకి చేరగ ఇంకా చాలామంది ఆశావాహులు, వైసీపీ, టీడీపీ, పార్టీల నుండి పెద్ద ఎత్తున బిజెపి లోకి రావాలని చూస్తున్నారని తెలుస్తుంది. ఇక కొద్ది రోజుల్లో బిజెపి పార్టీ స్వరూపమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారబోతుంది. ఎవరు ఊహించని లేనంతలా రీతిలో బీజేపీ పార్టీ బలపరచనున్నారని సంపూర్ణ పకడ రచన జరుగుతుందని, రాష్ట్రం నుండి అన్ని నియోజకవర్గాల్లో ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేయా లనేది జాతీయ బీజేపీ పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని అయితే ఎవరైతే కష్టపడి బీజేపీ పార్టీలో పని చేస్తారో వాళ్లకే ముఖ్యంగా పార్టీ టికెట్ ఇవ్వటానికి సుముఖత్వం ఉందని బీజేపీ అరకు కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కేరి ప్రభాకరరావు, పత్రిక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించడమే ప్రభుత్వ ధ్యేయం

### అసెంబ్లీలో నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, మార్చి 19 ప్రభాతవార్త



సకాలంలో పంట రుణాలు చెల్లించే రైతులకు వైయస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పని చేస్తుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, అన్నారు. ఆదివారం అసెంబ్లీలో పంట రుణాలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రైతులు తీసుకున్న పంట రుణాలపై సున్నా వడ్డీ రాయితీ కింద రైతులకు రూ.1442 కోట్లు అందించారని తెలిపారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తే పంట రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇస్తే చంద్రబాబును నమ్మి రైతులు ఓట్లేసి గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారన్నారు. వ్యవసాయ రుణాలు కాదు పంట రుణాలని, తర్వాత స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అన్నారని, అలాగే ఇంటికి ఒకరికే ఇస్తామని, ఆ ఒకరికి కూడా రూ.150 లక్షలు ఇస్తామని చెప్పారని, దాన్ని కూడా ఐదు దఫాలుగా ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో వ్యవసాయ రుణాలకు ప్రతీ ఏడాది 12500 చొప్పున నాలుగు దఫాలుగా రూ.50వేలు ఇస్తా మని చెప్పి హామీ ఇచ్చారని, కానీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు 12500 చాలదని, 13500 ఇవ్వాలని నిర్ణయం తీసుకొని ఇప్పటికే ఆ హామీని అమలు చేశారన్నారు. ప్రతీ ఖర్చు గల రైతుకి రైతు భరోసా కింద ప్రతీ ఏడాది 13500 అందిస్తున్నారన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నారన్నారు. రైతుల మేలు చేసే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## అకాల వర్షాలతో రైతులకు అపార నష్టం

కూనవరం, మార్చి19, ప్రభాతవార్త



అకాల వర్షాలు రైతులకు తీవ్రంగా నష్టాన్ని మిగిల్చింది. చేతి కందిన పంటలు నీట పాల య్యాయి. ఆరుగాలం శ్రమించిన రైతు పంట కళ్ళముందే నీట పాలవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. కూనవరం మండలంలో మిర్చి, మొక్కజొన్న, లంక పొగాకు తదితర పంటలు విస్తారంగా పండిస్తారు. ఈ ఏడాది వేలాది ఎకరాల్లో మిర్చి పంటకు రైతులు సాగు చేయడం జరిగింది. మార్కెట్లో మంచి ధర వస్తున్న సమయంలో శుక్ర, శనివారాల రోజుల్లో కురిసిన వర్షాలతో కల్లాలలో నున్న మిర్చి పంట నీట పాలైంది. రైతులు ఆందోళన చెందుతున్నారు కల్లాల్లో మిర్చి పంట నీట పాలయింది. ఈ ఏడాది వైరస్ కారణంగా మిర్చి పంటకు కొంత నష్టం సంభవించగా, మిగిలిన పంట కల్లాలలో వర్షం కారణంగా తడిసి పోయాయి. తడిసిన మిర్చి నాణ్యత కోల్పోయి, తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. మొక్కజొన్న పంట వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులకు ఈ అకాల వర్షాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. లంక పొగాకు సాగుచేసే రైతులు తమ పంట మొత్తం పాకల మీద ఉండటం, వర్షాలతో పాకలు కూలిపోవడం పొగాకు తడిసిపోయాయి. తడిసిన పొగాకు నాణ్యత తగ్గే అవకాశాలు ఉన్నట్లు రైతులు అంటున్నారు. ఇదిలా ఉండగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, తక్షణ సహాయం అందించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేశారు. కల్లాలలో పంటలు తడిసిపోతుంటే ముందు జాగ్రత్త చర్యగా రైతులకు ప్లాస్టిక్ పరదాలు ప్రభు త్వం సరఫరా చెయ్యకపోవటాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో మండల కమిటీ నాయ కులు పాయం సీతారామయ్య, మేకల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుండె నొప్పికి, గ్యాస్ నొప్పికి తేడా ఎలా కనుక్కోవాలి

### లక్షణాలు.. నివారణ : డా.కుప్పిలి సురేష్ బాబు

పిఎం పాలెం, మార్చి 19 ప్రభాతవార్త



చాలామందిలో మనకు వచ్చిన నొప్పి అది గుండె నొప్పి లేదా గ్యాస్ నొప్పి అని అనుమానం వస్తుంది. చాలామంది గుండె నొప్పి వచ్చినప్పుడు గ్యాస్ నొప్పిగా అనుకొనుట వలన ప్రాణాపాయము కలుగును. అలాగే నిజంగా గ్యాస్ నొప్పి అయితే అది గుండె నొప్పిగా భావించడం వలన ఎటువంటి ప్రాణనష్టం ఉండదు. అలాగే గ్యాస్ నొప్పి గుండె నొప్పి కన్నా చాలా ఎక్కువ వస్తుంది. సహజంగా నడిచేటప్పుడు వచ్చే ఏనొప్పి అయినా గుండె నొప్పిగా భావించాలి. ఇది ఉదర భాగంలో ఛాతి భాగంలో కూడా వచ్చును. ముఖ్యంగా ఛాతి మధ్య భాగములో వచ్చును. ఇది కుడి చేయి ఎడమ చేయిలకు వ్యాపించును. లక్షణాలను గమనిస్తే మెడ, దవడ చేతులు లాగడం, నడిస్తే గుండెనొప్పి ఎక్కువ అవ్వడం, అలాగే పరుగెత్తిన, మెట్లు ఎక్కినా కూడా గుండె నొప్పి ఎక్కువ అవుతుంది. గుండె పట్టేసినట్లు ఉండడం, చెమటలు పట్టడం, ఛాతి మధ్యలో మంట, శరీరంలో గుండె కుడివైపున కంటే ఎడమ వైపు భాగంలో ఎక్కువ భాగం ఉండును, గుండె మీద బరువు పెట్టినట్లు ఉండడం, వాంతులు అవ్వడం, కళ్ళు తిరిగి పడిపోవడం, ఈ గుండెనొప్పిని రోగి ఫలానా భాగంలో వస్తుందని చేతితో చూపలేడు, ఛాతి మొత్తం ఉంటుంది ఇది ఎక్కువ రిస్క్ ఫ్యాక్టర్లు ఉన్నవారిలో అనగా మధుమేహం, బిపి, కొలెస్ట్రాల్, కుటుంబ చరిత్రలో ఎవరికైనా గుండెపోటు వచ్చి ఉంటే వయసు పైబడిన వారిలో ఏ రకమైన నొప్పి వచ్చిన తగు జాగ్రత్తలు తీసుకోవాలి తక్కవ రిస్క్ ఫ్యాక్టర్ అనగా ఉన్నవారు అనగా యువత, ఆడవాళ్లు ఈ గుండె నొప్పి తక్కువగా వున్న వస్తుంది. గ్యాస్ నొప్పి అనగా ఇది పొట్ట భాగంలో గాని బొడ్డు దగ్గర గాని వస్తుంది. ఇందులో పొట్ట ఉబ్బరంగా ఉంటుంది. పుల్లని తేనెపులు రావడం జరుగుతుంది. పులుపు వస్తువులు తిన్నప్పుడు అవి గొంతులోకి వచ్చినప్పుడు మంటగా ఉంటుంది. ఇలాంటప్పుడు మన&నీళ్లు త్రాగిన లేదా ఎంటాసిడ సిరప్‌లు గానీ టాబ్లెట్లు కానీ వేసుకుంటే చాలా వరకు ఈ గ్యాస్ నొప్పి తగ్గుతుంది. నడుస్తున్నప్పుడు ఈ నొప్పి తగ్గును, గాఢంగా ఊపిరి తీసుకున్నప్పుడు ఈ నొప్పి పెరగడం గాని తగ్గడం గాని జరుగుతుంది. ఏది ఏమైనాప్పటికిని మనం గుండె దగ్గర గాని కడుపు దగ్గర గాని నొప్పి వచ్చినప్పుడు కచ్చితంగా డాక్టర్ని సంప్రదించి వైద్య సలహాలు తీసుకోవాలి. నివారణ ఏమనగా గుండె నొప్పి వచ్చిన మొదటి ఆరు గంటల్లో వైద్య చికిత్స చేస్తే పూర్తిగా కోలుకుంటారు. కానీ చాలామంది 12-18 గం.ల తర్వాత గుండె నొప్పిని గుర్తించేసరికి చాలావరకు గుండె డ్యామేజ్ అగును గుండె జబ్బులు ఉన్నవాళ్లు షుగర్, బిపి, కొలెస్ట్రాల్, ఎక్కువ ఉన్న వారిలో ఎక్కువ వస్తుంది, కాబట్టిపై వ్యాధులను అదుపులో ఉంచుకోవాలి. గుండె జబ్బులు ఉన్నవారు ఎక్కువగా ఎక్సైజ్ చేయరాదు. అనారోగ్య కారకాలైన మధుమేహం, పొగ త్రాగడం, పొగాకు ఉత్పత్తులను వాడడం మానేయాలి. ఆహారంలో ఉప్పు, జంక్ ఫుడ్స్ ఫాస్ట్ ఫుడ్స్ తినడం మానేయాలి. అలాగే గ్యాస్టిక్ నొప్పిలో మసాలా ఉప్పు కారం పులుపున్న ఆహార పదార్థాలను తగ్గించాలి. ముఖ్యంగా గుండె నొప్పి వచ్చిన వారు ఈసీజీ, టుడి ఈకో, టిఎంటి టెస్టు తదితర బ్లడ్ టస్టులు చేస్తే నార్మల్‌గా ఉంటే ఆ క్షణం వరకు గుండెపోటు లేదు అని అర్థం. కానీ మరల సాయంత్రం గాని రేపు గాని వచ్చే అవకాశం ఉంది .ముఖ్యంగా టిఎంటి టెస్టు 90% నార్మల్‌గా ఉంటే ఒక సంవత్సరం వరకు ఎటువంటి గుండె జబ్బు సమస్యలు రావు అని భావించవచ్చుపై విధంగా సమాజ సేవలో భాగంగా సామాన్య మానవునికి అర్థమయ్యే రీతిలో ఈ గ్యాస్ నొప్పి ఈ గుండె నొప్పి గల తేడాలను, కారణాలను, లక్షణాలను, నివారణను, డిపి ఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు, గుండెనొప్పి గ్యాస్ నొప్పి గల తేడాలను గురించి పూర్తి అవగాహన కలిగించారు.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధానికి సీపీఎం ఖండన

పాడేరు, మార్చి19,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న విజయవాడలో మహాధర్నాకు పిలుపునిచ్చిన అంగన్‌వాడీ కార్యకర్తలను రాష్ట్రంలో పలుచోట్ల అరెస్టులు చేయడం, నోటీసులు ఇవ్వడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తునున్నామని జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గృహ నిర్బంధాలు చేశా రన్నారు. మహిళలని కూడా చూడకుండా ప్రభుత్వం పూనుకోవడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరం కుశ వైఖరికి నిదర్శనం. సిఐటియు నాయకులను సైతం అరెస్టు చేశారని ఇది అన్యాయమన్నారు. అలాగే జి.వో.నెంబర్ 1కి వ్యతిరేకంగా ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన పౌరహక్కుల సంఘాల నాయకులు ముప్పాళ్ళ సుబ్బారావు సహా కార్యకర్తల్ని హౌస్ అరెస్టు చేశారన్నారు. మంగళగిరి, తాడేపల్లిలలో సిపిఎం నాయకుల్ని అరెస్టు చేశారన్నారు. తమ న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించు కోడానికి విజయవాడ బయలుదేరుతున్న కాటికాపర్లు, శ్మశాన కార్మికుల్ని కూడా అరెస్టు చేయడం దారుణ మని ఆలాగే కెవిపిఎస్‌రాష్ట్ర అధ్యక్షుడు ఒ.నల్లప్పను నిరోధించారన్నారు. ముఖ్యమంత్రి తిరువూరు పర్య టన సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లాల్లో అనేక మందిని అక్రమంగా అరెస్టు చేశారు. చనిపోయిన బంధు వుల్ని పలకరించడానికి వెళ్తున్న వారిని కూడా అరెస్టు చేయడం దారుణమని, దుర్మార్గమని ఇప్ప టికైనా ఈ అప్రజాస్వామిక చర్యలకు స్వస్తి చెప్పి ప్రజల వాక్కును వినాలని సిపిఎం కోరుతుందన్నారు. శాసనమండలి ఎన్నికల ఫలితాల తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం వైఖరి మార్చుకోకుండా నిరంకుశ పద్ధతులతో ప్రజాగళాన్ని అణచివేయాలనుకోవడం అవివేకమన్నారు. తక్షణం అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని, నోటీసులను ఉపసంహరించుకోవాలని సిపిఎం కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్ చేశారు.

## ఘనంగా టెక్ విజన్ ఊర్జా కార్యక్రమం

### పాల్గొన్న విదేశీ ప్రతినిధులు -2009లో స్థాపించి దిగ్విజయంగా కొనసాగుతున్న టెక్ విజన్ సాఫ్ట్‌వేర్ -సంస్థలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రోత్సహించేడమే ధ్యేయంతో నిర్వహించిన ఊర్జా కార్యక్రమం

పిఎం పాలెం, మార్చి 19 ప్రభాతవార్త



విశాఖలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టెక్ విజన్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఘనంగా ఊర్జా పేరిట కార్యక్రమం జరిగింది. 2009లో సాఫ్ట్‌వేర్ సంస్థ టెక్ విజన్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించి దేశ విదేశాల్లో కార్యకలా పాలను నిర్వహించి అత్యంత స్థాయిలో అమెరికా, కెనడా యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాల్లోను ప్రస్థానాన్ని కొనసాగించి ప్రపంచం దేశాల్లో కీర్తి ప్రతిష్టతలను సాదించింది. అయితే కోవిడ్ విపత్కర పరిస్థితిల్లో సంస్థ అందించిన సేవా కార్యక్రమాలు, సిబ్బంది చొరవతో ప్రజలకు అందిన సేవలను కొనియాడుతూ సంస్థ ప్రతిష్టాత్మకంగా ఊర్జా పేరిట విజయోత్సవ సభను అతిరథమహారదుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఒరిస్సా చీఫ్ సెక్రటరీ పార్ధసారథి పాల్గొన్నారు. వీరితో పాటు విదేశాలకు చెందిన ప్రముఖులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బ్రాంచ్ ఆపరేషన్ డైరెక్టర్ ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ సిబ్బందిని ప్రోత్స హించడం, వారికీ సూచనలు సలహాలు ఇచ్చేందుకు ఈ కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సేవలను కొనియాడారు. అసోసియేట్ డైరెక్టర్ హేమంత్ కుమార్, ఎస్ఐజి వైస్ ప్రెసిడెంట్ దాన్ తొర, హెడ్ ఆఫ్ ది స్టేటజిఎలజీస్ గ్లోబల్ సొల్యూషన్స్ గ్రాస్ మోథన్, యూకే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జెమ్స్ మే, మేనేజింగ్ డైరెక్టర్ బిల్ కోల్‌హన్ పాల్గొన్నారు.

### గిరిజనుల ఉపాధి.. పర్యాటక అభివృద్ధిపై

## రాష్ట్ర అసెంబ్లీలో ప్రసంగించిన పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,మార్చి19,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆదివారం పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రసంగించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉన్న గిరిజన ఉత్పత్తుల ప్యాకింగ్‌లకు అవసరమైన శిక్షణను ఆదివాసీ యువతకు ప్రభుత్వం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు అలాగే గిరిజనులకు మెరుగైన శిక్షణ ఇచ్చి వలసలను మన్యంలో అరికట్టాలన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న అరకు, పాడేరు ప్రాంతాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలను అలాగే రంపచోడవరంలోని మారేడుమిల్లి వంటి ప్రాంతాలు ప్రకృతి రమణీయతకు పర్యటకకు పెట్టింది పేరని ఈ ప్రాంతాలు పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కోరారు. గిరిజన ఉత్పత్తులు, పర్యాట కం ఈ రెండే గిరిజన ప్రాంతంలో వారికి ఉపాధి మార్గాలు చూపించే ఏకైక మార్గాలన్నారు. పర్యాటక రంగంలో ఉండే ఆతిథ్య, పర్యాటక రంగంలో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి చూపించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లారు.

### ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ డా.వేపాడ చిరంజీవి రావు విజయంతో

## తెలుగుదేశం పార్టీ భారీ విజయోత్సవ మహా ర్యాలీ

### పాల్గొన్న మాజీ మంత్రి కిడారి


పాడేరు, మార్చి19, ప్రభాతవార్త



విశాఖ మహా నగరంలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ డా. వేపాడ చిరంజీవి రావు గెలిచిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ భారీ విజయోత్సవ మహా ర్యాలీ ఆదివారం నిర్వహించారు. పట్ట భద్రులు వైసిపి ప్రభుత్వనికి సరైన సమాధానం చెప్పారని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో వేపాడ చిరంజీవిరావు అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా విశాఖ మహా నగరంలో విజయోత్సవ మహా ర్యాలీ తెలుగుదేశం పార్టీ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విజయోత్సవ మహా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మాజీ మంత్రి కిడారి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ పతనం మొదలైందని జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులు రాష్ట్రంలో స్పష్టమైన మెజారిటీ ఇచ్చి వైసిపి ప్రభుత్వనికి చెంప పెట్టుల సమాధానం ఇచ్చారన్నారు. విద్యావంతులకు ప్రభుత్వానికి జరిగిన పోరాటంలో ప్రజల పక్షాన విద్యావంతులు, ఉద్యోగులు నిలిచారన్నారు. విద్యావంతులు ఉద్యోగులు అందరూ వేపాడ చిరంజీవిరావును గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చిరంజీవి రావును గెలిపించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు మాజీ మంత్రి శ్రావణ్ తెలిపారు. రాష్ట్రంలో యువత నిరుద్యోగం ప్రజలకు సంక్షేమం అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రజల సమస్యలపై శాసన మండలిలో గళం వినిపించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయోత్సవ మహా ర్యాలీలో ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెజిహెచ్‌లో ఆదివాసీ పేషంట్స్‌కి కోడా సింహాద్రి, కొరతం ఈశ్వరరావు బృందం పరామర్శ

పాడేరు, మార్చి19,ప్రభాతవార్త



విశాఖపట్నం కెజిఎచ్‌లో అల్లూరి సీతారామ రాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం సోలగంపుట్టు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు సొలగం రాం బాబు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారినీ, అలాగే ఫిట్స్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందు తున్న హుకుంపేట మండలం పాత కోట వాస్తవ్యులు బలిజ తౌడయ్య రావు పడాల్ వారిని పరామర్శించి ధైర్యం చెప్పి, వైద్య సేవలు అందుతున్న వివరాలపై అరాతీసిన వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోడా సింహాద్రి, గిరిజన భగత సంక్షేమ సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు కొరతం ఈశ్వరరావు, మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యులను కోరారు. పరామర్శించిన వారిలో కోడా సింహాద్రి, కొరతం ఈశ్వరరావుతో పాటుగా హుకుంపేట మండలం యువసేన నాయకులు బలిజ కోటేశ్వర రావు పడాల్, పెదబయలు మండలం యువసేన ప్రతినిధులు కిముడు రవికాంత్ నాయుడు, రవి శివ, తదితరులు ఉన్నారు.

## రూ.4.96 కోట్ల జగనన్న విద్యా దీవెన నగదు జమ

### గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు

పాడేరు, మార్చి19, ప్రభాతవార్త



మీ పిల్లల చదువులకు నాది బాధ్యతని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో కంప్యూటర్ బటన్ నొక్కి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 12,651 మంది తల్లులు ఖాతాకు రూ.4 కోట్ల 96 లక్షల 67 వేల నగదును తల్లులు ఖాతాకు జమ చేశారు. జగనన్న విద్యా దీవెన ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టర్ కార్యాలయం నుండి అధికారులు, తల్లులు, విద్యార్థులు వీక్షించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు మాట్లాడుతూ అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసానికి సంబంధించి 17 36 మంది బీసీ విద్యార్థులకు రూ.97 లక్షల 47వేలు, 340 మంది ఎస్సీ విద్యార్థులకు రూ.29 లక్షల 74వేలు, 11 మంది క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులకు రూ.1 లక్ష ఇరవై ఎనిమిది వేలు, 48 మంది ముస్లిం మైనార్టీలకు రూ.3లక్షల 8వేలు, 10,516 మంది గిరిజన విద్యార్థులకు రూ.3కోట్ల 65 లక్షలు 8వేలు నగదును తల్లులు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసిందన్నారు. జగనన్న విద్యా దీవెన యాజమాన్యాలకు తల్లులు చెల్లించాలని సూచించారు. అనంతరం పాడేరు ఐటీడీఏ పరిధిలోని విద్యార్థులకు, తల్లులకు రూ.3 కోట్ల 65 లక్షల 8వేల నమూనా చెక్కును అందజేశారు. ఏటిడబ్ల్యూఓ ఎల్.రజిని, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి, పలువురు తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి.. 9 మంది అరెస్ట్

పాడేరు, మార్చి19,ప్రభాతవార్త



పాడేరు మండలం నక్కలపుట్టు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై పాడేరు ఎస్ఐ రంజిత్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.9,020 స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్టు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

## ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుకు మండల టిడిపి నాయకుల అభినందనలు

పద్మనాభం మార్చి 19 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దాము తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు మజ్జి నందీశ్వరరావు ఆదివారం విశాఖపట్నంలో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావును కలిసి సాలువా కప్పి అత్యధిక మెజార్టీతో గెలిచినందుకు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ వేపాడకు సత్కారం

మాడుగుల, మార్చి 19 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా.వేపాడ చిరంజీవిరావు విజయం సాధించిన సందర్భంగా ఆదివారం సాయంత్రం విజయవాడలోని ఉత్తరాంధ్ర జిల్లాల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న ఆఫీస్‌లో చిరంజీవి రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు తిలోదకాలు

యలమంచిలి, మార్చి 19 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు అధికారులు నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ పలుకుబడి ఉన్నవారికి స్థితిమంతులకు ఒక విధంగాను మధ్యతరగతి వారి పట్ల ఒక విధంగాను వ్యవహరిస్తున్నారు. పట్టణంలో కొత్తగా భవన నిర్మాణాలు చేపడుతున్న భవన యజమానులకు రాజకీయ అండదండలు ఉండడంతో కనీసం వారు భవన నిర్మాణాన్ని ఏ విధంగా నిర్మిస్తున్నారో.. టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన ప్లాన్‌కు లోబడే నిర్మాణం చేపడుతున్నారా లేదా అని అటుగా చూడడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఎలా నిర్మించుకుంటే అలా నిర్మించుకోవచ్చు అనే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. దీనికి ఉదాహరణ యలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్డులో ఇటీవలే కొన్ని నిర్మాణాలు చేపట్టారు. వాటికి మెయిన్ రోడ్ విస్తీర్ణ సమయంలో అడ్డుగా ఉండకూడదని ఉద్దేశ్యంతో కొంతమేర స్థలం వదిలి నిర్మాణాలు చేపట్టాలి కానీ అలా ఎక్కడా జరగడం లేదు. అదే సామాన్యుడు మధ్యతరగతి వారు భవన నిర్మాణాన్ని చేపట్టాలంటే టౌన్ ప్లానింగ్ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. పట్టణంలోని ఒకపక్క గడప గడపకి పర్యటిస్తున్న ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు రోడ్డు పక్కన ఆక్రమణలను తీసి వేయాలని అధికారులకు సూచిస్తున్నారు కానీ మున్సిపల్ అధికారులు మాత్రం కాలవ గట్టుకు ఆనుకుని కొత్తగా భవన నిర్మాణాలు చేపడుతున్న కనీసం అటుగా చూడటం లేదు. ముందుగానే భవన నిర్మాణాన్ని చేపట్టేటప్పుడు ప్లాన్ ప్రకారం నిర్మాణం చేపడుతున్నారా లేదా అనేది తనిఖీ చేస్తే ఈ అక్రమంలో జరగవు కదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. యలమంచిలి మెయిన్‌రోడ్‌లో ఒక భవనం లిఫ్ట్ పనులు శరవేగంతో జరుగుతున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్ ఫస్ట్ ఫ్లోర్ పంచాయితీ అప్రూవల్‌తో నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం రెండవ అంతస్తు మూడో అంతస్తు మున్సిపాలిటీ నిబంధనలు అనుగుణంగా నిర్మాణం చేపట్టాలి కానీ అక్కడ నిర్మాణాలు అలా జరగటం లేదు పంచాయితీలో నిర్మించిన భవనం అదే విధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. మరి ఇక్కడ మున్సిపల్ అధికారులకు ఇంత జరుగుతున్న కనీసం అటుగా చూడడం లేదు. మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి అనుకుని గురుకుల పాఠశాల సమీపంలో నిర్మాణాలు జరుగుతున్న అటుగా చూడని మున్సిపల్ అధికారులు యలమంచిలి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిని వివరణ అడగగా తాము నిబంధనలకు లోబడే వ్యవహరిస్తున్నామని మున్సిపల్ ప్లానింగ్ అధికారిగా బాధ్యతలు చేపట్టి ఐదు నెలలు అవుతుందని మునిసిపాలిటీలో బాధ్యతలు చేపట్టిన ప్పటి నుండి టౌన్ ప్లానింగ్‌లో బడే నిబంధనలను పాటించే విధంగా చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు.

## పిచ్చుకే కదాని నిర్లక్షం చేయకండి..

### పర్యావర్ణ సమతుల్యతకు పిచ్చుకల ఆవశ్యకతను గుర్తించండి

### -నేడు అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం

వి.ఆర్.పురం, మార్చి 19, ప్రభాతవార్త

పల్లె జీవనంలో రైతన్న నేస్తంలో ఒకటైన కిచు కిచు పిచుకలు రాను రాను కనుమరుగవుతున్నాయి. ఇది నమ్మలేకున్న నిజం, అక్షర సత్యం. పిచ్చుకే కదాని పిచ్చుకలను నిర్లక్షం చేయకండి. పర్యావర్ణ సమతుల్యతలో పిచ్చుకలు ఎంతో అవసరం. వాటి ప్రాధాన్యతను గుర్తించండి. ఒకప్పుడు ఎక్కడ చూసినా మన పెరటి పక్షులు పిచుకల కూనిరాగాలే వినిపించేవి. ఇప్పుడు ఆ దృశ్యాలు, సన్నివేశాలు అరుదుగా మారాయి. పిచ్చుకుల కిచ కిచలు వినాలన్న, ఆ దృశ్యాలు చూడాలన్న ఇప్పుడు కనిపించని పరిస్థితి నెలకొంది. ఎక్కడో అరుదుగా కనిపించే పిచ్చుకలను అలా చూసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకోవాల్సిన పరిస్తితి ఇప్పుడు దాపురించింది. పిచ్చుకుల సంతతి రోజు రోజుకు తరిగిపోతుండటం పక్షి ప్రేమికులనేకాదు, శాస్త్రవేత్తలను సైతం ఇప్పుడు ఆందోళనకు గురిచేస్తుంది.

**రైతన్న నేస్తం పెరటి పక్షి పిచ్చుక.........**

పిచ్చుక రైతన్న నేస్తం. ఇది రైతన్నలు గుర్తించలేకపోతున్న పచ్చి నిజం. పిచ్చుక ఓ అద్భుత యంత్రం. ఒకప్పుడు పంటలకు క్రిమి సం హారక మందులు వాడేవారు కాదు. అసలు వాటి తయారినే అంతగా ఉండేది కాదు. రైతులు తమ పంట పొలాలకు పిచ్చుకలను అలువాటు చేసేవారు. వాటికి ఆహారం పెట్టి మంచిక చేసుకోవటం కోసం పంటపొలాల్లో వరి కంకులు, జొన్న కంకులు, సజ్జ కంకులు ఇలా తమకు అందుబాటులో ఉండే కంకులను తోటల్లో చెట్లకు అక్కడక్కడ వ్రేలాడదీసేవారు. దీంతో పిచ్చుకలు రైతన్న నేస్తాలుగా ఉండేవి. పంటలను నాశనం చేసే చీడ పీడలు పురుగులను తింటు పంటలను రక్షించేవి.

**పిచ్చుక సగటున 20 నుండి 100 కీటకాలను చంపి తింటుంది...**

పిచ్చుక ఓ కీటక నాసిని యంత్రం అని ముందే చెప్పుకున్నాం. ప్రతీ రోజు పిచ్చుక సుమారు 20 నుండి 100 కీటకాలను చంపి తన ఆహారంగా తింటుంది. అంటే కీటకాలను పిచ్చుకలు యంత్రాల్లా వేరేయగలవన్నమాట. అయితే క్రిమి సంహారక మందులకు అలువాటు పడ్డ రైతన్నలు తమ పైర్లపై అడ్డగోలుగా మందులను పిచికారి చేస్తున్నారు. కీటకాలనే ఆహారంగా తీసుకునే మన నేస్తాలు పిచ్చుకలు విష ప్రయోగానికి మరణించిన కీటకాలను తిని అవి మృత్యువాత పడుతున్నాయి. అంటే రైతన్నలు తమకు తెలియకుండానే తమ నేస్తాలైన పిచ్చుకలను చంపుకుంటూ వాటి సంతానోత్పత్తి తగ్గిపోవటానికి కారణమవుతున్నారు.

**అభివృద్ధి మాటున అంతరిస్తున్న పెరటి పక్షి.....**

ఒకప్పుడు ఎక్కడపడితే అక్కడ పూరిళ్లు ఉండేవి. చెట్లు పొదలకు కొదవ ఉండేది కాదు. పిచ్చుకలు పూరిళ్లలో, చిన్న చిన్న చెట్లపైన గూళ్లు కట్టుకొని ఎంచక్కగా సంతాన అభివృద్ధి చేసుకునేవి. పెరిగిన అభివృద్ధి మాటున పూరిళ్లు పూర్తిగా కనుమరుగయ్యాయి. చెట్ల నరికివేత విపరీతంగా పెరిగిపోయింది. ఫలితంగా పిచ్చుకల ఆవాసాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెరిగిన టెక్నాలజీకి విపరీతంగా సెల్ టవర్లు వచ్చిపడ్డాయి. కనుమరుగవుతున్న పూరిళ్లు, తరిగిపోతున్న చెట్ల మాటున పిచ్చుకల ఆవాసాలు దెబ్బతిని వాటి సంతానోత్పత్తి ఒకవైపు దెబ్బతింటుండగా, మరోవైపు సెల్ టవర్ల తరంగాలు పిచ్చుకుల జీవన సరళిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

**పిచ్చుక జాతి అంతరిస్తే.. మానవజాతి మనుగడకు ప్రమాదమే......**

మనిషికి హాని తలపెట్టే చిన్న చిన్న క్రిములు, వైరస్, బ్యాక్టేరియాను పిచ్చుకలు సులువుగా అంతంచేసి, వాటి బారి నుండి మనల్ని కాపాడుతుంటాయన్నది అందరికి తెలియని నిజం. ఇప్పటికే అనేకరకాల బ్యాక్టీరియాలు, కరోనా లాంటి వైరస్‌లు మనిషిపై దాటిచేసి మరణ మృదంగం సృష్టించాయి. భవిషత్‌లో ఇంక ఎలాంటి బ్యాక్టీరియాలు, వైరస్‌లు, క్రిమీ, కీటకాలు పుట్టకొస్తాయో చెప్పలేని పరిస్థితి. అలాంటి వైరస్‌లు, బ్యాక్టీరియా, క్రిమీ, కీటకాలను అంతంచేసే, మన నేస్తాలు పిచ్చుకలను మనం కాపాడుకోకపోతే, మన మనుగడకు ప్రమాదమేనన్న సత్యాన్ని గ్రహిద్దాం. ప్రకృతి సమతుల్యతలో పిచ్చుకలు భాగస్వాములని తెలుసుకుందాం. పిచ్చుకులకు కూసంత నీరు పెట్టి, దోసెడంత గిజ్జలు పోసి వాటి ఆకలి దప్పులు తీరుద్దాం. మన పెరట్లో పిచ్చుకలు ఆవాసాలు ఏర్పాటుచేసుకొని, అవి వాటి సంతానోత్పత్తి చేసుకోవటానికి వీలు కలిగిద్దాం..! నేడు అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం సంధర్భంగా ప్రభాతవార్త పాఠక దేవుళ్ళకు అందిస్తుంది ఈ ప్రత్యేక కధనం.

## దేవరాపల్లిలో అనుమానస్పద స్థితిలో యువకుని మృతి

మాడుగుల, మార్చి 19 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి శారదా నది ఒడ్డున చెట్టుకు ఉరివేసుకుని అనుమానస్పదలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. ఈ మేరకు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి జరిగిన పోలీసులు ఆత్మహత్య పాల్పడ్డ యువకుడు దేవరాపల్లి మండల కేంద్రం గాంధీ వీదికి చెందిన 27 ఏళ్ల జామి సింహాచలం నాయుడు అవివివాహితుడుగా గుర్తించారు. ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న యువకుని ఆత్మహత్యకు గల కారణాలు పూర్తి వివరాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది అసలు నిజంగా యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా, లేక ఏదైనా సంఘటన చోటు చేసుకుందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యులు కూడా ఈ సంఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు అర్థం కాలేదని అంటున్నారు. మృతుడికి తల్లితో పాటు తమ్ముడు కూడా ఉన్నారు. కేసు నమోదు చేసిన దేవరపల్లి పోలీసులు దేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు.

# చల్లని తల్లి శ్రీ నూకాలమ్మ

– అమ్మవారిని దర్శించుకున్న విక్రమ్ దంపతులు, జనసేన నాయకులు అయ్యాలు



**విజయనగరం, మార్చి 19 ప్రభాతవార్త :**

స్థానిక మంగళవీధిలో కొలువైన చల్లని తల్లి శ్రీ నూకాలమ్మ అమ్మ వారిని శ్రీకాకుళం, పార్వతీపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జి అవనాపు విక్రం, ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతులు దర్శించుకున్నారు. 65వ వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్ళిన భావన, విక్రం దంపతులకు ఆలయ నిర్వాహకులు ఆలయ సంప్రదాయానుసారం స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అంద జేశారు. ఈ సందర్భంగా వైసిపి యూత్ వింగ్ జోనల్ ఇన్‌ఛార్జి అవనాపు విక్రం మాట్లాడుతూ ఏ కార్యక్రమం తలపెట్టినా నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం తమ కుటుంబానికి అలవాటని, వారికోత్సవాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గురాన అయ్యాలు, కార్యదర్శి యడ్ల రాజేష్, ఇతర కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ముత్యాలమ్మ తల్లికి కీర్తి ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ప్రతియేటీ అమ్మవారిని దర్శించకుని, పసుపు కుంకుమలు, వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి కృపలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భావన విక్రమ్ ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ చిరంజీవిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, మార్చి 19 ప్రభాతవార్త :**

టీడీపీపార్టీ బలపరిచిన పట్ట భద్రుల ఎమ్మెల్సీగా గెలుపొందిన వేపాడ చిరంజీవిని ఆదివారం విశాఖ లోని తెలుగుదేశంపార్టీ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈమేరకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో బాగంగా ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జులు,ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ కలిసి భారీ ర్యాలీ నిర్వహించి బీచ్ రోడ్డులో నున్న ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ,కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కె.శివ,ఎస్.కోట నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు డెక్కా ఈశ్వరరావు, టీడీపీ నేతలు పొట్నూరు వెంకటరత్నాజీ,బంగారు రమేష్,అర్జునరావు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



– డిప్యూటీ సీఎం రాజన్న దొర

**సాలూరు, మార్చి 19 ప్రభాతవార్త :**

అకాల వర్షాల పడుతుండడంతో జిల్లా లోని ఉన్నతాధికారులు తగు జాగ్రత్తలు తీసు కోవాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు ఫోను ద్వారా పలు సూచనలు చేశారు. శాసనసభ సమావేశాల్లో పాల్గొన డానికి డిప్యూటీ సీఎం విజయవాడలో ఉన్నందున ఆదివారం ఫోన్ ద్వారా జిల్లాలోని అధికారులు అందరినీ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత రెండు రోజులుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో కుండపోతగా వర్షం పడడటంతో వాగులు, వంకలు నిండిపోయి ప్రజలు ఇబ్బందు పడకుండా, ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధి కారులను అప్రమత్తం చేశారలని సాలూరు పట్టణ డిప్యూటీ సీఎం కార్యాల యం నుండి స్థానిక విలేకరులకు సమాచారం అందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో వైకాపాలో దడ



**గరివిడి, మార్చి 19 ప్రభాతవార్త :**

జగన్మోహన్‌రెడ్డి సర్కార్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజావ్యతి రేకత చవిచూసినా పొగర బోతు వ్యాఖ్యలు చేస్తూ సవాల్ చేయడం జగన్మోహన్‌రెడ్డికి తగదని చీపురుపల్లి నియో జకవర్గ జనసేన నాయకుడు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరి నాయుడు అన్నారు. నాలుగేళ్ళ పాలలో జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అన్ని రంగాల ప్రజల్ని మోసం చేశారని ఆయన దుయ్య బట్టారు. ప్రజ్యాతిరేకత మూట గట్టుకున్న జగన్మోహన్‌రెడ్డి విద్యాదీవెన సభలో చేసిన సవాల్ వాఖ్యానాలు రోత పట్టిస్తున్నా యన్నారు. 2024 ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు బుద్ధి చెబుతారని ఆయనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు వైకాపాలో దడ పుట్టిస్తుందని, బయటకు మేకపోతు గాంబీ ర్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. పేదల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే మీట నొక్కుడు జగన్ ప్రజాదరణ ఉంటే ఎన్ని పొత్తులున్నా మీకు భయమెందుకు, ప్రజాదరణ కోల్పోయే భయంతో మీ గొంతు తడపబడుతుందన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు అడ్డాల రామచంద్రరాజు, విసినిగిరి శ్రీను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.


# వైసీపీ సీనియర్ నాయకుడు మృతి



**మక్కువ, మార్చి 19 ప్రభాతవార్త :**

మండలంలో దబ్బగడ్డ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తుల తిరుపతి నాయుడు గుండె పోటుతో శనివారం రాత్రి హఠాన్మరణం చెందారు. మరణవార్త తెలిసిన వెంటనే మక్కువ మండలం జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావునాయుడు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగు నాయుడు, కార్యకర్తలు పెద్దఎత్తున దెబ్బగెడ్డ గ్రామానికి చేరుకుని నివాలర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంచి వ్యక్తిని కోల్పోయిందని తన కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామన్నారు.

# వామపక్ష పార్టీల నాయకుల గృహ నిర్బంధం



**పార్వతీపురం, మార్చి 19 ప్రభాతవార్త :**

అంగన్వాడీ జీతాలు పెంచాలని, పనిభారం తగ్గించి, ఫేస్‌యాప్ రద్దు చేయాలని, ప్రభుత్వ నిర్బంద జీవో నెంబర్ 1 రద్దు చేయాలని ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు తమ నిరసనలు తెలియజేసేందుకు సోమవారం తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసు పోలీసులు నాయకులను గృహ నిర్బంధం చేయడాన్ని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి రెడ్డి వేణు ఖండించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యల పరిష్కారం చేసి తెలంగాణ కంటే అదనంగా అంగన్వాడీలకు జీతం పెంచుతామని హామీ ఇచ్చిన సంగతి మరిచిపోయిందన్నారు. ప్రభుత్వం నిర్బంధానికి పూనుకోవడం సిగ్గుచేటన్నారు. విద్యావంతులు గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుద్ధి చెప్పినా జగన్ ప్రభుత్వానికి చలనం లేదని ఈ ప్రభుత్వ ప్రజ్యాతిఏక చర్యల్ని ప్రజలంతా ఖండించాలని కోరారు. అలాగే బలవంతంగా పోరాటాలను అణచివేస్తే ప్రజలు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని సీపీఎం పార్టీ హెచ్చరిందన్నారు. పిపిఎం

# పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహించాలి



**విజయనగరం, మార్చి 19 ప్రభాతవార్త :**

తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు, క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. జిల్లాకు చెందిన ఫెన్సింగ్ క్రీడా కారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కన బరిచి జాతీయస్థాయిలో జరిగే ఫెన్సింగ్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావడంతో ఆదివారం జిల్లా చీఫ్ కోచ్ డి.వి.చారి ఆధ్వర్యంలో వీరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి ఈశ్వర్ కౌశిక్, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డైరెక్టర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంగం రెడ్డి బంగారు నాయుడులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మీడియాతో మాట్లాడుతూ క్రీడలు పిల్లల ఎదుగుదలకు ప్రాణవాయువు లాంటిదన్నారు. ఆటలు పిల్లల్ని ఉత్సాహంగా ఉంచుతాయన్నారు. వారిలో పోరాట స్ఫూర్తిని కలిగిస్తాయని, ఉత్సాహాన్ని ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకు, విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకున్న యువతకు వారి ప్రతిభ ఆధారంగా ప్రబుత్వ రంగంలో అవకాశాలు పొందవచ్చన్నారు. ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు మహారాష్ట్ర పూణేలో జరగనున్న జాతీయస్థాయి సీనియర్ ఫెన్సింగ్ పోటీలకు వీరు హాజరవుతున్నట్లుగా తెలిపారు. ఫెన్సింగ్ క్రీడాకారులకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దృష్టికి తీసుకువెళ్లి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి విజయనగర ఖ్యాతిని మరింత ఇనుమటింప జేయాలన్నారు. జిల్లా చీఫ్ కోచ్ డివి చారి ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల మార్చి 10, 11,12 వ తేదీలలో కాకినాడలోని ద్రోణ అకాడమీలో తొమ్మిదవ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజయనగరం జిల్లాకు చెందిన నలుగురు క్రీడాకారులు మెడల్స్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిదన్నారు. రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో పురుషుల విభాగంలో ఒక కాంస్య పత కాన్ని టీము కైవసం చేస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో సిల్వర్ మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలలో అర్హత సాధించిన వారిలో డి.నీలిమ, పి.భవజ్ఞ సిల్వర్ మెడల్ సాధించగా, పి.బాలరాజు, సిహెచ్ పల్లవి రజత పతకం సాధించారు. రాష్ట్రస్థాయి టీమ్‌లో రజిత పతకం సాధించిన వారిలో పి.సంపత్, అనిల్ గాంధీ, సంపత్ సాహో ఉన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ఎం.సతీష్ కుమార్ కోచ్‌లు వ్యవహరించారు.

# పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపిన శత్రుచర్ల



**కురుపాం, మార్చి 19 ప్రభాతవార్త :**

పట్టభరదుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహాయసహకారాలు అందించిన వారందరికీ ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు, కురు పాం టీడీపీ ఇన్‌ఛార్జి తోయక జగదేశ్వరి ఓటు వేసిన పట్టభద్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం చినమేరంగిలో తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 13వ తేదీన జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ కోసం ఎంతో ఉత్సాహంగా పనిచేసిన నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులకు ఎంతో అభిమానంతో టీడీపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన పట్టబద్రులకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పేరు పేరున హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఇంకా రాబోయే సాధారణ ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పనిచేసి టీడీపీ పార్టీ అధికారం చేపట్టేందుకు గాను తద్వారా మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపినందుకు అందరూ బాగస్వాములు కావాలని వారు కోరారు.

# టెన్త్ విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



**విజయనగరం, మార్చి 19 ప్రభాతవార్త :**

కనకపాకలో తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఆదివారం నవజీవన్ పూర్ చిల్డ్రన్, ఓల్డేజ్‌హోమ్ పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల నిమిత్తం కావలసిన స్టేష నరీని అందించడమైంది. అట్టలు, స్కేల్, కంపార్స్ బాక్స్, పెన్నులు, పౌష్టిక హారంగా పప్పుండలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి విజయనగరం జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీ మజ్జి కృష్ణారావు, అన్నదాత సుఖీభవా సంస్థ వ్యవస్థాపకులు కాంచన, ఓల్డేజ్‌హోమ్ నిర్వాహకులు శ్రీను, సామాజిక కార్యకర్త ఆబోతుల రమణ, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డేపల్లి రామ కృష్ణారావు, ఉపాధ్యా యులు కృష్ణా పాల్గొన్నారు. ముఖ్యఅతిధి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమ యాన్ని సద్వినియోగ పరచుకుని బంగారు బాట వేసుకోవాలని, పెద్దలపట్ల గౌరవంతో మెలగాలని, మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని కోరారు.


# అంగన్వాడీ అధ్యక్షురాలు హౌస్ అరెస్టు



**సాలూరు, మార్చి 19 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఉన్న అంగన్వాడి వర్కర్ల న్యాయమైన కోరిక లు తీర్చాలని విజయవాడలో జరగబోవు అంగన్వాడీ మహా ధర్నాకు వెళ్లకుండా ఆదివారం ఉదయం అంగన్వాడి అధ్యక్షురాలు బలగ రాధను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అంగన్వాడి అధ్యక్షురాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి మహా ధర్నా విఫలయత్నం చేయడానికి అక్రమంగా ఇలా హౌస్ అరెస్టు చేయడం దారుణమన్నారు. రోజురోజుకు పెరుగుతున్న అధిక ధరలతో చాలీచాలని జీతలతో అంగన్వాడీలు ఇబ్బం దులు పడుతున్నారని అందువలన జీతాలు పెంచమని న్యాయంగా కోరుతున్నామన్నారు. ప్రభుత్వం రోజుకో యాప్‌ను పెడుతూ పని ఒత్తిడి భారంతో మానసిక ఆవేదన చెందుతున్నామని పలు విషయాలు తెలిపారు. అంగన్వాడీ మహా ధర్నాలో పాల్గొనకుండా అక్రమ అరెస్టు చేసినందుకు ఇలాంటి చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# ఎమ్మెల్సీ వేపాడ కు శుభాకాంక్షలు తెలిపిన కరణం



**గజపతినగరం మార్చి 19 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధిం చిన వేపాడ చిరంజీవిరావు ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివ రామకృష్ణ ఆదివారం విశాఖ పట్నంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయము నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ క్యాడర్లో రెట్టింపు ఉత్సాహం నింపిందని, నియోజవర్గంలో ఓసారి పర్యటించాలని ఈ సందర్భంగా కోరారు. నిరుద్యోగ యువత కోసం శాసనమండలి లో బలమైన వాణి వినిపించాలని అభ్యర్థించారు. ఇదే స్ఫూర్తితో పార్టీ నాయకులు, కార్యకర్తలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పనిచేయాలని ఈ సందర్భంగా శివరామకృష్ణ కోరారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
సోమవారం, 20 మార్చి 2023

# జగన్ మూడు రాజధానుల విధానం

## ఓ పిట్ట కథ



– నిగ్గు తేల్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు..!

– మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు

**బొబ్బిలి, మార్చి 18 (ప్రభాత వార్త) :**

ఉత్తరాంధ్రతో పాటు తూర్పు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఫలితాలతో ముఖ్యమంత్రి జగన్‌కు కనువిప్పు కలగాలని మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. పట్టభద్రులు రాజ్యాంగ స్ఫూర్తిని విలువలను జగన్‌కి తమ ఓటుతో తెలియజేసారని సుజయ్ తెలిపారు. జగన్ అరాచకాలు, విధ్వంసక చర్యలతో పాలన సరికాదని ఓటరు సరైన రీతిలో స్పందన తెలిపారన్నారు. మూడు రాజధానాలంటూ మోసం చేసే ప్రకటనలు జగన్ ప్రభుత్వం ఎంతగా చేసినా ఉత్తరాంధ్ర ఓటర్లు ఈ ఎన్నికల ఫలితాలతో బుద్ధి చెప్పారని సుజయ్ స్పష్టం చేశారు. అటు తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల సహితం, జగన్ మోసకారి ప్రకటనలపై ఓటుతో తగిన రీతిలో స్పందించారని సుజయ్ అన్నారు. జగన్ మూడు రాజధానుల మూడు కళ్ళ సిద్ధాంతం అంతా కపటనాటకమేనని ఉత్తరాంధ్ర వాసులతో పాటు రాయలసీమ ఓటర్లు సహితం తమ ఓటుతో స్పందించారని మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు. ప్రధానంగా పశ్చిమ రాయలసీమలో భాగమైన ముఖ్యమంత్రి సొంత అడ్డ పులివెందుల కడపలో కూడా జగన్‌పై వ్యతిరేకత మొదలైందనే విషయం ఈ ఎన్నికలు రుజువు చేయసాయని సుజయ్ అన్నారు. జగన్ విద్యాంసక చర్యలు, తుగ్లక్ నిర్ణయాలు అస్తవ్యస్త పాలనపై జగన్ సొంత ప్రాంత వాసులు ఓటుతో స్పంచిన తీరు అభినందదాయకమని రంగారావు తెలిపారు. తాజాగా విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ ఓ బోగస్ సమ్మిట్‌గా ఉత్తరాంధ్రవాసులు నమ్ముతున్నారనే వాస్తవం పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని సుజయ్ అన్నారు. వైసీపీ నేతలు ఎన్ని ప్రలోభాలకు ఓటర్లను గురిచేసినా ఎంతగా భయపెట్టినా తమ మనసులో వేదనను ప్రజలు ఓటుతో ప్రభుత్వానికి తెలియజేసారన్నారు. జగన్ ప్రభుత్వం రాజ్యాంగానికి విలువనిస్తూ పాలన సాగించాలన్నారు. ప్రస్తుత పట్టభద్రుల ఫలితాలు భవిష్యత్తు ఎన్నికల ఫలితాలను నిర్దేశించనున్నాయని సుజయ్ కృష్ణ రంగారావు స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీలుగా విజయం సాధించిన చిరంజీవిరావుకు, శ్రీకాంత్‌కు, రామ్‌గోపాల్‌కు అభినందనలు తెలియజేసారు. ఈ విజయం రాష్ట్రంలో అన్ని వర్గాల్లోను ఆనందింపజేసిందని సుజయ్ తెలిపారు. ఈ విజయంతో రాబోయ్ ఎన్నికలకు సిద్ధం కావాలని తెలుగుదేశం క్యాడర్‌కు ఆయన పిలుపునిచ్చారు.

# అంగన్వాడీల గృహ నిర్బంధాన్ని ఖండించండి



**రామభద్రపురం, మార్చి 19 ప్రభాతవార్త :**

అంగన్వాడి సెంటర్లకు గత 2 సంవత్సరాల నుంచి మా సొంత డబ్బు లతో కరెంట్ బిల్లులు కడుతున్నాం. కట్టిన కరెంట్ బిల్లులు చెల్లించండని పిఒకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పరి ష్కారం కాలేదు. మేము గత నాలుగైదు నెలలు నుండి కరెంట్ బిల్లులు మా వద్ద డబ్బులు లేక చెల్లించలేదు. విద్యుత్ అధికారులు మళ్లీ సెంటర్లకు కరెంట్ బిల్లులు వేల రూపాయలు బకాయిలు ఉన్నాయని షోకాజు నోటీసులు పంపిస్తున్నారు. బిల్లులు కట్టకపోతే మీటర్లు తొలగిస్తున్నారు. ముఖ హాజరు పెట్టి జీతాలకు లింకు చేస్తున్నారు. కనీస వేతనాలు ఇవ్వడం లేదు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గాడ్యూటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి, అలాగే సెంటర్లకు గుడ్లు, పాలు, వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు సక్రమంగా రావడంలేదని లబ్ధిదారులు మా సెంటర్లకు వచ్చి నిలదీస్తున్నారని అన్నారు. ఇవి సప్లై చేసే కాంట్రాక్టర్ అవినీతా, ప్రభుత్వం సరఫరా చేయట్లేదా మాకు అర్థం కావడం లేదు. ఈ సమస్యలపై ఛలో విజయవాడ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపుమేరకు విజయవాడ వెళుతుంటే ప్రభుత్వం గృహ నిర్బంధానికి పాల్పడుతుందనిదీనిని ప్రజలందరూ ఖండించాలని ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులపై దాడిని ప్రజాస్వామ్యవాదులందరూ వ్యతిరేకించాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జి.లక్ష్మి, మర్రాపు చిన్నమ్మలు, యాల్ల సరోజినమ్మ కోరారు.

# కూన రవికుమార్ క్షమాపణ చెప్పాలి



**విజయనగరం,మార్చి 19 ప్రభాతవార్త :**

విజయనగరం జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆది వారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దాడ మధుయాదవ్ తదితరులు మాట్లాడుతూ ఇటీవల మాజీ విప్ (శ్రీకాకుళం) కూన రవికుమార్, ఉత్తరాంధ్ర మంత్రులు గొర్రెలు కాసే వారి కన్నా హీనమనీ మాట్లాడ్డాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి మాటలు వలన యాదవుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని కులవృత్తిని దైవంగా భావిస్తు న్నామని తెలిపారు.అటువంటి వృత్తిపై కూన రవికుమార్ తప్పుడు వ్యాఖ్యలపై యాదవులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని, ఈ సందర్భంగా హెచ్చరించారు.జిల్లా యాదవ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గదుల సత్యలత యాదవ్ మాట్లాడుతూ కూన రవికుమార్ మతిభ్రమించిన మాటలు సభ్య సమాజంలో ఎవరు హర్షించరని సభ్యత గల నాయకుడువైతే తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా యాదవ సంఘం నాయకులు అప్పారావు యాదవ్ జిల్లా లీగల్ కన్వీనర్ గువ్వల తిరుపతిరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో రోటరాక్ట్ రక్తదాన శిబిరం



**విజయనగరం కలెక్టరేట్,మార్చి 19 ప్రభాతవార్త :**

రానున్న వేసవికాలంలో రక్త నిల్వల కొరతను అధిగమించేందుకు రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని ధర్మపురి రోటరాక్ట్ క్లబ్ సభ్యులు తెలిపారు. విజయనగరం రోటరీ క్లబ్ నేతృత్వంలో ఆదివారం ధర్మపురిలో రోటరాక్ట్ క్లబ్ సభ్యులు రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు బాలి చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి బాలి సాయి తదితరులు మాట్లాడుతూ వేసవిలో రక్తనిల్వలు కొరతతో పాటు గర్భిణీ స్త్రీలకు, ఆపదలో ఉన్న వారికి రక్తం అవసరం ఎంతో ఉందని ఈ మేరకు శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో సుమారు 25 మంది రక్తదాతలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. రోటరీ బ్లడ్‌బ్యాంకు వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. రోటరీ క్లబ్ సభ్యులు క్రిష్ణగోపాల్ అగర్వాల్, మనోజ్, టి.ఎల్.ఎన్.మూర్తి, రాధికారాణి, రోటరాక్ట్ సభ్యులు శంకర్, అశోక్, పవన్, శేఖర్, దివ్య, సంజన, కాంచన, సుప్రియ, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏన్నాళ్ళు ఈ కష్టాలు హామీలకే పరిమితం



**కురుపాం, మార్చి 19 ప్రభాతవార్త :**
దశాబ్దాల పూర్తవుతున్న నాగావళి నదిఒడ్డు తూర్పు వైపున ఉన్న గ్రామాల ప్రజల కష్టాలు కష్టాలగానే మిగిలాయి. నాడు నాగూరు, నేడు కురుపాం నియోజకవర్గం ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రజలు కష్టాలు రాజకీయ నాయకుల ఎన్నికల ప్రకటన్లకే పరిమితమయ్యాయి. నాగావళి నది ఏరు ఒడ్డున ఉన్న ప్రజలు కొమరాడ వెళ్ళాలంటే పడవపై వెళ్ళి అవతల ఒడ్డికి కొమరాడ వెళ్ళాల్సిందే. ఒడిశా రాష్ట్రంలో రాయగడ ప్రాంతాల్లో చినుకు పడితే చాలు నది పొంగిపొర్లుతుంది. అది గమనించి వెళ్లక పోతే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. 1999లో ఇదే పరిస్థితి ఏర్పడింది. పడవ ఎక్కి అవతల ఒడ్డుకి బయలుదేరారు. అదే సమయంలో చినుకు ప్రారంభమైంది. అప్పటికే ఒడిశా రాయగడ ప్రాంతంలో బారీ వర్షం పడుతుండటంతో నదిలో నీరు పొంగిపొర్లి వచ్చింది. అప్పటికే పడవ నది నడిబొడ్డుకి చేరింది. అంతే పడవ బోల్తా పడింది. అందులో ఉన్న ప్రయాణీకులు కేకలు వినడం తప్ప ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి. ఆ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అప్పటికి గాని పాలకులలో చలనం రాలేదు. అప్పటి ఎం.పి వైరచర్ల ప్రదీప్ దేవ్ సంఘటన స్థలానికి వెళ్ళి వంతెన నిర్మాణానికి ప్రతిపాదన పెట్టారు. ఐదేళ్ళ తరువాత దానికి కదలిక వచ్చింది. నదికి ఇరువైపుల ఉన్న కొమరాడ మండలానికి ఉన్న పాలెం, మాదలంగి, కొట్టు, గుణతటిలోసు, దళాయిపేట, తోడుం, లాబేష్ ఇలా తొమ్మిది గ్రామ పంచాయతీల ప్రజల ఆశలు చిగురించాయి. అప్పట్లో గిరిజన సంక్షేమశాఖ పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలుశాఖల మధ్య ఈ వంతెన పనులు ఎవరూ చేపట్టాలని సందిగ్ధత ఏర్పడింది. చివరకు పంచాయతీరాజ్‌శాఖ పనులు చేపట్టింది. వంతెన పనులు పూర్తవుతున్న సమయంలో నది మధ్యన రెండు పిల్లర్లు తుఫాన్‌తో భారీ వర్షాలు కురవటంతో కొట్టుకుపోయాయి. దీంతో పనులు దశాబ్దాల దాటిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. అప్పటి నుంచి ప్రణాళిక వ్యయం మారటంతో ప్రజల ప్రాణాలకు సవాల్‌గా మారింది. వర్షకాలం వచ్చిందంటే యేటి ఒడ్డు ప్రజలు కష్టాలు వర్ణ్ణాణాతీతం. ఎన్నికలు వచ్చేటప్పుడు నుంచి ఏలిన ప్రజాప్రతినిధులకు ఎన్నికలు వాగ్దానాలుగా మిగిలింది. ప్రజల ప్రాణాలు బలవుతున్న వంతెన గుర్తుకు రావట్లేదు. ఇలా కర్ణుడు చావుకి వంద కారణాలు అనే



చందంగా ఈ వంతెన మిగిలింది. 2014లో ఎమ్మెల్యే ప్రస్తుతం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి తన ఎన్నికల వాగ్దానంలో భాగంగా అసెంబ్లీలో తన వాణి వినిపించారు. అప్పట్లో ఆమె ప్రతిపక్షం ఎమ్మెల్యే కొనసాగడంతో కొంత నిధులు అప్పటి టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది.

ప్రణాళిక వ్యయం పెరగడంతో కాంట్రాక్టర్ ముందుకు రావడానికి కొంత వెనుకంజ వేశారు. అయినప్పటికీ పనులు తూతూ మంత్రంగానే జరిగాయి. మళ్ళీ 2019లో జరిగిన ఎన్నికల్లో ఎప్పటిలాగే ఎన్నికల వాగ్దానం చేశారు. తాము గెలిస్తే ఈ వంతెన పూర్తి చేస్తామని అన్ని పార్టీల వారు ఎన్నికల హామీని కురిపించారు. పాముల పుష్పశ్రీవాణి మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగాను, గిరిజన మంత్రిగా అయ్యారు. ప్రజలు మళ్ళీ ఆశలు చిగురించాయి. ఆ చాలీచాలని నిధులతో వంతెన పనులు చేసేందుకు తనకు సాధ్యం కాదని కాంట్రాక్టర్ చేతులు ఎత్తేశారు. ఎన్నికలు జరిగి మూడున్నరేళ్ళు పూర్తవుతున్న ఈ వంతెన ఇప్పటికైనా పూర్తవుతుందా అనేది ప్రజల్లో సందేహంగానే మిగిలిపోతుంది. పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పాములు పుష్పశ్రీవాణి చెబుతున్నప్పటికీ ఇప్పటికే పనులు ప్రారంభం కాకపోవటం వల్ల కలగానే మిగిలిపోతుందా మా కష్టాలు ఇంకెన్నాళ్లు అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పూర్తి చేయాలని కోరుకుంటున్నారు.

## అధిక వర్షాలకు మొక్కజొన్న పంటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**పాచిపెంట, మార్చి 19 ప్రభాతవార్త :**
మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు వల్ల మొక్కజొన్న పంటకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి.తిరుపతిరావు పలువురు రైతులకు సూచించారు. మండలంలో చాలా గ్రామాల్లో మొక్కజొన్న పంట వేసిన రైతులు చాలావరకు మొక్కజొన్న పంటకోతకు వచ్చిందని 50 శాతం వరకు పంట కోత కూడా పూర్తయిపోయిందని ఈ పంటకు అధిక వర్షాల వల్ల ఎలాంటి నష్టం లేదని కాకపోతే కొన్నిచోట్ల ఆలస్యంగా నాటిన మొక్కజొన్న పంట ఉందని గాలులు అధికంగా లేకపోవడంతో ఈ పంటకు కూడా నష్టం జరగలేదని కాబట్టి చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకుని పంటను కాపాడుకోవచ్చని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. ప్రస్తుత రబీ కాలంలో మండలంలో 3342 ఎకరాలు మొక్కజొన్న సాగులో ఉందని సుమారుగా ఆలస్యంగా నాటిన మొక్కజొన్న ప్రస్తుతం 55 నుండి 60 రోజులు వయసులో ఉందని దీనిలో నీరు నిల్వ ఉంటే ముందుగా నిల్వ నీరు పోయే సదుపాయం కల్పించాలి. వీలైతే వరుసల మధ్యలో గొప్పు తవ్వించాలి. ఎకరానికి 50 కేజీల యూరియా 15 నుండి 20 కేజీల పొటాష్ కలిపి వేసుకోవాలి. వర్షాలు తగ్గిన తర్వాత వచ్చే వేడిమికి తెగుళ్ల ఆశించే అవకాశం ఉన్నందున ఎకరానికి 200 మిల్లీలీటర్ల ట్రాఫిక్ ఒనజోల్ మరియు 200 ఎం ఎల్, ఇమీడా క్లోప్రిడ్ పిచికారి చేసుకోవడం ద్వారా రసం పీల్చు పురుగులను, ఆకు ఎండు లేదా ఆకు మచ్చ తెగుళ్లను నివారించుకోవచ్చన్నారు. రైతులకు ఈ విషయాలను తెలియజేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. కోసేసి తడిచిపోయిన గింజలపై, మొలకెత్తకుండా ఉండాలంటే ఐదు శాతం గడ్డ ఉప్పు, ద్రావణాన్ని పిచికారి చేసుకుని ఎండ ఎక్కిన వెంటనే ఆరబెట్టుకోవాలని, దీనివలన మొలక రాకుండా వారం రోజులు పాటు నిల్వ చేసుకోవచ్చు అని తెలిపారు. ప్రస్తుతం ఆలస్యంగా నాటిన మొక్కజొన్న మతుమూరు పాంచాలి కొటికి పెంట రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉందని ఇప్పటికైతే ఎలాంటి నష్టం జరగలేదని వ్యవసాయ అధికారితెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు గ్రామాలలో ఉండాలని పంట నష్టం జరిగినట్లయితే వెంటనే కలెక్టర్ కంట్రోల్ రూమ్ కి తెలియజేయబడుతుందని తెలిపారు.

## కిటకిటలాడిన కోటదుర్గమ్మతల్లి ఆలయం



**వీరఘట్టం, మార్చి 19 ప్రభాతవార్త :**
మూడు రోజులు పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో అసంఖ్యాక దేవాలయ ప్రతిష్టాపకులు, అగణిత యజ్ఞ యాగ కర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో ప్రతిష్టా కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శనివారం సాయంత్రం నుంచి శ్రీకోట దుర్గమ్మ తల్లిని దర్శించుకునేందుకు అవకాశం ఇవ్వడంతో భక్తులతో పోటెత్తింది. ఆదివారం పెద్దఎత్తున వర్షం పడుతున్నప్పటికి గొడుగులతో భారీ ఎత్తున క్యూలైన్‌లో నిల్చుంటూ, ఏ మాత్రం విసుగు చెందకుండా దుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. మండల కేంద్రం వీరఘట్టంతో పాటు అనేక గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో దేవాలయం కిటకిటలాడింది. ఎటువంటి తోపులాటలు జరగకుండా పెద్దఎత్తున క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎంతో విశాలంగా, చూడముచ్చటగా నిర్మించిన ఆలయాన్ని చూసి భక్తులు పరవశించిపోతున్నారు. దుర్గమ్మతల్లికి చీరలు చూపించి కోర్కెలు తీర్చాలంటూ వేడుకుని ప్రార్ధనలు చేశారు.

**20 వేల మందికి అన్నదానం :**
శ్రీకోటదుర్గమ్మ తల్లి ప్రతిష్ట అనంతరం ఆదివారం ఎస్‌విఎల్‌ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 20వేల మందికి అన్నదానాన్ని నిర్వహించారు. 11 గంటల వరకు భారీగా వర్షం పడి అనంతరం అన్నదానం సమయానికి వర్షం కురవడం ఆగిపోవడంతో అంతా ఊపిరి పీల్చుకుని అంతా కోటదుర్గమ్మ మహిమేనంటూ భక్తులు ఆనందంతో పరవశించిపోయారు.

## స్మశాన వాటికలు నరక దామంలా దర్శనం



**రాజాం,మార్చి 19 ప్రభాతవార్త :**
స్వర్గదామంలా ఉండాల్సిన స్మశాన వాటికలు నరకదామంలా తయారయ్యాయి. మండంలోని మారిడిబాక గ్రామంలో దళిత స్మశాన వాటికకు వెళ్లాలంటే నరకానికి వెళ్ళాల్సిందేనని గ్రామస్తులు అంటున్నారు. చాలా ఏళ్లుగా ఇక్కడ ఎటువంటి సౌకర్యాలు లేక నానా అవస్థలు పడవలసి వస్తోందంటున్నారు. కనీసం నీటి సౌకర్యం కూడా లేని పరిస్థితి. ఈ గ్రామంలోనే కాకుండా చాలా ప్రాంతాల దళిత స్మశాన వాటికల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఏ ప్రభుత్వం వచ్చినా ఇదే పరిస్థితి, తక్షణమే ప్రబుత్వం స్పందించి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్స్ కింద మంజూరైన నిధులతో దళిత స్మశానవాటికలను అభివృద్ధి చేయవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## వర్షాలకు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

**పార్వతీపురం, మార్చి 19 ప్రభాతవార్త :**
వాతావరణశాఖ హెచ్చరికల మేరకు జిల్లాలో కురుస్తున్న వర్షాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, పార్వతీపురం పాలకొండ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ యంత్రాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం 08963 293046 ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్‌లో రెవెన్యూ, పోలీస్ తదితర శాఖాధికారులు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. వర్షాల వల్ల కలిగే నష్టాలు, సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పార్వతీపురంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ డివిజన్ అధికారి కె.హేమలత తెలిపారు.

## వృద్ధుల సేవలు నేటి సమాజం మరువదు

### సెట్విజ్ సీఈఓ రామ గోపాల్



**విజయనగరంటౌన్, మార్చి19 (ప్రభాత వార్త) :**
వృద్ధులు సమాజానికి అందించిన సేవలు నేటి తరం యువత మరచి పోకూడదని వృద్ధులను గౌరవంగా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా సెట్విజ్ అధికారి బి.రామ గోపాల్ అన్నారు. అట్టాడ బి.ఎన్.ఆర్. ఆశ్రమం మూడోవ వార్షికోత్సవం సంద ర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బి.ఎన్.ఆర్. ఆశ్రమంలో వృద్ధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించడం తనకి ఎంతో ఆనందం కలిగిందని గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులను ప్రభుత్వం ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి మజ్జి కృష్ణారావు మాట్లాడుతూ వృద్ధులకి సేవలు అందించడం భగవంతునికి సేవలు చేసినట్టేనని వృద్ధాప్యంలో వారు అందించే ఆశీర్వచనాలు యువతీ యువకులకు ఎంతో అవసరమని దేశాన్ని కాపాడటానికి నిరంతరం తమ ప్రాణాలను సైతం వదులుకొని రక్షణ కాసే వీర సైనికుల వలె వృద్ధులు కూడా సమాజానికి కావలసి సంపద సృష్టించారన్నారు. ఆశ్రమంలో వృద్ధులకి మంచి వాతావరణం నెలకొందని సంతోషం వ్యక్తం చేశారు. మూడోవ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త డి.ఎస్.టి.నాయుడు, సుస్మా దంపతులు వృద్ధులకి నూతన వస్త్రాలు అందచేశారు. మాతృభూమి సేవా సంఘం ఆధ్వర్యంలో పోజిటివ్ ప్రతినిధులకి పౌష్టికాహారం అందచేశారు. ఈ సమావేశంలో సమన్విత ఏజన్సీ అధినేత గోలుగూరి నాగిరెడ్డి, మాతృభూమి సేవా సంఘం ఇప్పలవలస గోపీ, విజయ పోజిటీవ్ నెట్ వర్క్ మజ్జి పద్మావతి, నరసింగరావు మాస్టారు, ఆశ్రమం నిర్వాహకుడు భీశెట్టి ఆధిబాబు, శారదా, డాక్టర్ బాల భార్గవి, డాక్టర్ భవ్య,ఆశా, సాయి, శిరీష, లోకేష్ కుమార్, దవడ కొండబాబు, మీనా, స్రవంతి, అలమండ ప్రబుత్వ ఆసుపత్రి డాక్టర్ తేజస్వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమం నిర్వాహకులు అతిధులను సత్కరించారు.

## యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా పద్మావతి ఏకగ్రీవ ఎన్నిక



**గరివిడి, మార్చి 19 ప్రభాతవార్త :**
యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గా గరి విడి మండల కుమరాం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని గొర్లె పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా యుటిఎఫ్ కౌన్సిలర్‌గా కొనసాగుతున్న పద్మావతి రాష్ట్ర యుటిఎఫ్ కౌన్సిలర్‌గా ఎన్నికవడం పట్ల గరివిడి మండల యుటిఎఫ్ నాయకులు రవికుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్య శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. యుటిఎఫ్ 48వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో పద్మావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమస్యలపై ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం దిగి వచ్చేవరకు పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు అణగదొక్కేందుకు ప్రయత్నించడం, కక్షసాధింపు చర్యలకు పాల్పడటంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు.

## 20న స్పందన రద్దు

**పార్వతీపురం, మార్చి 19 ప్రభాతవార్త :**
వర్షాల కారణంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు కారణంగా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ప్రజలు దీనిని గమనించి వ్యయ ప్రయాసలకోర్చి స్పందన కార్యక్రమానికి రావద్దని ఆయన పేర్కొన్నారు.

## రాజాం హరిజన వీధిలో చెత్త విళయతాండవం



**రాజాం, మార్చి 19 ప్రభాతవార్త :**
రాజాం మున్సిపాలిటీ పరిధిలో బొబ్బిలి రోడ్డుకు ఆనుకొని ఉన్న పెద్దహరిజన వీధిలో సుమారుగా నాలుగు రోజుల నుంచి మంచినీటి భావి వద్ద చెత్త విళయతాండవం చేస్తోంది. ఇలా చెత్త ఉండడంతో దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు, బాధల పడలేకపోతున్నామని అక్కడ ప్రజలు అంటున్నారు. అసలే అకాల వర్షాలతో బాధపడున్నాం. దీనికి తోడు దోమలు వృది చెంది అంటువ్యాధులు కూడా విజృంభన చేస్తాయని వారు వాపోతున్నారు. ఇంతవరకు మున్సిపాలిటీ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వారంటున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే ఆ చెత్తను తొలగించి బ్లీచింగ్, దోమలు వృద్ధి చెందకుండా రసాయాలను పిచికారి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## చిత్ర నిర్మాత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కళా



**రేగిడి, మార్చి 19 ప్రభాతవార్త**
మండలం వావిలివలస గ్రామానికి చెందిన మిథునం చిత్ర నిర్మాత ఆనందరావు (కోటి) మృతి చెందిన విషయం తెల్సిందే. మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు మృతుడు ఆనందరావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ మేరకు మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు మాట్లాడుతూ ఆనందరావు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించే వారిని తన స్వగ్రామంలో గ్రంథాలయం నిర్మించి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చే విధంగా గ్రంథాలయం నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు. ఆనందరావు మరణం తీరని లోటని ఆయన అన్నారు. ఈయనతో పాటు రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## పుష్పాలంకరణ కార్యక్రమం



**సంతకవిటి, మార్చి 19 ప్రభాతవార్త :**
మండలంలో వాసుదేవ పట్నంలో పుష్పాలంకరణ కార్యమ్రం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రేష్టతను టీడీపీ మాజీవిప్ కూన రవికుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ కోళ్ళ అప్పలనాయుడు, పార్టీ అద్యక్షుడు గట్టి బాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో పేదలకు 25 శాతం సీట్లు : ఎంఇఓ



**శృంగవరపుకోట, మార్చి 19 ప్రభాతవార్త :**
ప్రయివేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో అనాధపిల్లలు, దివ్యాంగులు, హెచ్‌ఐవీ బారిన పడిన పిల్లల కోసం5శాతం, ఎస్టీలకు4శాతం, ఎస్సీలకు 10శాతం, బలహీన వర్గాల (బీసీ, మైనారిటీ, ఓసీ)లకు చెందిన పిల్లలకు 6శాతం చెప్పున ప్రభుత్వం రిజర్వేషన్ సీట్లును కేటాయించిందని ఎంఇఓ పి.సత్యనారాయణ తెలిపారు. 2023-24 విద్యా సంవత్స రంలో ఒకటో తరగతిలో ప్రవేశాల కోసం గ్రామీణ ప్రాంతా ల్లో నివసించే బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు వార్షిక ఆదాయం 1.20లక్షలు,పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి 1.44లక్షల మించి ఉండకూడదని తెలిపారు. ఇక ప్రవేశాలు పొందిన విధ్యార్థులు పదో తరగతి వరకు ఉచిత విద్యతో పాటు పుస్తకాలు, ఫీజు రీయాంబర్స్‌మెంట్ ఇలా అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ సత్యనారాయణ తెలిపారు.

## ఎడతెరిపిన వర్షం... పంటలకు నష్టం



**కురుపాం, మార్చి19 (ప్రభాతవర్త) :**
రెండు రోజులుగా ఈదురు గాలులతో కురుస్తున్న వర్షం వలన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. శనివారం నుండి ఆదివారం వరకు వర్షం పడింది. దీనికి తోడు గాలులు విచడం వలన మొక్కజొన్న, అరటి, మామిడి పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ఈ ఏడాది ఆలస్యంగా మామిడి పూతకు వచ్చింది. పూత నిలిచిన సమయంలో ఈ వర్షాలు గాలులతో కురవడంతో పూత పూర్తిగా రాలిపోయింది. దీంతో మామిడికి బాగా నష్టమైంది. మొక్కజొన్న చేతికి అందిన సమయంలో వర్షాలు కురవడంతో ఆ పంట కూడా పాడైందని రైతులు వాపోతున్నారు. అరటి పంట గాలులకు మొక్కలు వాలిపోయి పడిపోయింది. దీనితో రైతులు పూర్తిగా నష్టపోయారు. ఈ వర్షాలు వలన రైతులకు లాభం కంటే నష్టం ఎక్కువగా ఏర్పడిందనే రైతులు వాపోతున్నారు.

# ట్రైలరింగ్ శిక్షణ.. జీవనోపాధికి రక్షణ

**శిక్షణను సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు - జిల్లాలో పదిచోట్ల శిక్షణా కేంద్రాలు - వైకెపి ఆధ్వర్యంలో స్వయం ఉపాధికి బాట**



**నెల్లిమర్ల, మార్చి 19 ప్రభాతవార్త :**
డిఆర్‌డిఎ, వైఎస్‌ఆర్ క్రాంతి పథం సంయుక్త ఆధ్వర్యంలో నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని ద్వాక్రా భవనంలో గత కొద్ది రోజులుగా నడుస్తున్న ఫ్యాషన్ టెక్నాలజీ శిక్షణా కార్యక్రమం చురుగ్గా సాగుతోంది.90 రోజుల కాల వ్యవధిలో కేవలం నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధినిచ్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణా కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారనే చెప్పాలి.నెల్లిమర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలతో పాటు నగర పంచాయితీ పరిధిలోని సుమారు 30 మందికి తొలి బ్యాచ్‌గా వైకెపి (వెలుగు) అధికారులు జనవరిలో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరికి శిక్షణ ఇచ్చేందుకు నిపుణులైన అనే ఇద్దరు మహిళా శిక్షకు (ట్రయినర్)లను కూడా ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన బ్యాగ్‌లను, కత్తెర, ఇతర మెటీరియల్‌ను ఉచితంగా సరఫరా చేశారు. ప్రధానంగా హైదరాబాద్‌కు చెందిన భారత్ డైనమిక్స్ లిమిటెడ్ పరిశ్రమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ శిక్షణా కార్యక్రమాన్ని స్పాన్సర్ చేసిందని వెలుగు నెల్లిమర్ల మండల ఎపిఎం లోపింటి సత్యనారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల తో పాటు జిల్లాలోని పది కేంద్రాల్లో ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఒకే సారి ప్రారంభించారు. పది కేంద్రాల్లో సుమారు 300 మంది శిక్షణ పొందుతున్నారు. నెల్లిమర్లతో పాటు విజయనగరం,చీపురుపల్లి, గరివిడి, గజపతి నగరం, ఎస్.కోట, బొబ్బిలి,రాజాం,రేగిడి ఆముదాల వలస, వంగర ల్లో ఈ కేంద్రాలు నడుస్తున్నాయి.ఒక్కో కేంద్రం లో రెండు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చేందుకు అధికారులు ప్రాధమి కంగా నిర్ణయించారు. రెండో బ్యాచ్ కింద ఒక్కో కేంద్రంలో మరో 30 మంది మహిళలకు ఏప్రిల్ నుంచి జూన్ మాసాంతం వరకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణలో మహిళలకు సంబంధించి అన్ని రకాల డిజైన్ దుస్తులను కుట్టడంలో శిక్షణ ఇస్తున్నారు. చిన్న పిల్లల నుంచి మహిళా వృద్దుల వరకు వినియోగించే పలు రకాల డిజైన్ దుస్తుల తయారీలో శిక్షణ కొనసాగుతోంది.శిక్షణా కాలంలో మద్యాహ్న భోజనంతో పాటు టీ, స్నాక్స్ కూడా ఉచితంగా అందిస్తున్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత వీరికి ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికేట్‌లను అందజేయనున్నారు. ప్రధానంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సబ్సిడీతో కూడిన రుణ సదుపాయంతో మిషన్‌ల కొనుగోలుకు వెలుగు అధికారులు సహకరించనున్నారు. శిక్షణపొందిన మహిళలు బృందంగా ఏర్పడి ట్రైలరింగ్ దుకాణం ఏర్పాటు చేసుకోవాలని ముందుకు వస్తే వారికి కూడా అవసరమైనంత రుణాన్ని బ్యాంకు లింకేజి నుంచి ఇప్పించేందుకు కూడా వెలుగు అధికారులు సిద్ధంగా ఉన్నారు. నిరుద్యోగ మహిళలు ట్రైలరింగ్ ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థిక ఎరిపుష్టిని సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.

**స్వయం ఉపాధే లక్ష్యం : లోపింటి సత్యనారాయణ, ఎపిఎం, వెలుగు**

మహిళలకు స్వయం ఉపాధిని కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. మహిళలకు ట్రైలరింగ్



శిక్షణ సువర్ణావకాశం. మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి. ఆర్థికంగా బలోపేతం కావాలి.



**ట్రైలరింగ్ ఉచిత శిక్షణ వరం : పంతగడ వెంకట దుర్గ, దన్నానపేట**

ట్రైలరింగ్ శిక్షణా కార్యక్రమం మాకు వరం. ఈ కేంద్రంలో ట్రయినర్ మేడమ్ మాకు బాగా నేర్పుతున్నారు. ఉచితంగా మాకు ట్రైలరింగ్‌లో శిక్షణ ఇవ్వడం మా అదృష్టంగా భావిస్తు న్నాం. ట్రైలరింగ్‌తో మా ఆర్థిక స్థాయి పెరుగుతుందనే నమ్మకం వచ్చింది. ప్రభుత్వానికి,ప్రధానంగా వైఎస్‌ఆర్ క్రాంతి పథం అధికారులకు రుణపడి ఉంటాం.



## గర్భిణీలందరికీ ఫ్రీ డిజిటల్ మెంబర్షిప్ కార్డు

### పార్వతీపురం మన్యం జిల్లా డిఎస్పి హర్షిత




విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

మహిళలను గౌరవించడం అందిర భాద్యతని అదే బాధ్యతతో లోటస్ హాస్పిటల్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ జిల్లాలోని గర్భిణీలందరికీ ఫ్రీ డిజిటల్ మెంబర్షిప్ కార్డు అందించడం అభినందనీయమని పార్వతీపురం మన్యం జిల్లా దిశా డిఎస్పి హర్షిత అన్నారు. ఈ సందర్భంగా స్థానిక హోటల్లో ఫ్రీ మెంబర్షిప్ డిజిటల్ కార్డ్ను ఆమె ముఖ్యఅతిధిగా హాజరై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ఏడాది పాటు రాయితీ కలిగిన ఫ్రీ డిజిటల్ మెంబర్షిప్ కార్డు అందించడం ఈ అవకాశాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరొక అతిధిగా సీనియర్ గైనకాలజిస్ట్ డా.వాణి మాట్లాడుతూ మొదటిగా ఈ కార్డు లోటస్ హాస్పిటల్ లో ప్రవేశపెట్టడం స్వాగతించదగిన విషయ మన్నారు. ఈ ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఏడాది పాటు ఈ కార్డు వ్యాలిడిటీ కలిగివుంటుంది. ఈ కార్డు ద్వారా ఇన్వెస్టిగేషన్ కన్సల్టెంట్ కు 40శాతం రాయితీ పొందవచ్చనన్నారు. ముఖ్యంగా గర్భిణీలకు ఈ కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఫ్రీ మెంబర్ షిప్ కార్డు తీసుకునేందుకు ఫోన్లోగాని సంప్రదించవచ్చని, ఆసుపత్రి రిసెప్షన్ లోగాని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.మురళి సంతోష, డా.సంతోష్ కళ్యాణ్, గైనకాలజిస్ట్ లు డా.దీప్తి , డా.అవంతి, డా. సౌఖ్య, అడి మ్రినిస్ట్రేసన్ ఇంచార్జి వెంకటేశ్వర్లు, మధు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా హాస్పిటల్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులో మహిళల ఆరోగ్యం భద్రతపై అవగాహన మారథాన్ నిర్వహించారు.

## జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులు

### -ఘనంగా ఉగాది సంబరాలు -జర్నలిస్టుల కుటుంబాలకు నూతన వస్త్రాల బహుకరణ - జర్నలిస్టుల సేవలను కొనియాడిన ఏయూ వీసీ



విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

నవజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని వారు నవ సమాజ ప్రగతి సాధకులని ఏయు వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాదరెడ్డి కొనియాడారు. ఏపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిసుట అసోసియేషన్లు విశాఖ జిల్లా యూనిట్లు సంయుక్తంగా ఆదివారం ఏయూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అసెంబ్లీహాలులో ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించాయి. ప్రముఖ పండితులు కిరణ్కృష్ణ పంచాంగ శ్రవణం, పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. జర్నలిస్టుల కుటుంబాలకు నూతన వస్త్రాలను బహూకరించారు ముఖ్యఅతిధిగా ప్రొ.పివిజిడి ప్రసాదరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఏయూ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఏయూ నిర్వహిస్తున్న వివిధ కోర్సులలో విద్యార్థుల శాతం పెంచడానికి అవసరమైన మౌలిక బోధన సదుపాయాలు కల్పించడానికి చేస్తున్న కృషి వల్ల విద్యార్థు శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఏయూ అభివృద్ధిలో మీడియా సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇక్కడ జరిగే అభివృద్ధి కార్యక్రమాలు బయట ప్రపంచానికి తెలియజేయడానికి మీడియా రంగం కృషి చేయాలన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి , వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సమాజ చైతన్యానికి జర్నలిస్టులు నాంది అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంతంలో జర్నలిస్టుల వారిదిగా ఉంటూ సమస్యలకు పరిష్కారం చూపుతూ చేస్తున్న సేవాలు ఎనలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఈససంబరాలు వారిలో ఉత్సాహం కలిగిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుఅసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వరరావు, ఏపీ డబ్ల్యూజేఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి రవికుమార్, ఎ సాంబశివరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు జి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎన్ రామకృష్ణ, కె మురళీకృష్ణ రంగాధామం, రమేష్, కోశాధికారి సీతారామమూర్తి సంయుక్త కార్యదర్శులు పి కామన్న , ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా చూసే సినిమా దసరా - హీరో నాని




విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

దసరా సినిమా కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అని ప్రముఖ హీరో నాని పేర్కొన్నారు. చిత్ర ప్రమోషన్లో భాగంగా ఆదివారం సాయంత్రం ప్రముఖ హోటల్ నందు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హీరోయిన్ కీర్తిసురేష్తో తాను నేను లోకల్ సినిమా తరువాత చేసిన రెండు చిత్రం అన్నారు. ఈ సినిమా ఈనెల 30వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందని తెలిపారు ప్రేక్షకులు ఈ నెల 30 నుంచి ఒక పుష్ప, ఒక కేజీఎఫ్-2 మాదిరిగానే దసరా సినిమా ఉంటుందన్నారు. సినిమాలో అంత బలమైన నమ్మకమైన కంటెంట్ వుందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దర్శకుడు శ్రీకాంత్ సినిమా బాగా తీశారు అన్నారు. పాటలకు ఇప్పటికే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది అన్నారు సంతోషనారాయణ మంచి సంగీతం అందించారు అన్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## వేపాడు ఎమ్మెల్సీ గెలుపులో అనకాపల్లి కీలకపాత్ర పోషించిన పీలా గోవింద్




విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

అనకాపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ తిరుపతి దేవస్థానం దర్శనం చేసుకుని అనకాపల్లి వచ్చిన



సందర్భంగా ఆదివారం అనకాపల్లి పట్టణం రైల్వేస్టేసన్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడు చిరంజీవిరావు మాస్టర్ గెలుపులో అనకాపల్లి నియోజకవర్గంలో కీలకపాత్ర పోషించిన పీలా గోవింద్ని సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. తదుపరి బీసీ సాధికార సమితి గవర రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర పీలా గోవింద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మీరు అనకాపల్లి నియోజకవ్గం ప్రజలందరూ ఖచ్చితంగా మిమ్మల్ని శాసనసభ్యులుగా చూడాలని అనకాపల్లి అభివృద్ధి చెందాలంటే మళ్లీ గోవింద్ ఎమ్మెల్యే అవ్వాలని ప్రజలందరూ కోరుకుంటూన్నారు అని తెలిపారు. అనంతరం విశాఖపట్నంలో జరిగిన ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి విజయోత్సవ కార్యక్రమంలో కోట్ని బాలాజీ, పోలవరపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్, సబ్బవరపు గణేష్, కాశీరావు, మరుపురెడ్డి సత్యనారాయణ, వేగి కృష్ణ పిట్ల రాజు, ఆళ్ల రామచంద్రరావు, దాడి జగన్, గోల్డ్ వాసు, ఆకుల నానాజీ, భానుచంద్ర అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ జివిఎంసీ కమిషనర్ పి రాజాబాబు సోమవారం ఉదయం 11గంటల నుంచి 1గంట వరకు స్పందన కార్యక్రమం జీవిఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సచివాలయం స్టాఫ్ ముంచేశారా?

### వైసిపి పెట్టుకున్న నమ్మకం వమ్ముఅయ్యిందా? రాజకీయ విశ్లేషకులు మాటల్లో...

జగదాంబ, మార్చి 19, ప్రభాతవార్త

వైసిపికి మొదటినుంచి టీచర్ల నియోజకవర్గం కంటే పట్టభద్రుల నియెజకవర్గంపైనే ఎక్కువ గురి ఉంది. అభ్యర్థులు ఎమ్మెల్సీఏలతో కలిసి ప్రచారానికి వెళ్ళిన సమయంలో సచివాలయ స్టాఫ్తో ప్రత్యేకంగా సమావేశాలు పెట్టకునేవారు శివశంకర్ చలువాది పట్టభద్రుల నియోజకవర్గాలపై వైసిపి పెట్టుకున్న నమ్మకం వమ్ముఅయ్యింది. ముఖ్యంగా సచివలయం ఉద్యోగులు,వారి కుటుంబసభ్యులు, వాలంటీర్లలో ఉన్న పట్టభద్రులు, ఇలా అందరూ వైపిపికే ఓటువేస్తారని ఆ పార్టీ శభావించింది. అదే ధీమాతో అభ్యర్థులను బరిలో దించింది.కానీ సీన్రివర్స అయ్యింది. ఒకటికాదు, రెండుకాదు, పోటీ జరిగిన మూడుచోట్లటిడిపి అభ్యర్థులే గెలిచారు. అధికారపార్టీ వైసిపికి సవాల్విసిరారు.ఎపిలో ఐదు స్థానాలకుజరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వూసిపి రెండింట, టిడిపి మూడుచోట్లవిజయం సాధించింది.క్లియర్గా చెప్పాలంటే టీచర్ఎమ్మెల్సీలు వైసిపి ఖాతాలో, పట్టభద్రుల స్థానాలుటిడిపి ఖాతాలో పడ్డాయి. ఒక రకంగా టీచర్ ఎమ్మెల్సీలను గెలవడం వైసిపి గొప్పతనం అనే చెప్పాలి. ఎందుకంటేప్రభుత్వ టీచర్లలో ప్రభుత్వానికి వ్యతిరేకత ఉన్నా దాన్ని అదిగమించి వైసిపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎంవిరామచంద్రారెడ్డి, టీచర్ ఎమెల్సీలుగా ఎన్నికయ్యారు.ప్రైవేట్ టీచర్ల ఓట్లతోపాటు ప్రభుత్వ టీచర్లలో కూడా కొంతమంది వైసిపి అభ్యర్థులకు జైకొట్టడంతో ఫలితాలు అలా వచ్చాయి. ఇక పట్టభద్రుల స్థానాల్లో వైసిపి నిలబెట్టిన మూడుచోట్ల ఓడిపోయారు.పశ్చిమ రాయలసీమలో హోరాహోరీ పోరునడిచినా అంతిమ విజయం టిడిపిదే కావడంతో తెలుగుతమ్ముళ్ళు సంబరాలు చేసుకుంటున్నారు. పశ్చిమ రాయలసీమ టిడిపి అభ్యర్థి రామ్గోపాల్రెడ్డి విజయం సాధించారు.

#### ఎక్కడ తేడా కొట్టింది?

తాజాగా ఎమ్మెల్సీ ఫలితాలపై స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా లక్షా ముప్పైవేల సచివాలయ పోస్టులు భర్తీచేసామని చెప్పుకొచ్చారు.మరి తోమ్మిది జిల్లాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో ఆ సచివాలయ ఉద్యోగులంతా ఎవరికి ఓటువేసారు? వారి కుటుంబ సభ్యుల ఓట్లు ఎవరికి వేయించారు? 9ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 90 వేలకుపైడా సచివాలయ ఉద్యోగులే ఉన్నారు. వారి ఓట్లన్ని వైసిపికి పడితే గెలుపు ఖాయమైపోయి ఉండేది.కానీ అలా జరగలేదు. అందుకే వైసిపి ఓడిపోయింది.

పట్టభద్రుల నియోజకవర్గాల పరిధి చిన్నది, వారిఓటింగ్ని అందరికి ఆపాదించలేము. అందులోను అవి టిడిపి ఓట్లుకావు. పిడిఎఫ్, ఇతర ఓట్లన్ని టిడిపికి పడ్డాయనేది సజ్జల వాదన.మరిటీచర్ల నియోజకవర్గంలో దక్కని




విజయాన్ని వారు వైసిపివిజయంగా ఎలా భావిస్తారు? అక్కడ దక్కని విజయం ఇక్కడ లభించకపోవడానికికారణం ఏమిటి అనే విషయం వైసిపి చెప్పలేకపోతుంది.దీని ి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతగా చూడటం లేదంటున్నారు నేతలు కానీ, ఒకేసారి 30 వేల ఉద్యోగాలు భర్తీచేసి డిఎస్సీ పూర్తిగా లేకపోవడం,గ్రూప్స్ లో పోస్టులు అరకొరవంటివి భర్తీచేయడం వంటివి రాష్ట్రప్రభుత్వంపై వ్యతిరేకతనుపెంచాయని చెప్పొచ్చు. అందుకే పట్టభద్రుల నియోజకవర్గాల్లో వైసిపి బోల్తాపడిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# క్రికెట్ అభిమానులను నిరాశపరిచిన టీమిండియా

### - వర్షాన్ని కూడా లెక్కచేయని ఫ్యాన్స్ - పూర్తిగా మారిపోయిన వాతావరణం

విశాఖపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్-ఆస్ట్రేలియా మధ్య ఆదివారం రెండో వన్డే మ్యాచ్ చూసేందుకు వచ్చిన అభిమానులతో క్రికెట్ పరిసరాలు సందడే సందడిగా మారిపోయాయి. అనుకున్న సమయానికి మ్యాచ్ జరగుతుండటంతో స్టేడియం వద్ద సందడి వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి వర్షం పూర్తిగా నిలిచిపోతో మ్యాచ్ నిర్వహణపై ఆశలు చిగురించాయి. విశాఖ వన్డేలో జరిగిన మ్యాచ్లో ఆసీస్ 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఆసీస్ ఓపెనర్ మిచెల్ మార్ష్ విశాఖ పిచ్ పై శివతాండవం చేశారు. భారత బ్యాట్స్మెన్ ఆపసోపాలు పడినచోట ఆ ఆజానుబాహుడు బౌండరీలు వర్షం కురిపించాడు. మార్ ్ష 36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 66 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. 26 ఓవర్లలో టీమిండియా 117పరుగులకు ఆలౌట్ అయి ఘోర పరాజయం పాలయ్యారు. 11 ఓవర్లలో కంగారూలు ఛేదించారు. దీనిలో 36 బంతుల్లో మార్ ్ష 66 పరుగులు చేశారు. 30 బంతుల్లో హెడ్ 50పరుగులు చేశారు. సిరీస్ 1-1తో సమం అయ్యింది.ఇక చివరిదైన మూడో వన్డే ఈనెల 22న చెన్నైలో జరగనుంది.

































## భీమిలి నీడీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం



భీమునిపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

భీమిలి నీడీ వెల్ఫేర్, శంకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం తగరపువలసలో లక్ష్మీ విజయ హాస్పిటల్ ప్రాంగణంలో పేదవారికి ఉచిత నేత్ర విద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీ.ఎన్.డబ్ల్యూ వ్యవస్థాపకులు కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గతంలో సుమారు 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 72 మందికి కళ్ళజోళ్ళు అందించడం జరిగిందని, శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఎస్.జోగారావు మాట్లాడుతూ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని, దారి ఖర్చులు కూడా శంకర్ ఫౌండేషన్ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ విజయ హాస్పిటల్ అధినేత దంతులూరి రామభద్రరాజు బి.ఎన్.డబ్ల్యూ సభ్యులు పి.అరుణ్ కుమార్, బసవ కృష్ణ మూర్తి, వెంపాడ శ్రీనివాసరెడ్డి, మేన్ రెడ్డి, జీఆర్ ఉమ, వాండ్రాసి సతీష్, దలై శివ, శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు దివ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనూకాలమ్మ మహోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



భీమునిపట్నం, మార్చి 19, ప్రభాతవార్త

భీమునిపట్నం గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ మహోత్సవ సందర్భంగా ఆదివారం శ్రీ శ్రీనూకాలమ్మ వారి మహోత్సవాల గోడపత్రికను భీమిలి గ్రామ పెద్దలు, పుర ప్రజలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాసుపల్లి ఎల్లాజీరావు, ప్రధాన కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు, కోశాధికారి కాసరపు ఎల్లాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నమ్మి శేషాద్రి యాదవ్, కో-ఆర్డినేటర్ ముమ్మిడిశెట్టి సునీల్, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు, ఆలయ పూజారులు చౌదరి సత్యరాజు వారి బ్రదర్స్ గ్రామ పెద్దలు మైలపల్లి షణ్ముఖరావు, గంటా నూకరాజు, అల్లిపిల్లి నర్సింగరావు, కంటుభూక ముత్యా లరావు, బోండా నర్సింహ మూర్తి, కదిరి ఎల్లాజీ, కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగి, రాకోతు నర్సిం గరావు, సంకురుభుక్త జోగారావు, మరోజు సంజీవ్, అప్పికొండ నూకరాజు, అనపర్తి సూర్యప్రకాష్, కొక్కిరి అప్పన్న, వి.జగ్గారావు, వి.హరిబాబు, కసరాపు ఎల్లాజీ, వాసుపల్లి అనిల్, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం



చోడవరం మార్చి 19 ప్రభాతవార్త

చోడవరం స్వయంభు గౌరీశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమం విజయవంతమైనది. చోడవరానికి చెందిన బాలిక సంరక్షణ సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి మాస శివరాత్రి రోజున పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గత కొంతకాలంగా కొనసాగుతుంది. దానిలో భాగంగానే ఆదివారం మాస శివరాత్రి పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను అభినందించారు.

## పెద్దేరు ఆధునీకరణకు నిధులు మంజూరుపై రైతుల హర్షం



మాడుగుల మార్చి 19 ప్రభాతవార్త

ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పెద్దేరు జలాశయం ఆధునీకరణకు కుడికాలువ నిర్మాణానికి రూ.84 కోట్లు మంజూరు చేయడం పట్ల ఆయకట్టు రైతాంగం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆదివారం మాడుగుల మండలం ఒమ్మలి తులసి కళ్యాణ మండపంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపరెడ్డి వెంకట రాజారామ్ అధ్యక్షులు జరిగిన ఆయకట్టు రైతుల సమావేశంలో రాచకట్టు గొట్టివాడ ఆయకట్టు రైతాంగం ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం చేశారు. మూడు మండలాల్లో సుమారు 20 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.38 కోట్లతో పెద్దేరు జలాశయాన్ని నిర్మించారు. ఈ జలాశయాన్ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఆ సమయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఆయకట్టు రైతాంగం జల ఆధునీకరణకు కుడి కాలువ సిమెంట్ లైనింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అయితే అనంతర పరిణామాలు నేపథ్యంలో నేటి వరకు పెద్దేరుకు నిధులు మంజూరు కాలేదు. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి తన తండ్రి ఇచ్చిన మాటను నిలబెట్టి రైతులకు ఆదర్శంగా నిలవాలని కోరడంతో పెద్దలు ఆధునీకరణ పనులకు ఊహించని విధంగా రూ.84.40 కోట్లు మంజూరు చేయడం పట్ల ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని చెప్పారు. మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ సేనాపతి కొండలరావు, ఆయకట్టు గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు బి.భాస్కర్‌రావు ఎస్.జగ్గారావు టి.రాము, ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు నాయకుల గృహనిర్బంధం



చోడవరం, మార్చి19 ప్రభాతవార్త

జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని కోరుతూ ఆదివారం నిర్వహించ తలపెట్టిన ధర్నాకు విజయవాడ వెళ్ళకుండా కమ్యూనిస్టు నాయకులను, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహక సంఘ ప్రతినిధులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. శనివారం రాత్రి నుండి కమ్యూనిస్టు పార్టీ నాయకులను విజయవాడలో రేపు జరిగే ధర్నాకు వెళ్ళకుండా పోలీసులు చేత గృహనిర్బంధం చేయించి జీవో నెంబర్ ఒకటికు వ్యతిరేకంగా జరగబోయే రాజధాని సచివాలయం వద్ద ముట్టడి కార్యక్రమానికి వెళ్ళనివ్వకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసు వారు గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమైన చర్యని వారు మండిపడుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్సీ ఓటుతో పట్టుబద్దులు బుద్ధి చెప్పిన ముఖ్యమంత్రి తీరు మారకపోవడం చాలా హాస్యాస్పందంగా ఉందని జీవో నెంబర్ ఒకటే రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. లేకపోతే వచ్చే ఎలక్షన్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. పోలీసులు చేత గృహ నిర్బంధం చేయించడం సరైన కాదని తాటాకులు చప్పుళ్లకు భయపడేది లేదని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహక సంఘం అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మితో పాటు, ప్రతినిధులను పోలీసులు గృహ నిర్భంధం చేసి విజయవాడ వెళ్లొద్దని ఆదేశించారు. దీంతో వారంతా నిరసన వ్యక్తం చేశారు.

## సీత సతీష్‌కు ఉగాది పురస్కారం



మాడుగుల మార్చి19 ప్రభాతవార్త

మాడుగులకు చెందిన ఉపాధ్యాయుడు సాహిత్యవస సీత సతీష్‌కు ఉగాది పురస్కారం ఆదివారం తెలంగాణ రాష్ట్రం మంథనికి చెందిన శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ వారు ఈ అవార్డు అందజేశారు. మాడుగులకు చెందిన ఉపాధ్యాయుడు సీతా సతీష్ సాహిత్య కృషిని గుర్తించి, జాతీయ స్థాయి ఉత్తమ కవిగా ఉగాది నంది పురస్కారంతో పాటుగా సాహితీ కిరణం బిరుదు ప్రదానంచేసి, పంచ లోహ కంకణం తొడిగి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన మహాకవి సమ్మేళనంలో సీతా సతీష్ అలల సవ్వడి అనే కవితను శ్రోతలకు వీనుల విందుగా వినిపించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులంతా సతీష్ మరెన్నో పురస్కారాలు పొందాలని ఆకాంక్షించారు. కవి సతీష్ మాట్లాడుతూ వారి ఉన్నతికి కారణమైన గురువుల కు, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, మిత్రులు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అంతు చిక్కని వ్యాధితో మృత్యువాత పడుతున్న గేదెలు



వి.ఆర్.పురం, మార్చి 19,ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి (గొల్లగూడెం) గ్రామంలో గత కొద్దిరోజులుగా అంతు చిక్కని వ్యాధితో గేదెలు మృత్యువాత పడుతున్నాయి. ఆదివారం గొల్లగూడెం గ్రామానికి సోలా ఏసుబాబు అనే రైతుకు చెందిన రూ.50 వేల విలువచేసే దున్నపోతు ఈ వ్యాధికి బలైంది. సదరు రైతుకు చెందిన రెండు పాడిగేదెలు సైతం ఇదే వ్యాధికి మరణించాయని రైతు యేసుబాబు వాపోయాడు. ఇటీవల కాలంలో గ్రామంలోని పలువురు పాడి రైతులకు చెందిన పాడి గేదెలు సైతం ఈ వ్యాధిబారిన పడి కాళ్ళు పడిపోయి, చికిత్స చేస్తున్నప్పటికి మృత్యువాత పడుతున్నట్లు రైతులు చెప్తున్నారు.

### రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి...

అంతు చిక్కన వ్యాధి బారినపడి పాడి మరణించిన పశువులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి బాధిత పాడి రైతులను ఆదుకోవాలని, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటుచేసి, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసి, పశువు మరణాలని అరికట్టాలన్నారు.

## పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలి



వి.ఆర్.పురం, మార్చి 19, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, అఖిల భారత గిరిజన సంఘం ఫోరం సభ్యులు కుంజా నాగిరెడ్డి, వి.ఆర్.పురం మండల రైతు సంఘం కార్యాదర్శి వడ్లాది రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వారు శభరిరాయిగూడెం, రామవరం, చొప్పల్లి గ్రామాల్లో పర్యటించి, కల్లాల్లో తడిసి ముద్దైన మిర్చిని, పాకల్లో తడిసిన పొగాకును పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. మండల వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి, పంటనష్టం అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోకుంటే, రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## యలమంచిలి మున్సిపాలిటీలోని ప్రజా ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం



యలమంచిలి, మార్చి 19 ప్రభాతవార్త

గత నాలుగు రోజుల నుండి యలమంచిలి మెయిన్ రోడ్డు ప్రధాన కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కాలువలు పొంగి పొల్లడంతో వీధుల్లోని కాలువల దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. పూడికతీత పనులను చేపట్టిన తర్వాత వాటిని ట్రాక్టర్లో తరలించిన తర్వాత అక్కడ కనీసం బ్లీచింగ్ పిచికారి చేయాలనే ఉద్దేశం కూడా ప్రజా ఆరోగ్య శాఖకు లేకపోవడంతో పట్టణ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ప్రధానంగా ప్రజా ఆరోగ్య శాఖ వారు కార్యాలయాలు ముందు అధికారులు పర్యటన ప్రాంతాలలో బ్లీచింగ్ ముగ్గు జల్లి వాళ్ళ ఉన్నతిని చాటుకుంటున్నారు. కానీ కాలువ పూడికతీత తీసిన తర్వాత కనీసం అక్కడ బ్లీచింగ్ జిల్లాలనే ఉద్దేశం కూడా అధికారులు లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్రజల ఆరోగ్యంతో ఈ శాఖ చలగాటమాడుతున్న విమర్శలు వినిపిస్తున్నాయి. యలమంచిలి పట్టణంలో కొన్ని వీధుల్లో తేలికపాటి వర్షానికి కాలువలు రోడ్లమీద ప్రవహిస్తూ కాలువలతో బురద రోడ్డు మీద ఉండటంతో గతి లేని పరిస్థితుల్లో అటుగా ఆ విధుల్లోనే వెళ్ళవలసిన పరిస్థితి నెలకొని ఉంది. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అంటు వ్యాధులు అధికంగా ప్రభులే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రజా ఆరోగ్య శాఖ వారు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావటం లేదని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకుని బ్లీచింగ్ పిచికారీ చేయించే విధంగా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఫేర్వెల్



యలమంచిలి, మార్చి 19 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాలలో ఆదివారం 9,10 తరగతిలో విద్యార్థులు ఫేర్వెల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హృషికేశే మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం సురేష్ ఆర్ఐ రమణ ఏసిఓ వెంకటరమణ డీన్ దత్తు అసిస్టెంట్ డీన్ లోవేశ్వరరావు ఏవో ప్రకాష్ శ్రీలక్ష్మి శాంతి పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 21న కొత్త అమావాస్య పండుగ





యలమంచిలి, మార్చి 19 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న నూకాలమ్మ తల్లి గుడి వద్ద మంగళవారం కొత్త అమావాస్య పండుగ సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం కొత్త అమావాస్య సందర్భంగా గుడి పరిసరాల్లో, గుడి వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు గురు కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. గుడిని ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు.

## 22న ముత్యాలమ్మ గర్భగుడి ప్రారంభం : ఆలయ ధర్మకర్త వీరేంద్ర



చింతపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

ఈనెల 22న చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి గర్భగుడి పునః ప్రారంభించనున్నట్లు ఆలయ ధర్మకర్త సుర్ల వీరేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాంద్రమాన శోభకృత్ నామ సంవత్సర చైత్ర శుద్ధి విదియ బుధవారం ఆలయ పునః ప్రారంభం చేస్తున్నామని లోకకళ్యాణర్ధం వేద పండితులచే చండీ పారాయణ హెూమం, నవగ్రహ శాంతి హెూమము జరుపబడునున్నారు. అనంతరం 23వ తేదీ గురువారం ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించబడునని ఈ కార్యక్రమాలకు యావన్మంది భక్తులు విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## వైసీపీ నుంచి భారీ చేరికలు



చింతపల్లి, మార్చి 19, ప్రభాతవార్త

వైకాపా నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి వంతల సుబ్బారావు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర సూరిబాబులు అన్నారు. మండలంలో మారుమూల పంచాయితీ అయినా అంజలి శనివారం పంచాయితీ పరిధిలోని తామర పల్లి గ్రామానికి చెందిన వైకాపాకు ముఖ్య నాయకులు కిలో సూర్యారావు, కుడిసింగి గ్రామం చెందిన భాస్కరరావులు వాళ్ల అనుచరులు 32 మంది తో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా తామరపల్లికి గ్రామం నుండి తెదేపాకు చెందిన కిలో నాగేశ్వరరావు తన అనుచరులు 15 మందితో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో ఆ పంచాయితీలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పుంజుకుంటుందని రాబోవు సర్వత్రిక ఎన్నికలలో పాడేరు నియోజకవర్గంలో తమ పార్టీ జెండా ఎగరవేయడంలో ఎటువంటి సందేహం లేదని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికార ప్రతిపక్షాలైన వైకాపా, తెదేపా పార్టీలు అభివృద్ధి, సంక్షేమాలను విస్మరించాయని ప్రజల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2024 సర్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రావడం ఖాయమని, అధికారం చేపట్టిన వెంటనే 500కే వంట గ్యాస్ ఇస్తామని, అదే క్రమంలో చమురు, నిత్యావసర సరుకుల ధరలు అదుపులో ఉండేటట్లు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త అమావాస్య జాతరకు ఏర్పాట్లు

మాడుగుల మార్చి 19 ప్రభాతవార్త

ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా మాడుగులలో కొత్త అమావాస్య జాతరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 21న కొత్త అమావాస్య పురస్కరించుకొని శ్రీ నూకలమ్మ వారి జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ కమిటీ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. సంబంధించి ఇప్పటికే గ్రామంలో జాతర చాటింపు వేశారు. అయితే ప్రతి ఏడాది జాతరకు మూడు రోజుల ముందు అమ్మవారీ కొలువు ఏర్పాటు చేస్తారు. అయితే ఏడాది అనుకోని కారణాలు మూలంగా ఒక్కరోజు మాత్రమే కొలువు ఏర్పాటు చేసి మరుసటి రోజు జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 21న జాతర నిర్వహించి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించేందుకు నిర్ణయించారు. సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే ఆర్థిక ఇబ్బందులు మూలంగా ఈ ఏడాది అన్నదాన కార్యక్రమంతో పాటు కోలాటాలు చిటికెల భజనలు వంటివి ఏర్పాటు చేసి జాతర నిర్వహించాలని నిర్ణయించారు. దేవాదాయ శాఖ తగు సహకారం అందిస్తే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. మొత్తం మీద కొత్త అమావాస్య జాతరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.





## వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

నక్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక వెంకన్న ఆలయాన్ని ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకు న్నారు. కొండపై ఉన్న స్వామివారి నిజరూపాన్ని, దిగువ ఆలయంలో ఉన్న ఉభయ దేవేరులతో కూడిన కళ్యాణ వెంకటేశ్వరుడిని భక్తులు దర్శిం చుకున్నారు. విశాఖపట్నంకి చెందిన స్పందన చేయూత ఫౌండేషన్ సెక్రటరీ ఆనంద్, సాయి లక్ష్మీ దంపతులు కూడా స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వారి పేరు మీద పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాన్ని బహుకరించారు. డా.అనిల్ వర్మ వున్నారు.

## శివపార్వతుల కళ్యాణోత్సవాలకు ఏర్పాట్లు



నక్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక పురాతన శివాలయంలో శివ, పార్వతుల కళ్యాణోత్సవానికి సంబంధించి ఈ నెల 23 గురువారం ఉదయం 9.30గంటలకు శివయ్య పెండ్లి రాటోత్సవం జరుగుతుందని ఆలయ చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు ఆదివారం స్థానిక విలేఖర్లకు చెప్పారు. ఏప్రిల్ 1 చైత్రశుద్ధ ఏకాదశి సందర్భంగా ఆలయ సంప్రదాయాలననుసరించి శివ, పార్వతుల కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. గురువారం జరిగే స్వామివారి పెండ్లిరాటోత్సవానికి భక్తులంతా హాజరుకావాలని కోరారు. గత ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఆది, దంపతుల కళ్యాణోత్సవం భక్తులు, పెద్దల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు చెప్పారు.

## డిఎల్ పురంలో టిడిపి సంబరాలు



నక్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ పట్టబద్రుల ఎన్నికల్లో టిడిపి రాష్ట్రం లో మూడు స్థానాల్లో విజయం సాధించిన పట్ల మండలంలోని డిఎల్ పురంలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బాణా సంచా పేల్చి కేకులు కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఆధ్వర్యం లో జరిగిన ఈ సంబరాల్లో 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఈ రాష్ట్రానికి పట్టిన కర్మ పోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంద్ర కనకారావు, మాజీ డైరె క్టర్ గింజల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గింజల చిన్న తాతారావు, ధూళి బాబ్జి బుద్ధరాజు దశరథ రాజు, వి.సూరిబాబు రాజు, గంటి పల్లి కాసులు, మేరుకొండ కోదండ, ఏడుగురు ఏడిద సత్యనారా యణ, ఏడిద ముసలయ్య, గరికిన సింహాద్రి తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, మార్చి19 ప్రభాతవార్త

పారిశుద్ధ్య నిర్వహణలో ఆలసత్వం ప్రదర్శించకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పోతిన మల్లయ్యపాలెం క్రికెట్ స్టేడియం తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల నిర్వహణ అలసత్వం వహించకుండా నిర్వహించాలని, జి-20 సదస్సు జరుగుతున్న దృష్ట్యా పారిశుద్ధ్యంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ప్రాంతాలను తెలిపే సూచిక బోర్డులు, విద్యుత్తు, గ్రీనరీ, ఫుట్‌పాత్తుల మరమత్తులతోపాటు పెయింటింగ్ ఇప్పటికే చాలా వరకు పూర్తయ్యాయని మిగిలిన పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై శ్రీనివాసరావు, డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవరెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడు, పర్యవేక్షక ఇంజినీర్లు శ్యామ్సన్ రాజు, వినయ్ కుమార్, డీసీపీ పద్మజ, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా దాసరి, టిఆర్ అంబేద్కర్ ఎన్నిక





నక్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఆదివారం జరిగింది. అధ్యక్షులుగా దాసరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా టిఆర్ అంబేద్కర్‌లను విశాఖలో ఆదివారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన కమిటీ ఎంపికలో భాగంగా వీరిని రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు ఎస్ఎస్ నాగమణిల సమక్షంలో ఈ నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి టిఆర్ అంబేద్కర్ అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావులు జిల్లా నూతనంగా ఎంపికైన కమిటీని ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎ.పైడిరాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా రొంగలి ఉమాదేవి, ఎం.రామకృష్ణ, జిల్లా కోశాధికారిగా కొత్తపల్లి రాంబాబు, జిల్లా కార్యదర్శులుగా అవుగడ్డ సత్యకళ, ఉప్పాడరాము, చుక్కా సత్యం, సామా రాజులు, రియాజ్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం.రవిబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తాడాన అప్పారావు, వి.రామకృష్ణలను నియమించారు. ఈ మేరకు అంబేద్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపైన, సీపీఎస్ రద్దు విషయమై పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధంగా ఉండాలని, విశాఖ జిల్లాలో సంఘం బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

## నక్కపల్లిలో భారీ వర్షం.. రహదారులు బురదమయం

నక్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో ఆదివారం తెల్లవారు జాము నుంచి భారీ వర్షం కురిసింది. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం వల్ల శనివారం ఆకాశం మేఘావృతమై చిరుజల్లులతో కూడిన వర్షం పడింది. ఆదివారం ఉదయం నుంచి భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. అనేక గ్రామాల్లో రహదారులపై వర్షపు నీరు ప్రవహించింది. ఉపమాక, అమలాపురం, జానకయ్యపేట, రాజయ్యపేట, నెల్లిపూడి, బంగారమ్మపేట, కాగిత, చందనాడ రహదారులు బురదమయమయ్యాయి.



## దోసలపాడులో మిరపకాయి ఆకారంలో బొప్పాయి

నక్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలోని దోసలపాడులో ఒక రైతు ఇంటి వద్ద మిరపకాయి ఆకారంలో బొప్పాయి కాయి కనిపించింది. దాని ఆకారాన్ని పకుర్తి నూకరాజు ఇంటివద్ద గుర్తించారు. ఈ మిరపకాయి ఆకారంలో ఉన్న ఈ బొప్పాయి ని చూసి పలువురు ఆశ్చర్యపోయారు.

## టీడీపీ అధినేతను కలిసిన అనిత

నక్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును విజయవాడలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్సీ పాయకరావుపేట నియోజకవర్గపు ఇన్‌చార్జి వంగలపూడి అనిత మర్యాద పూర్వకంగా కలిశారు. ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల అనిత చంద్రబాబును అభినందించారు.

## సిపిఐ నాయకుడు అజయ్ హౌస్ అరెస్ట్



నక్కపల్లి, మార్చి 19 ప్రభాతవార్త

విజయవాడలో జరిగే ఆందోళన కార్యక్రమానికి బయలుదేరుతున్న సిపిఐ మండల కార్యదర్శి చీడిపల్లి అజయ్‌ను నక్కపల్లి పోలీసులు ఇంటివద్ద అరెస్టు చేశారు. ఆదివారం ఉదయం మండలంలో చీడికాడలో ఉన్న అజయ్‌ను ఇంటి వద్దనే ఎస్ఐ శిరీష ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. ప్రజాస్వామ్యపు వ్యవస్థలో ఇది దారుణమని అజయ్ అన్నారు.

# అభ్యర్థుల ఎంపికపై నేతల్లో త్రిముఖ పోటీ



## మాజీ సిఎం, కెపిసిసి, ఖర్గేల మధ్యే వార్

**బెంగళూరు, మార్చి 19:** కర్ణాటకలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ అనివార్యం అవుతోంది. కాంగ్రెస్, జనతాదళ్‌ఎస్, బిజెపిల మధ్యనే ప్రధానపోటీ ఉంటుందని తెలు స్తోంది. అదేవిధంగా ఇపుడు రాష్ట్ర కాంగ్రెస్‌లో కూడా అదే విధమైన త్రిముఖ పోటీ నడుస్తోంది. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, పార్టీ శాసనసభ చీఫ్ మాజీ సిఎం సిద్దరా మయ్య, కెపిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్‌లమధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. వారివారి మద్దతుదారులకు టికెట్లు కేటాయిం చుకోవడంలో ముగ్గురి మధ్యఇపుడు త్రిముఖ పోటీ నడు స్తోంది. కాంగ్రెస్ హైకమాండ్ 80స్థానాలకు ఆమోదం తెలి పింది. ఈనియోజకవర్గాల్లో కేవలం ఒకే ఒక్కపేరును సిఫారసు చేసారు. ప్రభుత్వ వ్యతిరేకత, వయోపరిమితి పెరిగి పోతుం డటంతో ఏడుగురు సిట్టింగ్‌లు తప్పుకుంటున్నట్లు సమాచారం. 185 స్థానాలపై చర్చలుజరిగితే 135 మందిపేర్లు నిర్ణయిం చారు. ఈనెల 22వ తేదీ రాహుల్‌గాంధీ బెలగాం పర్యటన లోనే ఈజాబితాను ప్రకటించాల్సి ఉంది. మరో ఇద్దరు అభ్య ర్థులు ప్రతి నియోజకవర్గానికి పోటీలో ఉన్నారు. ఈ మొత్తం జాబితా ఇపుడు 50 నుంచి 60స్థానాల్లో నెలకొంది. ప్రతి నియోజకవర్గంలో ఇద్దరేసి పేర్లను ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు డికెఎస్; ఖర్గే, లేదా సిద్ధరామయ్య ఎవరో ఒకరు సిఫార సులుచేసారు. ప్రతి గెలిచే ఎమ్మెల్యే సిఎల్‌పి నేత ఎన్నికకు కీలకం కానున్నాడు. అందువల్లనే సిద్ధరామయ్య ఇపుడు అభ్య ర్థుల ఎంపికపై ఎక్కువ ఫోకస్ పెడుతుంటే మరోపక్క కెపిసిసి చీఫ్, ఎఐసిసి చీఫ్‌లు ఎవరిమద్దతుదారులు వారు కాపాడు కుంటున్నారు. 224 మంది సభ్యులున్న కర్ణాటక అసెంబ్లీలో 170 స్థానాలకు అభ్యర్థులను ఖరారుచేసినట్లు తెలిసింది. బెంగళూరు సరిహద్దుల్లోనే నాలుగురోజులపాటు కీలకసమావేశం నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ 50 నుంచి 60 మంది అభ్యర్థులపేర్లపై ఏకాభిప్రాయానికి రాలేదని తేలింది. వీరిపరంగా నిర్ణయాన్ని హైకమాండ్‌కే వదిలివేసింది. విజయావకాశాలు, వనరుల సమీకరణ, కులాల సమీకరణ, పార్టీకి విధేయత వంటివాటిని పరిగణనలోనికి తీసుకుని అభ్య ర్థులను ఎంపికచేసారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు డికె శివకు మార్ పార్టీ గెలిచే అభ్యర్థులకే ఇవ్వాలని హైకమాండ్‌కు నివే దించారు. పార్టీలో అంతర్గతపోరులేదని ఆయన ఖండించారు. కేవలం అభ్యర్థులప్రతిభ ఆధారంగానే ఎంపిక జరుగు తుం దన్నారు. 224మంది అభ్యర్థులను ప్రకటించే క్రమంలో ఏకా భిప్రాయంతోనే ప్రకటిస్తామన్నారు. ఇదిలా ఉంటే మాజీ సిఎం సిద్దరామయ్యను ఈసారి మైసూరునుంచి పోటీచేయాలని కోరి నట్లు సమాచారం. కోలార్‌నుంచి కాకుండా మైసూరుకు వెళ్లా లని కోరారు. మైసూరుజిల్లాలోని వారుణ నియోజకవర్గం ఆయనకు సురక్షిత స్థానంగా చెపుతున్నారు. ఇప్పటికే సిద్దరామయ్య అనేకపర్యాయాలు అక్కడ పర్యటించారు. నియోజకవర్గంలోని ముఖ్యనేతలు వి మునియ్ప, రమేష్‌కు మార్‌లు కూడా సిద్దరామయ్యతో కలిసి నడుస్తున్నారు. సిద్ద రామయ్య 2013లో గెలిచారు. ఆ తర్వాత తన కుమారుడి కోసం 2018లో ఆస్థానం వదిలి వేసారు.ఆతర్వాత చాముం డేశ్వరి,బాదామి స్థానాలనుంచి పోటీ చేసారు.స్వల్పమెజార్టీతో బాదామినుంచి బయటపట్టారు. ఒబిసి ఓట్ల సమీకరణలో ఇపుడు కసరత్తులు ముమ్మరంచేసారు. మొత్తం ఓటర్లలో 50 శాతం ఒబిసిలే ఉన్నారు. అయితే పైకి హైకమాండ్ చెప్పినట్లే నడుచుకుంటామని చెపుతున్నా వారుణ స్థానం నుంచే పోటీకి సిద్దరామయ్య కసరత్తులు ముమ్మరం చేసినట్లు సమాచారం.

# జి20 ప్యానెల్ సమావేశంలో బిజెపి ఎంపిలు, రాహుల్ మధ్య వాగ్యుద్ధం



**న్యూఢిల్లీ, మార్చి 19:** లండన్‌లో భారతప్రజాస్వామ్యవ్యవస్థపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు జి20 స్థాయీ సంఘం సమావేశంలో రాహుల్‌గాంధీ బిజెపి ఎంపిలనుంచి తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ప్యానెల్ సమావేశంలో ఇతర పార్టీల ఎంపిలతోపాటు వాయినాడు ఎంపిగా కాంగ్రెస్‌నుంచి రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. సమావేశంలో ఒక్కసారి విదేశాంగమంత్రి జి20 సమావేశం ఏర్పాట్ల వివరాలను వెల్ల డిస్తున్న తరుణంలోనే బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు జోక్యం చేసుకుని విదేశాల్లో భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచేవిధంగా మాట్లాడిన రాహుల్ క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్‌చేసారు. బిజెపి చెపుతున్నట్లుగా తానేమీ దేశవ్యతిరేక వ్యాఖ్యలుచేయలేదని, జాతి వ్యతిరేకిని కాదని రాహుల్ సమావేశంలో వివరణ ఇచ్చారు. అంతేకా కుండా తాను ఏదేశాన్ని కూడా జోక్యంచేసుకోవాలనికూడా విజ్ఞప్తిచేయలేదని స్పష్టంచేసారు. రాహుల్ సమావేశం ప్రారంభంలో ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదు. అయితే వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. దీనితో బిజెపి ఎంపిలు మధ్యలో జోక్యంచేసుకుని రాహుల్ వ్యాఖ్యలకు అడ్డుతగిలారు రాహుల్‌వ్యాఖ్యలకు బిజెపి ఎంపిలు స్పందిస్తూ ఇది సరైన వేదిక కాదని చెప్పడంతో రాహుల్, ఇతర ఎంపిలమధ్య తీవ్ర వాగ్వాదంచోటుచేసుకుంది. కమిటీఛైర్మన్ విదేశాంగమంత్రి జైశంకర్ జోక్యం చేసుకుని సమావేశం అం శాలకు సంబంధించి మాత్రమే మాట్లాడాలని కోరారు. అంతకు ముందు బిజెపి ఎంపిలు కూడా మాట్లాడుతూ అనేక మంది నాయకులు భారత్ జి20 అధ్యక్షస్థానం వహించడం వంటి కీలక అంశాలను పక్కదారి పట్టించాలనిచూస్తున్నారని విమర్శిం చారు. భారత ప్రజాస్వామ్యవ్యవస్థలో అత్యవసర పరిస్థితి అతిపెద్ద మచ్చవంటిదని ఎంపిలు పేర్కొన్నారు. దీనితో రాహుల్ మాట్లాడుతూ ఎంపిలు కీలక అంశాన్ని కాదని మాట్లా డుతున్నారని చెప్పిన తర్వాత విదేశాంగమంత్రి జోక్యం చేసుకుంటూ రాహుల్ ఏం చెప్పాలనుకున్నా పార్లమెంటులోనే చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్, టిఎంసి ఎంపి శత్రుఘ్నసిన్హా, శివసేన నేత ప్రియాంక చతుర్వేది, బిజెపిఎంపిలు జివిఎల్ నరసింహారావు, డిడి రాజేష్ రాయ్, మహేశ్ జెఠ్మలానీ, అనిల్ ఫిరోజియాతదితరులు హాజరయ్యారు. లండన్‌లో రాహుల్‌చేసిన వ్యాఖ్యలకు ఆయన వెంటనే దేశానికి క్షమాపణలు చెప్పాలని నలుగురు కేంద్ర మంత్రులు పార్లమెంటు బయట మాట్లాడుతూ డిమాండ్ చేసారు. భారత్‌లోప్రజాస్వామ్యం ముప్పుఎదుర్కొంటున్నదన్న వ్యాఖ్యలపై వారు ధ్వజమెత్తారు. లండన్‌లో మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణక్రమం ఇపుడు ప్రమా దంలో ఉందని దేశంలోని రాజ్యాంగ సంస్థలపై మూకుమ్మడి దాడులు జరుగుతున్నాయని రాహుల్ విమర్శించారు.

# ఇమ్రాన్, పిటిఐ నేతలు 12 మందిపై ఉగ్రవాద కేసులు నమోదు



**ఇస్లామాబాద్, మార్చి 19:** పాకిస్థాన్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆయన మద్దతుదారులు 12 మందిపై విధ్వంసం, ఉద్రిక్తతలకు పాల్పడ్డారన్న అభియోగాలపై పాక్‌పోలీసులు ఉగ్రవాదనేరాలపై కేసులునమోదుచేసారు. విధ్వంసం, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి, జ్యుడిషియల్‌కాంప్లెక్స్ బయట అశాంతిని రేకెత్తించారని వారిపై ఎఫ్ఐఆర్‌నమోదుచేసారు. ముందురోజు ఇస్లామాబాద్ కోర్టుకాంప్లెక్స్‌వద్ద పెద్ద ఎత్తున ఘర్షణలు చోటుచేసుకున్నాయి. లాహోర్‌నుంచి ఇస్లామాబాద్ కోర్టుకు హాజర్యేందుకు ఇమ్రాన్ ఖాన్ తోషాఖానా కేసు విచా రణకు హాజరయ్యారు. ఈ సందర్భంగానే పిటిఐ కార్యకర్తలు, పోలీసులమధ్య తీవ్రస్థాయి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. 25 మంది పోలీసులు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. దీనితో అదనపు జిల్లా జడ్జి జాఫర్ ఇక్బాల్ కోర్టు విచారణను ఈనెల 30వ తేదీకి వాయిదా వేసారు. ఇమ్రాన్‌ఖాన్‌తోపాటు వాంటెడ్ పిటిఐ నాయకులు, 17 మంది కీలకనేతలపై ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. కార్యకర్తలు పోలీస్ చెక్‌పోస్టును ధ్వంసం చేసారని, జ్యుడిషియల్ కాంప్లెక్ ప్రధాన ద్వారాన్ని కూడా ధ్వంసంచేసారని పోలీసులు తెలిపారు. మొత్తం ఇప్పటివరకూ 18 మందిని అరెస్టుచేసారు. ఉద్రిక్తతలు, హింస, రాళ్ల రువ్వడం వంటి ఆరోపణలపై కేసులు నమోదుచేసారు. అంతే కాకుండా ఈసంఘటనలో రెండు పోలీస్ వాహనాలు, ఏడు మోటారుసైకిళ్లు కూడా ధ్వంసం అయ్యాయి. ఎస్‌హెచ్‌ఒ అధికార వాహనాన్ని కూడా ధ్వంసంచేసినట్లు తేలింది. 70ఏళ్ల ఇమ్రాన్‌ఖాన్ లాహోర్‌నుంచి ఇస్లామాబాద్‌కోర్టుకు భారీ కాన్వాయ్‌తో వచ్చారు. విచారణకు హాజరువుతున్న క్రమం లోనే సుమారు పదివేలమంది సాయుధ పంజాబ్‌పోలీసు సిబ్బంది ఖాన్ జమాన్‌పార్క్ నివాసంపై దాడిచేసారు. డజన్లకొద్దీ పార్టీ కార్యకర్తలను అరెస్టుచేసారు. బారికేడ్లను, షామియానాలను తొలగించి వందలాదిమంది మద్దతు దారులను అక్కడినుంచి పంపించివేసారు. తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేస్తారన్న సమాచారంతో వేలాదిగా పిటిఐ కార్యకర్తలు ఇమ్రాన్ జమాన్‌పార్క్ నివాసానికి చేరుకో వడంతో ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇంటిగేటును ధ్వంసంచేసి ఇంట్లోకి ప్రవేశించారని, తర్వాత ఇంటిని మొత్తం సోదా చేసినట్లు ఇమ్రాన్ ఆరోపించారు. ఇంట్లో తన సతీమణి ఒక్కరే ఉన్న తరుణంలో పంజాబ్‌పోలీసులు విధ్వంసం సృష్టిం చారన్నారు. లాహోర్‌లోని ఈ పోలీస్ ఆపరేషన్‌లో పదిమంది పిటిఐ కార్యకర్తలు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. పిటిఐ నాయ కుడు ఫవద్‌చౌదరి మాట్లాడుతూ పోలీస్ అధికారులపై ఫిర్యా దులుచేసామని, కేసులునమోదుకు కృషిచేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి న్యాయవాదుల బృందాన్ని కూడా పిలి పించారు. ఇమ్రాన్‌ఖాన్ నివాసంలోకి వెళ్లకూడదన్న హైకోర్టు ఆదేశాలను సైతం పోలీసులు ధిక్కరించారని, కొన్ని వస్తు వులను చోరీ చేసారని, జ్యూస్ బాక్సులను తీసుకుపోయారని, అమాయకులను హింసించారని ఫవద్ చౌదరి ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడం క్షమించరాని నేరమని, హైకోర్టు తన ఉత్తర్వులను పరిరక్షించాల్సిన అవసరం ఉం దని, అక్రమదాడుల పోలీస్ అధికారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు.

# న్యాయవ్యవస్థ స్వతంత్రత పరిరక్షణకే కొలీజియం: న్యాయమంత్రి రిజిజు వ్యాఖ్యలపై చీఫ్ జస్టిస్ కౌంటర్

**న్యూఢిల్లీ, మార్చి 19:** శాసన కార్యనిర్వాహక న్యాయవ్యవస్థలకు దిశానిర్దేశం చేసేది రాజ్యాంగమేనని ఆమూడింటి బాధ్యతలకు సంబంధించి లక్ష్మణరేఖ ఉంటుందని కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్‌రిజిజు చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టించాయి. పాల నాపరమైన నియామకాల్లో జడ్జిలు జోక్యం ఉంటే న్యాయ విధులు ఎవరు నిర్వహిస్తారన్నారు. ప్రధాన ఎన్నికల కమి షనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ధర్మాస నం ఇచ్చిన తీర్పుపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందించి వ్యాఖ్యలు చేసారు. దేశ వ్యతిరేక ముఠాలో భాగస్వాములైన కొందరు సామాజికవేత్తలు కొద్దిమంది మాజీ జడ్జిలు కోర్టులు విపక్ష పాత్రపోషించాలని కోరుతున్నాయన్న కిరెన్‌రిజిజు వ్యాఖ్యలపై సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్ర చూడ్ ఘాటుగా స్పందించారు. న్యాయమూర్తుల నియామకం కోసం ఏర్పాటుచేసుకున్న కొల్లిజియం ఉత్తమమైన వ్యవస్థ అని సమర్థించారు. న్యాయశాఖమంత్రితో తాను వాదనలు చేయాల నుకోవడంలేదని, ఆయన అభిప్రాయం ఆయనది నా అ భిప్రాయం నాది అని అన్నారు. భిన్నాభిప్రాయాలుంటే తప్పు లేదని, న్యావ్యవస్థలోనే కాదు ప్రభుత్వంలోనూ అభిప్రాయ బేధాలు ఉన్నాయన్నారు. కొల్లిజియం ప్రధాన లక్ష్యం న్యాయ వ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడమేనని, బాహ్య ప్రభావాల నుంచి దానికి రక్షణ కవచం ఏర్పాటు చేసుకోడమేనని సిజెఐ అన్నారు. వ్యవస్థను ఉన్నది ఉన్నట్లుగా ముందుకు తీసు కెళ్లడమే ప్రధాన న్యాయమూర్తిగా తన బాధ్యతన్నారు. జడ్జిల నియామకాలకు సరైన నిబంధనలు పాటిస్తున్నామన్నారు. తీర్పుల్లో ఇతరులజోక్యంపైమాట్లాడుతూ ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న దానిపై ప్రభుత్వంనుంచి ఒత్తిడి ఉండగదని, న్యాయమూర్తిగా నా 23 ఏళ్లకెరీర్‌లో ఏకేసులోను పలానా తీర్పు ఇవ్వాలని ఎవ్వరూ తనకు చెప్పలేదన్నారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులపై వస్తున్న ట్రోలింగ్స్‌పై చీఫ్



జస్టిస్ స్పందిస్తూ అలాంటి వ్యంగ్యాస్త్రాలు తమను ప్రభావి తం చేయలేవన్నారు. మాజీ సిజెఐ జస్టిస్ యుయు లలిత్ కొల్లిజియం వ్యవస్థ ఆదర్శప్రాయమైనదని పేర్కొంటే మరో మాజీ సిజెఐ జస్టిస్ ఎస్ఎబాబ్డే దానిని సమర్థిస్తూనే ప్రభుత్వ అభిప్రాయం కూడా కీలకమేనని వ్యాఖ్యానించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1070, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,95,420

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 1070 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,95,420కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,58,703 మంది కోలుకోగా 5915 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,802కుచేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనాకారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్‌కేసులసంఖ్య 81,39,501కిచేరగా,79,89,909 మం దివరకు కోలుకున్నారు.1,48,428మందిప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,32,273కి చేరింది.అందులో 67,58,924 మంది కోలుకున్నారు.71,594మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసు లసంఖ్య40,75,375కిచేరింది.అందులో40,34,481మందికోలుకోగా 40,317 మందిమరణించారు.తమిళనాడులోకరోనాబాధితులసంఖ్య 35,95,528కి చేరింది.అందులో35,57,149మందికోలుకోగా38,050మంది మరణించారు.

# 68.24కోట్లకు పెరిగిన కేసులు: 68.19 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మార్చి 19:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి.కొత్త కొత్త ఉపవేరియంట్లు వెలుగులోకి వస్తుండటంతో ప్రజానీకం మరింత కలవరపడుతోంది. చిన్నదేశాల్లో అయితే ఈఆందోళన మరింత ఎక్కువగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 68.24కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.19 లక్ష లమందిచనిపోయారు. మరో 40,190 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.53కోట్లకుపైగా నమో దుకాగా మరో 2.03కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.73కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.25 లక్షలమంది చనిపోయారు. మరో 6459 మందిపరిస్థితి ఆందో ళనగా ఉంది.రికవరీలు 24.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు.ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.53 కోట్లమందికికరోనాసోకి 16.17 లక్షలమంది చనిపోయారు. మరో 7413 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.89 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 21.49 కోట్లకుపైగానమోదు కాగా 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,528మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.81 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపో యారు. మరో 10,187 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.67లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్ల కుపైగా నమోదుకాగా 2,58,622 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,66,939 మందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా ఉన్న బాధితుల్లో ఇప్పటివరకూ 26,476 మంది చనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 1,27,009మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ సతమతం అవుతున్నారు.

# భారత్‌లో అమెరికా రాయబారిగా ఎరిక్ గార్సెట్టీ



**వాషింగ్టన్, మార్చి 19:** రెండేళ్లకుపైగా సుదీర్ఘ విరామం తర్వాత అమెరికా భారత్‌లో తన రాయబారిని నియ మించింది. లాస్‌ఏంజెల్స్ మేయర్‌గా పనిచేసిన ఎరిక్ గార్సెట్టీని భారత రాయబారిగా నియమిస్తున్నట్లు వైట్‌హౌస్ అధికారులు ప్రకటించారు. సెనేట్‌లో కూడా 52:42 ఓట్లతేడాతో ఆమోదం లభించింది. దీనితో మరి కొన్ని రోజుల్లోనే ఆయన ఢిల్లీలోని రాయబార కార్యాల యానికి వస్తున్నట్లు స్పష్టం అయింది. 2021 జనవరిలో కెన్నెత్ జెస్టర్ పదవీకాలంముగిసిన తర్వాత ఇప్పటివరకూ భారత్‌లో అమెరికారాయబారిని నియమించలేదు. 1993లో 14 నెలలపాటు అమెరికా ఢిల్లీలో రాయబారిని నియమించలేదు. అప్పట్లో ఏదాదిదంటే తప్పనిసరిగా భారత రాయబారిగానియమించిన థామస్ పికెరింగ్‌ను మాస్కోకు బదిలీచేసిన క్లింటన్‌ప్రభుత్వంమళ్లీ ఎవరినీ నియమించలేదు. 1993 మార్చినుంచి 1994 ఆగష్టు మధ్య అమెరికా విదేశాంగ అధికారి ఒకరు అదనంగా భారత రాయబారి బాధ్యతలుపర్యవేక్షించారు. అమెరికా అంతర్గత రాజకీయాలవల్లనే సుదీర్ఘకాలం రాయబారిని నియమించకపోవడానికి కారణమని తెలుస్తోంది. వాస్త వానికి గార్సెట్టీని 2021 జులై తొమ్మిదినే అధ్యక్షుడు జోబైడెన్ నామినేట్ చేసారు. కానీ సెనేట్ ఆమోదం కోసం 20 నెలల సమయం పట్టింది. డెమొక్రాట్‌పార్టీకి చెందిన గార్సెట్టీ బైడెన్‌కు అత్యంత విధేయుడు. బైడెన్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో కీలకపాత్రపోషించారు. బైడెన్ కేబి నెట్‌లో చోటు లభిస్తుందని అంచనాలు కూడా వచ్చాయి. గార్సెట్టీ అమెరికాసెనేట్‌లో అధికారిగా 12ఏళ్లపాటు పని చేసారు. 2013లోలాస్‌ఏంజెల్స్ మేయర్‌గా ఎన్నిక య్యారు.తొలియూదు జాతీయుడుగా ఎరిక్ రికార్డు సాధిం చారు. తొమ్మిదేళ్లపాటు ఆయన మేయర్‌గా పనిచేసారు.

# ఎక్స్‌ప్రెస్‌వేపై బస్సు ప్రమాదం

## 17 మంది మృతి,30 మందికి గాయాలు



**ధాకా, మార్చి 19:** ధాకాసమీపంలో జరిగిన ఘోరమైన బస్సు ప్రమాదంలో కనీసం 17 మంది చనిపోగా మరో 30 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. అత్యంత వేగంగా వెళుతున్న బస్సు అదుపుతప్పి రోడ్డుపక్కనే దిగబడి పోయింది. మృతులసంఖ్య మరింతగాపెరిగేప్రమాదం ఉంది. తీవ్ర గాయాలపాలయిన వారిని ఆసుపత్రికి తరలిం చినట్లు పోలీసులు తెలిపారు. ఈ బస్సును ఎమాద్ పరి బాహన్ సంస్థ నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మదారిపూర్‌పోలీస్ ఎస్పి ఎండి మసూద్ ఆలమ్ మాటా ్లడుతూ గాయాలపాలయిన వారిని వివిధ ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా నడపడం, మెకా నికల్ వైఫల్యం కూడా తోడయిందని ఎస్పి తెలిపారు. ఫరీద్‌పూర్ డిప్యూటీ అసిస్టెంట్ ఫైర్ డైరెక్టర్ షిఫ్లూ అహ్మద్‌మాట్లాడుతూ బస్సు టైర్లు పంక్చర్ కావడంతో అదుపుతప్పి గుంతలోకి పడి పోయిందని, వేగంగా పడిపోవడంతో మృతుల సంఖ్య భారీగా ఉందని అన్నారు. మృతులను, గాయాల పాలయినవారిని ఇప్పటికీ గుర్తిం చలేదని తెలిపారు.

షోనాడంగా బస్ కౌంటర్ ప్రతి నిది ఎండి సాబుజ్‌ఖాన్ మాట్లాడుతూ ఎమాద్ పరిబా హన్ బస్సు ధాకాకు 43 మంది ప్రయాణీకులతో బయలు దేరిందని తెలిపారు. బంగ్లాదేశ్‌లో రోడ్డుప్రమాదాలు నిత్య కృత్యంగా మారాయి. వాహనాలను సరైనరీతిలో నిర్వ హించలేకపోవడం, ఎప్పటికప్పుడు సర్వీసు చేయిం చకపోవడం రోడ్ల దుస్థితి కారణం తోడవుతుంటే డ్రైవర్లకు సరైన శిక్షణ లేకుండానే బస్సులను అప్పగిస్తుండటం వల్ల ప్రమాదాలు జరుగు తున్నట్లు పోలీస్, ఫైర్ అధికారులు పేర్కొంటున్నారు.

# బిజెపి షిండేవర్గంలో బయలుదేరిన చిచ్చు

## బిజెపి చీఫ్ వ్యాఖ్యలపై షిండే వర్గం ఫైర్

**ముంబయి, మార్చి 19:** మహారాష్ట్రలో శివసేనను చీల్చి బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏక్‌నాథ్‌షిండే వర్గానికి షాక్ తగిలింది. రాష్ట్ర బిజెపి చీఫ్ చంద్రశేఖర్ బావన్‌కులే మాట్లాడుతూ బిజెపి, ఏక్‌నాథ్‌షిండే శివసేనలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకుగాను కేవలం 48 స్థానాలు కేటాయిస్తామని చెప్పడం అగ్నికి ఆజ్యంపోసింది. మొత్తం 288 స్థానాల్లో సేనకు 48 స్థానాలు కేటా యించడంపైనే షిండే వర్గం ఫైర్ అవుతోంది. బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో బావన్‌కులే మాట్లా డుతూ సీట్ల పంపకం వివరాలు ఖరారుకాలేదని తన ప్రసంగాన్ని తప్పుగా అర్థంచేసుకున్నారని, మీడియాలో తప్పుగా వచ్చిందని సర్దుబాటుచేసుకున్నారు. శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ మాట్లాడుతూ సేన కనీసం 130నుంచి 140స్థానాల్లో పోటీచేస్తుందని, సేన అభ్యర్థులకు గెలిచే స్థానాల్లోనే పోటీ ఉంటుందని అన్నారు బిజెపి తమకంటే పెద్దపార్టీ అని బిజెపని మరికొన్ని స్థానాలకు పోటీచేసే హక్కు ఉంటుందని, అయితే శివసేనపరంగా తాము కనీసం 125స్థానాల్లో పోటీ



చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాకుండా భవాంకులే ఇప్పటినుంచే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అర్థరహితమని అన్నారు. ఇదేమీ షిండేవర్గం కాదని, బాలాసాహెబ్ స్థాపించిన శివసేన అని గైక్వాడ్ చెప్పారు. బిజెపి శివసేన పొత్తులు బాలాసాహెబ్‌తోనే ప్రారంభం అయ్యాయని, మా పొత్తులు అన్నీ కూడా ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, డిప్యూటీసిఎం దేవేంద్ర ఫడ్న విస్‌తోనే అని అన్నారు. ఇక పొత్తులపరంగా చూస్తే ఈ నాయకులే నిర్ణయిస్తారన్నారు. వీరుకాకుండా మరొకరు ఎవ్వరూ కూడా వీటిని ప్రకటించలేరని, అందువల్ల భవాం కులే వ్యాఖ్యలకు అర్థంలేదని అన్నారు.

# శరీరాకృతి కోసం మహిళల్లో పెరుగుతున్న అనవసర అపోహలు

## శస్త్రచికిత్సల కోసం రూ. నాలుగు నుంచి 15 లక్షల వ్యయం

**ముంబయి, మార్చి 19:** మారుతున్న ఆధునిక పోకడలు, మరింత స్లిమ్‌గా కనిపించాలన్న ఆతృతలో ఆధునిక మహి ళలు తమ స్థన పరిమాణాన్ని కూడా తగ్గించుకునేందుకు తహతహలాడుతున్నారు. భారీగా కనిపించే స్థన పరి మాణం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అందు వల్లనే వీటిలో పెరిగిన కొవ్వును తొలగించడంద్వారా వాటి సైజునను కూడా తగ్గించుకునేందుకు వైద్యులను ఎక్కువ సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. వీటివల్ల శారీరక సమస్యలు కూడా తమకు అధికం అవుతున్నాయని, మానసిక వ్యాకులత కూడా పెరుగుతున్నట్లు ఈ మహిళలు చెపు తున్నట్లు ఒసర్వేలో తేలింది. 2021 సంవత్సరంలో సుమారు 15 వేలమంది మహిళలు దేశంలో తమ స్థనాల్లోపెరుగుతున్న కొవ్వును తొలగించుకుని పరిమాణం కూడా తగ్గించుకునేందుకు శస్త్రచికిత్సలుచేయించుకున్నట్లు తేలింది. రానురాను ఈసంఖ్య 31,608కి చేరిందని ఈ మహిళల్లో ఎక్కువమంది బ్రెస్ట్ ఇంప్లాంట్స్ చేయిం చుకున్నవారేనని తెలుస్తోంది. అయితే ఈ స్థనాల పరిమాణం తగ్గించుకునే సర్జరీల తర్వాత దుష్ఫలితాలు కూడా ఎక్కువవుతున్నాయి. కండరాల నొప్పులు, మం దగించడం, మెడనొప్పి, తలనొప్పి, భుజాలనొప్పి, దిగువ భాగంలోనొప్పులు, చర్మవ్యాధులు అనేకం ఎదురవు తున్నట్లు కూడా వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2020లో 4,26,363 మంది తమ పరిమామాణాలను తగ్గించుకునే శస్త్రచికిత్సలు చేయించుకున్నట్లు సమాచారం. స్థనాల తగ్గింపునకు 15,420 మంది శస్త్రచికిత్సలు చేయిం చుకుంటే 31,608 మంది తమ స్థనపరిమాణం పెంచు కునేందుకు చికిత్సలు తీసుకున్నట్లు తేలింది. అదే ప్రపంచ వ్యాప్తంగా అందిన వివరాలప్రకారం మొత్తం 16,24, 281 మంది స్థనాల పరిమాణాన్ని పెంచుకునేందుకు వైద్యులను సంప్రదించి చికిత్సలుపొందినట్లు తేలింది. ముంబయిలోని జుహూవద్ద ఉన్న నానావతి ఆసుపత్రి వైద్యనిపుణులు డా.దేవ్‌యాని బార్వే మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో తాను ఎన్నో శస్త్రచికిత్సలుచేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్‌సర్జన్ డా. అనిల్ టిబ్రేవాలా మాట్లా డుతూ స్థనప రిమాణం తగ్గించుకునే శస్త్రచికిత్సలకే ఎక్కువ డిమాండ్ పెరుగుతున్నదని, అలాగే చిన్నసైజుపరిమాణంలో ఉన్న స్థనాలను పెంచుకునేందుకు కూడా శస్త్రచికిత్సలు కోరుతున్నవారి సంఖ్య గడచిన మూడేళ్లుగా పెరుగుతోం దని చెప్పారు. వారి శరీరాకృతికి తగినట్లుగా స్థనపరి మాణం లేకపోవడంతో ఎక్కువమంది శస్త్రచికిత్సలను ఆశ్రయిస్తున్నట్లు డా.బార్వే తెలిపారు. కొందరు మహిళల్లో టైట్‌బ్రాలు ధరించడంవల్ల కూడా శస్త్రచికిత్సల అనంతరం మచ్చలు ఏర్పడి, చర్మ వ్యాధులు వస్తున్నాయని, ఫలితంగా అల్సర్లు కూడా వస్తున్నట్లు డా.బార్వేతెలిపారు. వీటివల్ల మొట్టమొదటగా వచ్చే శారీరకరుగ్మత భుజాల నొప్పులని డాక్టర్ టిబ్రేవాలా తెలిపారు. మారుతున్న కాలంలో ఇపుడు కొందరు హార్మోనల్ పిల్స్, క్రీములు, స్టెరాయిడ్లు ప్రత్యామ్నాయ మార్గాల్లో వేలాదిరూపాయలు ఖర్చుచేసి ఆరోగ్యం పాడుచేసుకుంటున్నట్లు కూడా ఈ వైద్యనిపుణులు హెచ్చరించారు. సూపర్‌స్పెషాలిటీ ఆసు పత్రుల్లో ఈతరహా శస్త్రచికిత్సలకు నాలుగు లక్షలనుంచి 15లక్షలవరకూ ఖర్చవుతోంది. అయినా కూడా మహిళలు ఈ శస్త్రచికిత్సలవైపే ఎక్కువ మొగ్గు చూపిస్తున్నారు.

# ఈక్వెడార్, పెరూలో భారీ భూకంపం

## 15 మంది మృతి, వందలమందికి గాయాలు

**క్వీటో, మార్చి 19:** ఈక్వెడార్, పెరూలో భారీ భూకంపం సంభవించింది. ఈ భూకంపం ధాటికి 15మంది చని పోగా, వందలమంది గాయపడ్డారు. ఈక్వెడార్‌లో 14 మంది, పెరూలో ఒకరు మృతి చెందారు. ఈక్వెడార్‌లో 126మంది గాయపడ్డారు. పలు భవనాలు నేలమట్టం కాగా, భారీ ఆస్తి నష్టం జరిగింది. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.8గా నమోదైందని అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప కేంద్రం గ్వాయాక్విల్ నగరానికి 50 మైళ్ల దూరంలోని పసిఫిక్ తీరంలో ఉన్నట్లు గుర్తించారు. ఈక్వెడార్‌లోని భూకంపం బాధితులకు పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. గాయపడినవారిని సమీ పంలోని ఆస్పత్రులకు తరలించి వైద్యం అందిస్తున్నారు.



ఈక్వెడార్ అధ్యక్షుడు గ్విల్లెర్మో లాసో ఆదివారం భూకం పం ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మచాలాలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామ ర్శించారు.

# భారీగా అక్రమ మద్యం సీసాలు పట్టివేత

కొత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త



కొత్తూరుకు ఆనుకుని ఉన్న కల్లెమ్మ పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్ కాలనీ రోడ్డులో గల శ్రీ భవానమ్మతల్లి అమ్మవారి గుడి వద్ద భారీగా అక్రమ మద్యం సీసాలను కొత్తూరు పోలీసులు పట్టుకున్న ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం మండలానికి చెందిన నివగాం గ్రామం బజారువీధికి చెందిన బూరాడ విశ్వనాథం కుమారుడు సుందర నారాయణ అక్రమంగా 5900 రూపాయల విలువ గల 34 అక్రమ మద్యం సీసాలు తరలిస్తుండగా స్థానిక ఎస్సై మురపాక గోవింద తన సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే మరో ఘటనలో కొత్తూరు మండలం సిరుసువాడ గ్రామం మల్లా బాలచంద్రుడు కుమారుడు మల్లా ఫాల్గుణరావు రూ.1950 విలువ కలిగిన 10 అక్రమ మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తుండగా కొత్తూరు ఎస్సై స్వాధీనపర్చుకున్నట్లు విలేకర్లకు తెలిపారు. ఇదిలా ఉండగా రెండు వేర్వేరు కేసుల్లో సుమారు రూ.8వేలు విలువ కలిగిన 44 మద్యం సీసాలను ఇరువురు వ్యక్తుల నుంచి స్వాధీనపర్చుకుని వారిపై కేసు నమోదు చేసి పాతపట్నం సబ్‌జైలుకు తరలించినట్లు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద పేర్కొన్నారు. అక్రమ మద్యం సీసాలు పట్టివేతలో ఎస్సై ఎం.గోవింద వెంట సిబ్బంది కూడా ఉన్నారు.

# షన్ముఖరావు కుటుంబానికి అండగా ఉంటాం



మందస, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలో దున్నూరు పంచాయతీ పరిధిలోగల మొగలిపాడు గ్రామానికి చెందిన తెప్పల షన్ముఖరావు (42) బ్రెయిన్ స్ట్రోక్‌తో ఇటీవల హైదరాబాద్‌లో మరణించాడు. విషయం తెలుసుకున్న 1996 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రముక్కాం గ్రామంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు షన్ముఖరావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. షన్ముఖరావు క్లాస్‌మేట్స్ అందరూ ఒక వాట్సాప్ గ్రూప్ వేదిక ద్వారా ఇరవై ఎనిమిది వేల రూపాయలు కలెక్షన్ చేసి ఆదివారం షన్ముఖరావు కుటుంబానికి అందజేశారు. షన్ముఖరావుకి భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తన తోటి మిత్రులను చూసి షన్ముఖరావు తల్లి కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భార్య పిల్లలకు ధైర్యం చెప్పారు. మిత్రులు ఉదారతను చూసి దున్నూరు పంచాయతీ సర్పంచ్ తిమ్మల కృష్ణారావు మరియు ఎంపిటిసి తిప్పల ఉమాపతి మంచి కార్యక్రమమని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# కృతజ్ఞతా సభలో ఎమ్మెల్సీ 'వేపాడ'ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కలమట

కొత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఆదివారం విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన కృతజ్ఞతా సభకు పాతపట్నం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ పాతపట్నం నియోజకవర్గానికి చెందిన కొంత మంది తెదేపా అనుచర నేతలతో కలిసి వైజాగ్ వెళ్లి కార్యకర్తల కృతజ్ఞతా సభలో పాల్గొని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావును మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపినట్లు నియోజకవర్గ తెదేపా నేతలు ప్రకటన ద్వారా స్థానిక విలేకర్లకు తెలిపారు.

# కాలువ మూసివేయడంతో చెరువుగా మారిన రోడ్డు

## -హెచ్చరించినా పట్టించుకోని అధికారులు



ఆమదాలవలస, మార్చి 19 ప్రభాతవార్త

పట్టణ ప్రధాన మురికి కాలువను చెరువులోకి వెళ్లే మార్గాన్ని మూసి వేయడంతో చిన్నపాటి చినుకులకే పట్టణదారులు జలమయమయ్యాయి. పలుమార్లు పత్రికలు, పట్టణ పెద్దలు అధికారులకు విన్నవించినప్పటికి ఆ మాటలను పెడచెవిన పెట్టి టిపిఎస్ వారి అనుంగులతో కాసుల కక్కుర్తికి లోనై మార్గాన్ని మూసి వేశారన్న విమర్శలు ఉన్నాయి. ఉన్నతాధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు కూడా వాటిని తొలగించినట్లు తప్పుడు సమాచారాన్ని మున్సిపల్ ఉన్నతాధికారులకు అందించి మరో తప్పుకు తెర లేపారు. ఇదేమని ప్రశ్నించిన వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రలోభాలకు గురి చేస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో ఉన్న కొంత మంది బినామీలు ద్వారా పట్టణంలోని పలువురు యాజమాన్యాల వద్ద నెల మామూలు వసూలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మురుగునీరు పోయే మార్గాన్ని మూసివేయడంతో పట్టణ ప్రధాన రహదారితో పాటు ఎమ్మార్వోకార్యాలయం, శాసనసభాపతి క్యాంపు కార్యాలయంనకు వెళ్లే రోడ్డు పూర్తిగా జలమయమైంది. చిన్నపాటి ప్రకృతి విపత్తికి రోడ్లు చెరువులను తలపిస్తుంటే కనీసం అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. పాలకవర్గాలు లేకపోవడంతో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారని వాదన వినిపిస్తుంది. పరిస్థితుల్లో ప్రజలు మురుగునీరులో ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు కాసులు కక్కుర్తిలో కూరుకుపోయారని తెలుస్తోంది. మురుగునీరు పోయే దారిని మూసివేసి ఇంటి నిర్మాణం చేస్తున్నా కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. టిపిఎస్‌ను ఇంటి నిర్మాణం చెరువు గర్భంలో జరుగుతుందని దీనికి సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్తలను చూపించి ప్రశ్నించినప్పటికీ గోడ నిర్మిస్తే ఇల్లు ఎలా అవుతుందని తిరిగి ప్రశ్న వేశారు. పాలకులు పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొంటున్నాయని పట్టణ ప్రజలు వాపోతున్నారు. కొంత మంది చోటా నాయకులు పైరవీలు చేసి అధికారులను వారి గుప్పెట్లో ఉంచుకున్నారని వాదన కూడా జోరుగా వినిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ జలమయమైన రోడ్లును సరి చేయవల్సిన బాధ్యత అధికారులపై ఉంది. పెద్ద మున్సిపాలిటీలో శానిటేషన్ విభాగంలో పని చేసే అధికారి అందుబాటులో లేకపోవడంతో పట్టణంలోని చెత్త కాలువల్లో పేరుకుపోతుంది. దీంతో రోడ్ల మీదకు నీరు చేరి నరక కూపంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజావసరాలను గ్రహించి కాలువలను శుభ్రం చేయవల్సిన అవసరం ఉందని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలి

## -స్పీకర్ తమ్మినేని వినతిపత్రం అందజేసిన సంఘ ప్రతినిధులు



ఆమదాలవలస, మార్చి 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా సుదీర్ఘ కాలం పాటు సేవలందిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఏపీ కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సంజీవరెడ్డి, నాగార్జున తదితరులు కోరారు. ఈ మేరకు ఆదివారం ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు విజయవాడలో స్పీకర్ నివాసంలో వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో తమ సర్వీసుల క్రమబద్ధీకరణ అంశంపై చర్చ జరిగేందుకు అవకాశం కల్పించాలని వారు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ అంశంపై పాదయాత్ర సమయంలో ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. విద్యార్హతలు, సర్వీసులు ఆధారంగా వీలున్నంత ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని నాటి అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నేతగా నిండు సభలో ఇచ్చిన హామీని వారు గుర్తు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం క్రమబద్ధీకరణకు ముందడుగు వేయకపోతే, తాను అధికారం చేపట్టిన వెంటనే కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని స్పష్టం చేశారన్నారు. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోను ఇదే అంశాన్ని పేర్కొన్నారన్నారు. ఇచ్చిన హామీలు 98.5 శాతం అమలు కాగా, మిగిలి ఉన్న హామీల్లో ప్రధానమైన కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై నిర్ణయం తీసుకునేలా చూడాలని వారు స్పీకర్ విజ్ఞప్తి చేశారు. క్రమబద్ధీకరణకు ఆటంకంగా నిలిచే యాక్ట్ 2 ఆఫ్ 1994ను ప్రస్తుత శాసనసభ సమావేశంలో సవరణ జరిగేలా చూడాలని వారు విన్నవించారు. దీని వలన కార్పోరేషన్లు, సొసైటీలు, రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ మార్గం సుగమం అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రామినాయుడు, తారకరామారావు, నవీన్, శివ తదితరులు వినతిపత్రం సమర్పించారు.

# పట్టభద్రుల ఎన్నికలు వైసీపీకి చెంపపెట్టు

గార, మార్చి 19 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికలలో టీడీపీ ఘన విజయం సాధించిందని ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. గారలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పీస వెంకటరమణమూర్తి స్వగృహంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న వైసిపి ఎన్ని కుతంత్రాలు చేసినా పట్టభద్రులు టీడీపీకి పట్టం గట్టారని ప్రజలు చంద్రబాబు నాయకత్వానికి పూర్తిగా మద్దతు పలికి చంద్రబాబుని సిఎం చేయడానికి ముందస్తుగా ఈ పట్టం కట్టారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. అనంతరం కళింగపట్నం మాజీ ఎంపీటీసీ మైలపల్లి నూకయ్య మృతితో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈయనతో పాటు బడగల వెంకటప్పారావు, కొంక్యాన ఆదినారాయణ, మైగాపు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు

# 25న గార మండల సమావేశం

గార, మార్చి 19 ప్రభాతవార్త

ఈ నెల 25వ తేదీ శనివారం గార మండల సర్వసభ్య సమావేశం జరుగునని ఎంపీడీఓ శిమ్మ రామ్మోహనరావు తెలిపారు. ఎంపిపి గొండు రఘురాం అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

# సత్యసాయి సేవా సంస్థకు మారుతి వ్యాన్ వితరణ



వీరఘట్టం, మార్చి 19 ప్రభాతవార్త

సేవ చేయాలనే సంకల్పం ఉండాలే గానీ అది ఏ రూపంలోనైనా చేయొచ్చు. అటువంటి దాతృత్వం అతి కొద్ది మందిలోనే ఉంటుంది. అటువంటి కోవకి చెందినవారు శ్రీకాకుళం గురజాడ విద్యాసంస్థల అధినేత గుర్రెడ్డి స్వామినాయుడు. వీరఘట్టం మండలంలోని చిట్టపులివలస జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన శ్రీసత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా సంస్థకు ఏడు లక్షల ఏభై వేల రూపాయలు తన సొంత నిధులు వెచ్చించి మారుతి ఈకో కొత్త వ్యాన్‌ను కొనుగోలుచేసి సేవా సంస్థకు వితరణగా అందజేసి తనకున్న ఔదార్యాన్ని ఈ విధంగా చాటుకున్నారు. కొత్త వాహనాన్ని కొనుగోలు చేయడమే కాకుండా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు విక్రమపురం గ్రామానికి నిలువెత్తు నిదర్శనం. గతంలో ఉన్న పాత వ్యాను తరచూ మరమ్మతులకు గురి కావడంతో ఈ విషయం తెలుసుకున్న స్వామినాయుడు వెనువెంటనే కొత్త వ్యాన్‌ను కొనుగోలు చేసి సేవా సంస్థకు బహూకరించడంతో ఈ ప్రాంత ప్రజలు ఆయన సేవా నిరతికి జేజేలు పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, సత్యసాయి కన్వీనర్లు, జోనల్ కన్వీనర్లు, నారాయణ సేవా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులను ఉసిగొల్పి అంగన్వాడీ వర్కర్లను నిర్భందించడం అన్యాయం

కొత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లపై నిర్బంధం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు తమ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అంగన్వాడీ వర్కర్లుకి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ విజయవాడలో ధర్నా చేయాలని అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్ల యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే అంగన్వాడీ వర్కర్లు సమస్యలను పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి అంగన్వాడీ వర్కర్లు ఇళ్లకువెళ్లి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం అత్యంత దుర్మార్గమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, అంగన్వాడీ వర్కర్లు న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను తీవ్రతరం చేయడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# 24 అక్రమ ఒడిశా మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్ట్

పాతపట్నం, మార్చి 19 ప్రభాతవార్త

పాతపట్నం మేజర్‌పంచాయతీ పరిధిలోని కుమ్మరివీధి కూడలి వద్ద 24 ఒడిశా మద్యం బాటిళ్లతో వ్యక్తిని పట్టుకున్నామని ఎస్సై ఎన్.కామేశ్వరరావు తెలిపారు. పాతపట్నం కుమ్మరివీధికి చెందిన దున్న ధర్మారావు శనివారం పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద తనిఖీ చేయగా 24 ఒడిశా మద్యం బాటిళ్లు దొరికాయి. వీటి విలువ రూ.3,310లు ఉంటుందని బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

# వేపాడ చిరంజీవితో మాజీ ఎమ్మెల్యే కలమట

పాతపట్నం, మార్చి 19 ప్రభాతవార్త



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసే సభ కార్యక్రమంలో తోటి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి.

# నర్తుకు రాందాసు ఘన స్వాగతం



కంచిలి, మార్చి 19 ప్రభాతవార్త

వైఎస్సార్‌పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావుకు కంచిలి పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు ఘన స్వాగతం పలికారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఊరేగింపులో రాందాసు ఆయనకు కండువా వేసి స్థానిక రాధాకృష్ణ మందిరంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం రామారావుతో ఆయన గ్రామస్తులచే సెల్ఫీలు దిగారు. ఈ ఊరేగింపు కార్యక్రమం కంచిలి మెయిన్‌రోడ్డుమీదుగా భారీ జనాలతో మందుగుండు సామాగ్రితో జరిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్ధం చండీ హోమం



శ్రీకాకుళం, మార్చి 19 ప్రభాతవార్త

శ్రీకాకుళం పట్టణంలోని నీలమ్మతల్లి ఆలయ సమీపంలోని రొట్టవలస గ్రామంలో గల శ్రీశారదా కామేశ్వరమ్మ జ్యోతిషాలయం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ మావుడూరు సుబ్రహ్మణ్య శర్మ సోదరులు ఆధ్వర్యంలో భాస్కరభట్ల చంద్రశేఖర్‌శర్మ పర్యవేక్షణలో 11 మంది రుత్వికులతో లోకకళ్యాణార్ధం చండీ హోమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య శర్మ సోదరులు, చంద్రశేఖర్‌శర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్, మండప పూజలు తదితర పూజలతో చండి హోమం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సూర్యనమస్కారాలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సూర్య నమస్కారాల కార్యక్రమం అనంతరం విశేష హోమాలు నిర్వహించారు. అలాగే మహాలింగార్చన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా సోమవారంతో మహాపూర్ణాహుతి కార్యక్రమంతో ఈ చండీ హోమం ముగుస్తుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీకాకుళం వార్త

# చౌదరి కొత్తూరులో తెలుగు తమ్ముళ్ల సంబరాలు



కోటబొమ్మాళి, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీ పరిధి చౌదరి కొత్తూరు గ్రామంలో తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. ఆ పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల టీడీపీ బలపర్చిన ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు ఘన విజయం సాధించినందుకు గాను మిఠాయిలు పంచుకుని కేక్‌ను చిన్ని కోసి అందరికీ పంచిపెట్టారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయమే మన లక్ష్యమని అందుకు కార్యకర్తలంతా కష్టపడాలని చంద్రబాబునాయుడుకు ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా ముందకు సాగాలని చిన్ని పిలుపునిచ్చారు. అంతకు ముందు గ్రామంలోని దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ కార్యకర్త గంగు సుదర్శనరావు, బోర నాగభూషణరావు, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, చింతల సింహాచలం, బగ్గు రాంబాబు, బోర అప్పారావు, మెండ వీరాస్వామి, వాన శశిభూషణ్, బగ్గు మల్లేసు, కొయ్యాన రాములు, వాన భాస్కరరావు, మెండ రాములు, కార్యకర్తలు, పంచాయతీ నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ధర్మహుండీ ఏర్పాటు

కోటబొమ్మాళి, మార్చి 19 ప్రభాతవార్త

మండలంలోని చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో పంచదామ క్షేత్రంలో అదే గ్రామానికి చెందిన తిర్లంగి సురేష్ 8000 ఆర్‌ఎంతో ధర్మహుండీని ఏర్పాటు చేశారు. సంవత్సర కాలంగా క్షేత్రంలో ధర్మహుండీ లేకపోవడం గ్రహించి ఈ ఏర్పాటు చేశారని క్షేత్ర ప్రతినిధి ఉప్పాడ కనకరాజు తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు పంచదామ క్షేత్ర సకల దేవతల అనుగ్రహం కలగాలని ఆయన ఆకాంక్షించారు.

# అలియన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు



ఇచ్ఛాపురం, మార్చి 19 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం దక్షిణ ముఖద్వారం జాతీయ రహదారి ధనరాజ తులసమ్మ ఆలయం జంక్షన్ వద్ద అలియన్స్ క్లబ్ ఆధ్వర్యంలోసూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. వీటిని సిఐ ఆర్.ఈశ్వర్‌ప్రసాద్ ఆవిష్కరించారు. క్లబ్ ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లోనే విస్తృత సేవా కార్యక్రమాలుచేస్తున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌ఎస్సై కూన గోవిందరావు, హెచ్‌సి రామారావు, లోపింటినర్సింహమూర్తి, తిప్పన లక్ష్మణరెడ్డి, దక్కత గోపినాద్‌రెడ్డి, ఉమాశంకర్, యోగి, రమణ, వెంకటరావు, చంద్రశేఖర్‌రెడ్డి, భీష్మ, బాల, వెంకటరమణ, బాలకృష్ణ, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# 'గొర్రెలు కాపర్లను కించ పర్చవద్దు'



ఇచ్ఛాపురం, మార్చి 19 ప్రభాతవార్త

గొర్రెలు కాసేవారిని హీనులుగా కించ పర్చవద్దంటూ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్‌కు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిరామారావు తమ కుల దైవమైన కృష్ణుని పాత్రలో ఆరాధించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ యాదవులను గౌరవించడం లేదని జిల్లాలో పదవులు ఇవ్వడం లేదని అన్నారు. వెయ్యి గొర్రెలున్న మందలో ప్రతి గొర్రెను గుర్తు పెట్టుకోగలిగే నైపుణ్యం ఉన్న గొర్రెల కాపర్లుపై చేసిన వ్యాఖ్యలను విరమించుకుని క్షమాపణ చెప్పాలని, లేదంటే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# రెండేళ్ల పదవీ ప్రయాణం తృప్తినిచ్చింది



ఇచ్ఛాపురం, మార్చి 19 ప్రభాతవార్త

మున్సిపల్ కౌన్సిలర్‌గా,చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించి రెండేళ్ల పదవీ కాలం ముగియడంతో తన ప్రయాణం ఎంతో తృప్తినిచ్చిందని వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలను ప్రోత్సహిస్తూ అభివృద్ధి చేస్తున్నారని, తనను ఎన్నుకున్న సహచర కౌన్సిలర్లుకు ధన్యవాదాలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్‌మీడియా వింగ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొత్తూరులో ముమ్మరంగా వాహన తనిఖీలు



కొత్తూరు, మార్చి 19 ప్రభాతవార్త

కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొత్తూరు పోలీసులు ఆదివారం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం జరిపిన వాహన తనిఖీల్లో భాగంగా వాహన పత్రాలను పరిశీలించారు. ఎటువంటి పత్రాలు లేకుండా రోడ్లపై వాహనాలు తిరిగే వారిపై పెనాల్టీలను వేస్తూ హెచ్చరికలు జారీ చేశారు. ప్రధానంగా యువతపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే అక్రమ రవాణా జరుపుతున్న వారిపై నిఘా పెట్టారు. అనుమానిత వాహనాలు వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టిన కొత్తూరు పోలీసుల తీరు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. వాహన తనిఖీల్లో ఎఎస్ఐ శివాజీరెడ్డి కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# టీమిండియా అవమానకర ఓటమి




ఆట

## పది వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు
## మ్యాచ్ ఆరంభంనుంచే వికెట్లుకోల్పోయిన భారత్
## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా మిచెల్ స్టార్క్




**విశాఖపట్టణం:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగిన రెండో వన్డేలో భారత్ అవమానకరంగా ఓటమి పాలయింది. విశాఖపట్టణం వేదికగా ఆదివారం జరిగిన ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు టీమిండియాను పది వికెట్ల తేడాతో అలవోకగా ఓడించింది. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా 26 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ కాగా ఈ లక్ష్యాన్ని కేవలం 11 ఓవర్లలోనే ఆస్ట్రేలియా టీమ్ వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 66 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.
36 బంతుల్లో ఆరుఫోర్లు, ఆరుసిక్స్‌లతో గడగడలాడించాడు. ట్రావిస్‌హెడ్ కూడా 51పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 30 బంతుల్లో పదిఫోర్లుచేసి మొదటినుంచే టాప్‌గేర్‌లో పోటీపడ్డారు. తొలి వన్డేలో భారత్ ఐదు వికెట్లతేడాతో గెలిచింది. మూడు వన్డేలసిరీస్‌ప్రస్తుతం 1:1తో సమంగా మారింది. ఇక విజేతను నిర్ణయించే చివరి వన్డే బుధవారం చెన్నైలోని చేపాక్ స్టేడియంలో జరుగుతుంది. 118 పరుగుల లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా ఓపెనర్లుట్రావిస్ హెడ్, మిచెల్‌మార్ష్ దూకుడుగా ఆడారు.
ఇన్నింగ్స్ రెండో ఓవర్‌వేసిన సిరాజ్ బౌలింగ్‌లోట్రావిస్ హెడ్ బ్యాక్‌టుబ్యాక్‌ఫోర్లు కొట్టాడు. మూడో ఓవర్‌లో షమీకి మిచెల్‌మార్ష్ బ్యాక్‌టుబ్యాక్ బౌండరీలు దంచేసాడు. ఆ తర్వాత మళ్లీ ఇన్నింగ్స్ ఆరోవోవర్‌లో సిరాజ్‌కు ట్రావిస్‌హెడ్ వరుసగా నాలుగుఫోర్లు బాదేశాడు. ఇకహార్ధిక్ పాండ్యాయ ఇన్నింగ్‌స ఎనిమిదవ ఓవర్‌లో మిచెల్‌మార్ష్ చుక్కలుచూపించాడు. ఆ ఓవర్‌లో మూడు సిక్సర్లు బాదిన మార్ష్‌కేవలం 28 బంతుల్లోనే తన అర్ధసెంచరీపూర్తిచేసాడు. కుల్దీప్‌యాదవ్, అక్షర్‌పటేల్‌ని కూడా ఓపెనర్లు వదిలిపెట్టలేదు. తొలుత బ్యాటింగ్ చేపట్టిన టీమిండియా ఆరంభంనుంచే వికెట్లు నష్టపోతూ వచ్చింది. రోహిత్‌శర్మ 15, శుభ్‌మన్‌గిల్, సూర్యకుమార్‌యాదవ్‌లు పరుగుల్లేకుండానే క్రీజును వీడారు చకెఎల్‌రాహుల్ తొమ్మిదిపవర్‌ప్లేలోనే వరుసగా మిచెల్‌స్టార్క్ దెబ్బకు ఔట్ అయ్యారు. విరాట్‌కోహ్లీ 35 బంతుల్లో నాలుగు ఫోర్లతో 31పరుగులుచేసాడు. చివరిలో అక్షర్‌పటేల్ 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండు సిక్సర్లతో జట్టుపరువు కాపాడాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్‌స్టార్క్ ఐదు వికెట్లుతీస్తే సీన్ అబ్బాట్‌మూడు, నారుథన్ ఎలిస్ రెండు వికెట్లుతీసారు. ఇక ఈమ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్‌గా మిచెల్‌స్టార్క్ నిలిచాడు.

## అనుకున్నంత స్కోరు సాధించలేకపోయాం: రోహిత్‌శర్మ




**విశాఖపట్టణం:** ఆసీస్‌తో జరిగిన రెండో వన్డేమ్యాచ్‌లో తగినంత స్కోరును బోర్డుపై కొనసాగించలేకపోయామని, వరుసగా వికెట్లు నష్టపోవడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పాడు. బ్యాటింగ్ వైఫల్యం వల్లనే ఓటమి పాలయ్యామని రోహిత్ చెప్పాడు. ఆదిలోనేశుభమన్‌గిల్ వికెట్ జారినతర్వాత తనతోపాటు కోహ్లీ ఇద్దరూ 30నుంచి 35 పరుగులు వేగంగాచేసామని, కానీ తర్వాత తాను వికెట్ నష్టపోయానని వెంటనే బ్యాక్‌టుబ్యాక్ వికెట్లునష్టపోయామన్నాడు. దాంతోటీమ్ వెనకడుగు వేసి మళ్లీపుంజుకోలేకపోయిందని రోహిత్ వివరణ ఇచ్చాడు. 117 పరుగులుమాత్రమే చేసే పిచ్‌కాదని, మేం తగినంత స్కోరును కూడా రాబట్టలేకపోయామన్నాడు. ఆసీస్ ఎడమచేతివాటం ఫాస్ట్‌బౌలర్ మిచెల్‌స్టార్క్ బంతిని స్వింగ్‌చేస్తూ మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసాడు. భారత బ్యాటర్లు తడబడిన ఇదేపిచ్‌పై ఆసీస్‌ఓపెనర్లు మిచెల్‌మార్ష్ 66 చేసాడు. ట్రావిస్‌హెడ్ 51పరుగులుచేసి నాటౌట్‌గా నిలతిచారు. అలవోకగా షాట్స్ ఆడగలిగారు. స్టార్క్ అద్భుతమైన బౌలర్ అని కొత్త బంతితో అద్భుతాలుచేస్తాడన్నాడు. స్టార్‌కొత్త బంతిని స్వింగ్‌చేసి ఇబ్బందిపెట్టాడని రోహిత్ అన్నాడు.

## రెండో వన్డే స్టేడియంలో హీరో నాని సందడి




**విశాఖపట్టణం:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య విశాఖ స్టేడియంలోజరిగిన రెండో వన్డేలో సినీ హీరోనాని సందడిచేసారు. ఆతడు హీరోగా నటించిన దసరా సినిమా ఈనెల 30న విడుదలకాబోతోంది. దసరా మూవీ ప్రమోషన్‌లో విశాఖవచ్చిన నాని రెండో వన్డేకి ముందు మైదానంలో కాసేపు సందడిచేసాడు. ఈక్రమంలో మ్యాచ్‌కామెంటేటర్లుగా ఉన్న మాజీ క్రికెటర్లతో మాట్లాడిన నాని, దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్‌కి తన కవర్‌డ్రైవ్ స్కిల్స్‌కూడా చూపించాడు. జెర్సీ మూవీలో నాని ప్రొఫెషనల్‌క్రికెటర్ పాత్రపోషించాడు. ఈ సినిమాకోసం చాలారోజులు నాని క్రికెట్‌ప్రాక్టీస్‌చేసాడు. వైజాగ్ వన్డేలో నాని ప్రనత్యేకంగా తయారుచేయించిన జెర్సీని వేసుకున్నాడు. ఆజెర్సీ వెనుక ధరణి మబార్చి30 అని రాసి ఉంది. దసరా సినిమాలోనాని ధరణి క్యారెక్టర్‌పోసించాడు. ఈమూవీలో నానికి జోడీగా కీర్తిసురేష్ నటించింది. ఈ టీషర్ట్‌ధరించి స్టేడియానికి వచ్చిన నానినిచూసిన క్రికెట్ అభిమానులతోపాటు క్రికెటర్లు, మాజీ క్రికెటర్లు కూడా సంతోషం వ్యక్తంచేసారు.

## వన్డేసిరీస్ డిసైడింగ్‌మ్యాచ్ టికెట్లకోసం క్యూలు!



**చెన్నై:** భారత్‌లోక్రికెట్‌ఫీర్ పీక్‌స్థాయిలో ఉంటుందనడానికి టికెట్ల కొనుగోలుకు వచ్చే అభిమానులే నిదర్శనం. భారత్‌ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగే సిరీస్ డిసైడింగ్ మ్యాచ్ ఈనెల 22వ తేదీ చెన్నై చేపాక్ స్టేడియంలో జరగనున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం టికెట్లకోసం ఇప్పటినుంచే అభిమానులు క్యూలు కడుతున్నారు. టికెట్ల సేల్స్‌ఆలశ్యం కావడంతో క్యూలైన్‌లోనే కునుకు తీస్తున్నారు. ముంబైలో జరిగిన తొలి వన్డేలో భారత్ అతికష్టంమీద గెలిచింది. రాహుల్ అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. రెండో వన్డేలో ఘోరమైన పరాభవం జరిగింది. మిచెల్‌స్టార్క్, సీన్ అబ్బాట్, నాథన్ ఎల్లీస్ అద్భుత బౌలింగ్‌లో టీమిండియా బ్యాటర్లు చేతులెత్తేసారు. స్వదేశంలో ఆసీస్‌పై అతితక్కువస్కోరునమోదుచేసారు. 118 పరుగుల టార్గెట్‌ను ఆసీస్ ఓపెనర్లేఛేదించేసారు. అందులోనూ 11 ఓవర్లలోనే లక్ష్యసాధనను అధిగమించారు. దీనితో చెన్నైలోని ఎంఎం చిదంబరం స్టేడియంలోజరిగే మ్యాచ్ కీలకంగా మారింది. సిరీస్ డిసైడర్‌మ్యాచ్ టికెట్లకోసం రెండో వన్డేకుముందునుంచే అభిమానులు క్యూకట్టారు. ఉదయం రెండు గంటలనుంచే స్టేడియం వద్ద క్యూలో నిలుచున్నారు కొందరయితే దుప్పట్లు తెచ్చుకుని కప్పుకుని పడుకుని కనిపించారు. ఇప్పటివరకూ జరిగిన రెండు ఓవర్లుల పూర్తిగా 50 ఓవర్లు జరగలేదు. చెన్నైలో అయినా హైస్కోరింగ్‌మ్యాచ్ జరిగితే బాగుంటుందని ఫ్యాన్స్ ఆశతో ఉన్నారు.

## రెండో వన్డేలో ఆస్ట్రేలియా అరుదైన రికార్డు!

**విశాఖపట్టణం:** తొలివన్డేలో ఓటమికి టీమిండియాపై ఆస్ట్రేలియా కసితీర్చుకుంది. టీమిండియాతో జరిగిన రెండో వన్డేలో ఏకంగా పదివికెట్లతేడాతో విజయం సాధించింది. 118 పరుగుల లక్ష్యాన్ని కేవలం 11 ఓవర్లలోనే ఛేదించింది. ఆసీస్ ఓపెనర్లు మిచెల్‌మార్ష్66, ట్రావిస్ హెడ్ 51పరుగులతోనే మ్యాచ్‌ను ఫినిష్‌చేసేసారు. 11ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించిన ఆస్ట్రేలియా అరుదైన రికార్డుసాధించింది. టీమిండియాపై వన్డేల్లో ఓవర్లపరంగా అత్యధిక వేగంగా టార్గెట్‌ఛేదించిన జట్టుగా ఆసీస్ నిలిచింది. అంతకుముందు 2019లో హామిల్టన్‌వేదికగా జరిగిన ఓ వన్డేమ్యాచ్‌లో భారత్‌పై93 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ 14.4 ఓవర్లలో ఛేదించింది. ఇప్పటి వరకూ వేగవంతమైన ఛేజింగ్ అయితే ఇపుడు కివీస్ రికార్డును ఆస్ట్రేలియా బ్రేక్‌చేసింది. ఓవర్లపరంగా ఆస్ట్రేలియాకు ఇది మూడో అతిపెద్ద విజయం. అంతకుముందు 2004లో యుఎస్‌ఎపై 66 పరుగుల లక్ష్యాన్ని కేవలం 7.5 ఓవర్లలోనే ఆసీస్‌సాధించింది.



## ఐపిఎల్‌లో మెరుపు హీరోలు..

**న్యూఢిల్లీ:** ఐపిఎల్2023 మరికొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న తరుణంలో ఈసారి ఐపిఎల్ సీజన్‌లో సూపర్‌గా రాణించి ప్రత్యర్థులకు చెక్‌పెట్టే ఆటగాళ్లపై జోరుగా అంచనాలుపెరుగుతున్నాయి. పొట్టిఫార్మాట్‌లోనంబర్‌వన్ బ్యాటర్‌గా ఉన్న సూర్యకుమార్‌యాదవ్ టి20ల్లో డేంజరస్ బ్యాటర్లునిరూపించుకున్నాడు. ఈఏడాదిఐపిఎల్‌లో సూర్యను మూడోస్థానంలోపఅవుతారన్న ప్రచారం జరుగుతోంది. ఇక శ్రీలంకతో వన్డేసిరీస్‌నుంచి రోహిత్‌కూడా కోల్పోయిన ఫామ్ అందుకున్నాడు. బంతిని బౌండరీ దాటించడం రోహిత్ స్పెషాలిటీ. టీమిండియా టి20 జట్టులో చోటు దక్కాలన్నా రోహిత్‌రాణించాలి. ఈసీజన్‌లో రెచ్చిపోవడం ఖాయం అని ఫ్యాన్స్ అంచనా. మళ్లీ తన పూర్వపు ఫామ్ అందుకుంటున్న కోహ్లీపరిమిత ఓవర్లక్రికెట్‌లో చెలరేగిపోతాడు. ఆర్సీబీ జట్టుకు ఈసారి కప్పు అందించేందుకు పట్టుదలగా ఉన్నాడు ఐపిఎల్‌లో రాణించి టి20 జట్టులోమళ్లీకొనసాగే పట్టులో ఉన్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ ఎంఎస్‌ధోనీకి ఇదే చివరి ఐపిఎల్ కావచ్చు. ఈసీజన్‌ను స్పెషల్‌గా మార్చేందుకు ధోనీ ఎంతోశ్రమిస్తున్నాడు ముందే ఐపిఎల్‌ప్రాక్టీస్‌కోసం చెన్నైకు చేరుకున్నాడు. గతఏడాది ఐపిఎల్‌లో తనలో సత్తా తగ్గలేదని చూపించిన ఆతడు ఈసారిమరింత రెచ్చిపోతాడని అంచనా. ఐపిఎల్ వేలంలో ఊహించనివిధంగా భారీ ధరకు అమ్ముడయిన ఇంగ్లండ్ ప్లేయర్ మ్యారీబ్రూక్ టెస్టుల్లో సెంచరీలమీద సెంచరీలుచేస్తున్నాడు. సన్‌రైజర్స్ మిడిలార్డర్ మరింత పటిష్టం అయింది. ఇక మినివేలంలో దాదాపు అన్ని జట్లు కొనేందుకు పోటీపడిన ఆటగాళ్లలో శామ్ కరన్‌పేరు ఉంది. బ్యాటింగ్‌లోనేకాకుండా పేసర్‌గా కూడా రాణించగలనని కరన్ నిరూపించుకున్నాడు టి20 ప్రపంచకప్‌లో సూపర్‌బౌలింగ్‌తో ప్రత్యర్థులకు చమటలుపట్టించాడు. పంజాబ్‌జట్టులో ఉన్న ఆతడిపైనే ఆశలు పెరిగాయి. మోకాలి గాయంతో ఐపిఎల్‌కు దూరం అవుతాడని భావించినా ఇంగ్లండ్ టెస్ట్‌కెప్టెన్ మళ్లీ ఐపిఎల్‌లోకి వచ్చాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌కు స్టోక్స్ ఎంతో కీలకం అవుతున్నాడు. భవిష్యత్తులో జట్టుపగ్గాలు ఆతడికే రావచ్చు. మంచి ఫామ్‌లో ఉన్న ఫాఫ్ డుప్లెసిస్ కూడా ఈసారి అంచనాలను ఆటేస్తాడని అంచనా. బిగ్‌బాష్ లీగ్‌లో సెంచరీ బాదిన ఆతడు దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లోకూడా చెలరేగాడు. ఆర్సీబీకి మంచి బోణీచేస్తాడని అందరినోటా వినిపిస్తోంది. అలాగే భారత్‌జట్టులోని శుభ్‌మన్‌గిల్, శ్రీలంక జట్టులోని వనిందు హసరంగలు కూడా తమతమ సత్తాను చాటేందుకు ఐపిఎల్ 2023 వేదిక చేసుకుంటారని ఫ్యాన్స్ జోరుగా అంచనాలువేస్తున్నారు.

# చిన్న కార్లకే భారత్‌లో ఎక్కువ డిమాండ్


**న్యూఢిల్లీ, మార్చి 19:** భారత్‌లో చిన్న కార్లకు ఎంతో డిమాండ్ ఉంది. అయితే కరోనా సంక్షోభం వల్ల కార్ల విక్రయాల్లో రెండేళ్ల పాటు క్షీణత నమోదైంది. గత యేడాది కాలంగా అమ్మకాలు పుంజుకోవడంతో కార్ల తయారీదారుల్లో ఉత్సా



హం నెలకొంది. ముఖ్యంగా చిన్న కార్ల అమ్మకాలు గతంలో మాదిరే అత్యధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. ఈ క్రమంలో భారత్‌లో అత్యధికంగా విక్రయాలు జరుపుకుంటున్న టాప్-10 హ్యాచ్ బ్యాక్ కార్లు ఇవే. మారుతి సుజుకి పోర్ట్‌ఫోలియోలో ఎంతో స్టయిలిష్‌గా ఉండే చిన్న కారు బాలెనో. మారుతి తన నెక్సా సిరీస్‌లో వీటిని విక్రయిస్తోంది. భారత్‌లో బాలెనో కారుకు ఎంతో డిమాండ్ ఉంది. గత ఫిబ్రవరిలో నమోదైన అమ్మకాలే అందుకు నిదర్శనం. 2023 ఫిబ్రవరిలో 18,592 బాలెనో కార్లు అమ్ముడయ్యాయి. స్విఫ్ట్ కూడా మారుతి సుజుకి సంస్థ తయారీనే. మారుతి సంస్థ విక్రయించే కార్లలో ఇది చాలా పాపులర్. ఎగువ మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే కారు కావడంతో అమ్మకాలపరంగా రెండో స్థానంలో నిలిచింది. గత ఫిబ్రవరిలో మారుతి సుజుకి సంస్థ 18,412 స్విఫ్ట్ కార్లను విక్రయించింది. ఆల్టో కూడా మారుతి సంస్థకు చెందినదే. ఆల్టోనే కాదు ఆల్టో కె10 కూడా భారత్‌లో అందుబాటులో ధరల్లో ఉండే కారుగా గుర్తింపు పొందింది. గత ఫిబ్రవరిలో ఆల్టో 18,114 కార్లను విక్రయించింది. వాగన్ ఆర్ కూడా మారుతికి చెందినదే. లుక్స్‌పరంగా ఎంతో ఆకట్టుకునేలా ఉండే వాగర్ ఆర్ అమ్మకాల పరంగానూ ఫర్వాలేదు. గత నెలలో 16,899 వాగన్ ఆర్ కార్లు అమ్ముడయ్యాయి. దక్షిణ కొరియా కార్ల తయారీ దిగ్గజం హ్యుండాయ్ భారత్‌లో అడుగు పెట్టాక శాంట్రో మోడల్‌తో ఇక్కడి ప్రజల మనసుదోచుకుంది. కాలక్రమంలో శాంట్రో ఉత్పత్తి ఆగిపోయినా, అదే డిజైన్‌తో ఉండే గ్రాండ్ ఐ10 నియోస్‌ను కొనసాగి స్తోంది. గత నెలలో హ్యుండాయ్ సంస్థ 9,635 గ్రాండ్ ఐ10 నియోస్ కార్లను విక్రయించింది. ఐ20 కారు ఇది కూడా హ్యుండాయ్ సంస్థ తయారీనే. చిన్న కారు అయినా స్పోర్టీ లుక్‌తో ప్రీమియం మోడళ్లకు దీటుగా నిలుస్తుంది. గత నెలలో 9,287 ఐ20 కార్ల విక్రయాలు నమోదు చేసింది. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ నుంచి ఉత్పత్తి అయ్యే చిన్న కారు టియాగో. ఇది కూడా ఫిబ్రవరిలో 7,457 టియాగోకార్లను విక్రయించింది. మారుతి సుజుకి పోర్ట్‌ఫోలియోలోని మరో చిన్న కారు ఇగ్నిస్. సాలిడ్ లుక్‌తో ఆకట్టుకునేలా డిజైన్ చేశారు. గత ఫిబ్రవరిలో మారుతి సుజుకి సంస్థ 4,749 ఇగ్నిస్ కార్ల విక్రయాలు జరిపింది. సెలెరియో కూడా మారుతికి చెందినదే. ఇది కూడా ఫిబ్రవరి 4,458 సెలెరియా మోడల్ కార్లను మారుతి సంస్థ విక్రయించింది. జపనీస్ కార్ల తయారీ దిగ్గజం టయోటా రూపొందించిన గ్లాంజా. ఇది కూడా ఫిబ్రవరిలో 4,223 గ్లాంజా కార్లను విక్రయించింది.

## ఐపిఒకు ఐఆర్ఇడిఎ కసరత్తు

**ముంబై, మార్చి 19:** ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (ఐఆర్ఇడిఎ)ని ఐపిఒగా తీసుకురావడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తాజా ఈక్విటీ షేర్లను జారీచేయడం ద్వారా నిధుల సమీకరణ లక్ష్యం అని అధికారిక వర్గాలు తెలిపాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (డిఐపిఎఎం) లిస్టింగ్ ప్రక్రియతో ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ రంగ యూనిట్‌లో ప్రభుత్వ వాటాను పాక్షికంగా విక్రయించడం ద్వారా ఈ కంపెనీని ఐపిఒగా తీసుకురానున్నారు. ఐఆర్ఇడిఎ ఐపిఒ రూట్ వాస్ ద్వారా బుక్ బిల్డింగ్ ప్రాతిపదికన ప్రజలకు ఒక్కొక్కటి రూ.10 చొప్పున 13.90 కోట్ల తాజా ఈక్విటీ షేర్లను జారీచేయడానికి అనుమతి ఇచ్చింది. ఈనిర్ణయం ఐఆర్ఇడిఎ తన మూలధన అవసరాలలో కొంత భాగాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడనుంది. ఐఆర్ఇడిఎ ప్రస్తుతం పూర్తి యాజమాన్యంలోని భారత ప్రభుత్వం, మినీరత్న సిపిఎస్ఇ 1987లో విలీనం చేశారు. భారతదేశంలో పునరుత్పాదక శక్తి, ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రాజెక్టులకు ఫైనాన్సింగ్ చేస్తుంది ఈ కంపెనీ. ఇది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా నమోదు అయి ఉంది. వాతావరణ మార్పుపై పారిస్ ఒప్పందంలో జాతీయంగా నిర్ణయించిన సహకారంలో భాగంగా ప్రభుత్వం వాగ్దానం అనుగుణంగా, 2022 నాటికి 175 జిడబ్ల్యు స్థాపిత ఆర్ఇ సామర్థ్యాన్ని, 2030 నాటికి 500 జిబ్ల్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఐఆర్ఇడిఎ కీలకమైనది ఆర్ఇ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.




## వాణిజ్యం

## హెచ్‌డిఎఫ్‌సి విలీనానికి ఎన్‌సిఎల్‌టి ఓకే

**ముంబై, మార్చి 19:** హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల విలీనానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదం తెలిపింది. ఈ విలీనానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా, పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ సహా అన్ని రెగ్యులేటరీ సంస్థ నుంచి సూత్రప్రాయ ఆమోదం లభించింది. ఈ విలీనాన్ని వాటాదారులు కూడా ఆమోదించారు. హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల విలీనానికి స్టాక్ ఎక్ఛేంజీలు, కాంపిటీషన్ కమిషన్ ఆమోదం తెలిపాయి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 100 శాతం పబ్లిక్ షేర్‌హోల్డర్ల యాజమాన్యంలో ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సికి చెందిన ప్రస్తుత వాటాదారులకు బ్యాంకులో 41శాతం వాటా ఉంటుంది. ఈ విలీనం తర్వాత ప్రతి 25 షేర్లకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు చెందిన 42 షేర్లను పొందుతారు. 2021 డిసెంబర్ బ్యాలెన్స్ షీట్ ప్రకారం, ఈ విలీనం తర్వాత బ్యాంకు బ్యాలెన్స్ షీట్ రూ.17.87 లక్షల కోట్లు. నికర విలువ రూ.3.3 లక్షల కోట్లకు చేరుతుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు కంటే రెట్టింపు పరిమాణంలో దేశంలో మూడో అతిపెద్ద బ్యాంకుగా అవతరిస్తుంది.




## స్టార్టప్‌ల్లోకి నిధుల వెల్లువ

**న్యూఢిల్లీ, మార్చి 19:** ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా స్టార్టప్‌లోకి నిధులు వస్తూనే ఉన్నాయి. టెక్ ఆధారిత కంపెనీలు పెద్దఎత్తున పెట్టుబడులు రాబడుతూ దిగ్గజ సంస్థలకు కూడా షాకిచ్చే స్థాయిలో దూసుకుపోతున్నాయి. చాట్‌జిపిటి అరంగేట్రంతో ఒక్కసారిగా ఎఐ వైపు వివిధ కంపెనీలు దృష్టిపెట్టాయి అనడంలో సందేహం లేదు. ఈ విభాగంలో మార్కు చూపించేందుకు ఎడెప్ట్ కూడా నిధుల సమీకరణ ప్రారంభించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ఎడెప్ట్, 350 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు రాబట్టింది. ఇటీవల ఇద్దరు సహ వ్యవస్థాపకులు సంస్థ నుంచి బయటకు వెళ్లినా, పెట్టుబడిదారుల నమ్మకం మాత్రం సడలలేదు. జనరల్ కాటలిస్ట్, స్పార్క్ కేపిటల్ ద్వారా ఈ మొత్తాన్ని సమీకరించినట్లు కంపెనీ ప్రకటించింది. కొత్త ఉత్పత్తుల విడుదల, మోడళ్ల శిక్షణ, కృత్రిమ మేధలో ప్రతిభా వంతులను నియమించుకోవడానికి వీటిని వినియోగించనున్నట్లు వెల్లడించింది. గూగుల్‌లో పని చేసిన మాజీ పరిశోధకులు ఎడెప్ట్‌ను నెలకొల్పారు. న్యూరల్ నెట్‌వర్క్‌ల ద్వారా మోడళ్లను శిక్షణ ఇవ్వడంపై ఇది ముఖ్యంగా దృష్టిసారించింది. తద్వారా ఎంటర్‌ప్రైజ్ క్లయింట్లకు అవసరమైన సాధారణ పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ స్టార్టప్ సహాయపడుతోంది. అడోబ్ ఫోటోషాప్, ఎయిర్ టేబుల్ వంటి సాఫ్ట్‌వేర్లను యాక్సెస్ చేయడానికి న్యాచురల్ లాంగ్వేజ్ ఫేస్‌ను రూపొందిస్తుంది. ఇందుకోసం వివిధ కంపెనీల డేటాను వినియోగిస్తూ, వాటితో కలిసి పనిచేస్తుంది.



## భారత్ స్టాక్స్ కంటే కొరియా, తైవాన్ బెటర్: జెపి మోర్గాన్ ఆసియా చీఫ్


**న్యూఢిల్లీ, మార్చి 19:** వృద్ధికి సంబంధించినంత వరకు భారతదేశం చీకటి మధ్య ఒక వెలుగు వెలిగింది. భారత్ స్టాక్ మార్కెట్లపై జెపి మోర్గాన్ చీఫ్ ఆసియన్, ఎమర్జింగ్ మార్కెట్స్ ఈక్విటీ స్ట్రాటజిస్ట్ అడ్రియన్ మోవాట్ కీలక వ్యాఖ్యలు చేశారు. అవుట్ పెర్ఫార్మెన్స్ ఓవర్ వాల్యుయేషన్‌కు దారి తీసినందున, ఇండియాలో స్టాక్ సిఫార్సులను చేయడంకష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని ఇతర మార్కెట్లలో స్టాక్స్ కనుగొనడం కంటే ఇండియా మార్కెట్లలో సరైన స్టాక్స్ కనుగొనడానికి చాలా కష్టపడుతున్నట్లు మోవాట్ తెలిపారు. తన పెట్టుబడి ప్రాధాన్యతల్లో ప్రస్తుతం ఇండియా కంటే ఎక్కువగా కొరియా, తైవాన్, చైనా మార్కెట్లు ఉన్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం చైనా తన జీరో కొవిడ్ పాలసీని విరమించుకోవడంతో ఆర్థిక వ్యవస్థ తెరచుకొని దూకుడుగా ముందుకు సాగుతోంది. వ్యాల్యుయేషన్ల పరంగా మంచి కంపెనీలు పెట్టుబడికి



అక్కడ అందుబాటులో ఉండడంతో చౌక పెట్టుబడుల ద్వారా లాభాన్ని ఆర్జించేందుకు విదేశాల పెట్టుబడులు క్యూ కట్టాయని ఆయన తెలిపారు. కొరియా విషయానికి వస్తే ఎలక్ట్రిక్ వాహనాల సరఫరా గొలుసుకు చాలా మంది ఎక్స్పోజర్ పొందారు. కాబట్టి ఈ సమయంలో ఆ మార్కెట్లకు మంచి అవకాశాలు ఉన్నాయని మోవాట్ అన్నారు. తైవాన్ ప్రధాన సూచీలు దాని ఒక సంవత్సరం ఫార్వర్డ్ ఎర్నింగ్స్‌కి 14.36 రెట్లు, దక్షిణ కొరియా 12.85 రెట్లు, చైనా 10.83 రెట్లు వద్ద ట్రేడవుతున్నాయి. అయితే భారత్ విషయంలో ఇది 18 రెట్లు ఉండడంతో మార్కెట్లు అత్యంత ఖరీదుగా మారాయి.

## భారత్‌లోనే యూనికార్న్‌లు అధికం!

**ముంబై, మార్చి 19:** గతేడాది భారత్ కొత్తగా 23 యూనికార్న్ కంపెనీలను సృష్టించడంలో చైనాను అధిగమించింది. అదే సమయంలో చైనాలో కొత్తగా 11 యూనికార్న్ స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని ఓ నివేదిక తెలిపింది. చైనా కంటే ఎక్కువ సంఖ్యలో యూనికార్న్ కంపెనీలను సాధించడం భారత్‌కు ఇది వరుసగా రెండవ సారి. మన దేశంలో కొత్తగా ఏర్పడిన కంపెనీలతో ప్రస్తుతం 96 యూనికార్న్‌లు ఉన్నాయని ఐవిసిఎ-బైన్ అండ్ కంపెనీ వెల్లడించింది. అయితే 2021లో కొత్తగా వృద్ధి చెందిన 44 యూనికార్న్‌లతో పోలిస్తే ఈ సారి సగం స్టార్టప్ కంపెనీలే ఈ ఘనతను సాధించాయి. 2022లో దేశీయంగా ఎదిగిన యూనికార్న్‌లలో తొమ్మిది కంపెనీలు ప్రధాన 4 మెట్రో నగరాలకు చెందినవి. దీన్ని బట్టి నాన్-మెట్రో నగరాల్లోని స్టార్టప్‌లకు మెరుగైన నిధుల లభ్యత ఉందని తెలుస్తుందని నివేదిక అభిప్రాయపడింది. సమీక్షించిన యేడాదిలో అత్యధికంగా సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్ ఆధారిత కంపెనీలు, ఫిన్‌టెక్ కంపెనీలు ఎక్కువ నిధులను రాబట్టగా, కన్స్యూమర్ టెక్ పరిశ్రమలు వచ్చే నిధులు క్షీణించాయి. ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ మార్కెట్ విలువను సాధించిన స్టార్టప్ కంపెనీలను యూనికార్న్‌లుగా పరిగణిస్తారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.